



www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI



ఆదివారం | 23-11-2025 | పేజీలు: 14 + 28 పేజీల ఆదివారం అనుబంధం | వెల (Price) : Rs. 8.00 | సంపుటి (Volume) : 23 సంచిక (Issue) : 257 | శ్రీ విశ్వావసునామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, మార్గశిరమాసం, శుక్లపక్షం, తిథి: తదియ రా.7.25 తదుపరి చవితి, నక్షత్రం: మూల రా.7.28 తదుపరి పూర్వాషాఢ, వర్జ్యం: సా.5.41-7.28, తె. 6.02 మొదలు, దుర్ముహూర్తం: సా.4.05-4.50, అమృతఘడియలు: ప.12.21-2.07, రాహుకాలం: సా.4.30-6.00, సూర్యోదయం: 6.28, సూర్యాస్తమయం: 5.34 | గుంటూరు సిటీ

Guntur | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

బిజినెస్ ప్లస్

గుంటూరు ● ఆదివారం 23 నవంబరు 2025

అన్‌క్లెయిమ్డ్ బీమా మొత్తాలు
క్లెయిమ్ చేసుకోవడం ఎలా?

బీమా పాలసీ తీసుకోవడం ఒక ఎత్తు. అవసరమైనప్పుడు దాన్ని క్లెయిమ్ చేసుకోవడం మరో ఎత్తు. పాలసీ గడువు ముగిసినా పాలసీదారులు మర్చిపోవడం లేదా వారి వారసులు లేదా నామినీలకు తమ వారి పేరున ఒక బీమా పాలసీ ఉందనే విషయమే తెలియక పోవడం ఇందుకు ప్రధాన కారణాలు. అయినా కొద్దిపాటి ప్రయత్నంతో పాలసీదారులు లేదా వారి వారసులు, నామినీలు క్లెయిమ్ చేయని ఈ మొత్తాలను క్లెయిమ్ చేసుకోవచ్చు.



మన దేశంలో బీమా రక్షణ ఉండేది కొద్ది మందికి మాత్రమే. వారి లోనూ చాలా మందికి ముఖ్యంగా పాలసీదారులకు లేదా వారి వారసులకు అవసరమైనప్పుడు పాలసీ మొత్తాన్ని ఎలా క్లెయిమ్ చేసుకోవాలో తెలియదు. దీంతో ప్రస్తుతం దేశంలోని వివిధ బీమా కంపెనీల వద్ద క్లెయిమ్ చేయని మొత్తాలు రూ.65,000 కోట్లకు చేరాయి. పాలసీదారులు లేదా వారి నామినీలు కొద్దిపాటి ప్రయత్నంతో ఈ మొత్తాలను క్లెయిమ్ చేసుకోవచ్చు.

అన్‌క్లెయిమ్డ్ మొత్తం అంటే?

ఏదైనా ఒక పాలసీ గడువు ముగిసి 12 నెలలైనా, ఆ పాలసీ మొత్తాన్ని పాలసీదారులు క్లెయిమ్ చేసుకోకపోతే దాన్ని అన్‌క్లెయిమ్డ్ మొత్తం అంటారు. పాలసీదారుడి మరణం, హెల్త్ బెనిఫిట్ క్లెయిమ్, మెచ్యూరిటీ క్లెయిమ్, సర్వైవల్ బెనిఫిట్, పాలసీ సరెండర్/ఫోర్‌క్లోజర్, అధికంగా చెల్లించిన ప్రీమియాన్ని రిఫండ్ చేయకపోవడం, డిపాజిట్ చేసిన ప్రీమియం సరిగా సర్దుబాటు కాకపోవడం వంటి రూపాల్లో ఈ అన్‌క్లెయిమ్డ్ మొత్తాలు బీమా కంపెనీల వద్దే ఉండి పోతాయి.

భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి (ఐఆర్‌డీఏఐ) నిర్వచనం ప్రకారం సాధారణ ఇన్సూరెన్స్ కంపెనీలు, ఏకీకృత ఆరోగ్య బీమా కంపెనీలకు పాలసీల ప్రీమియం కింద ముందుగా చెల్లించే ప్రీమియం, డిపాజిట్లు.. పాలసీ కాలపరిమితిలో కేటాయింపులు జరపని ప్రీమియం.. క్లెయిమ్ చేయని మొత్తాల పరిధిలోకి రావు. అయితే ఈ మొత్తాల్ని పాలసీ కాలపరిమితిలోగా ప్రీమియం కింద సర్దుబాటు చేయక పోయినా ఆ మొత్తాన్ని రిఫండ్ చేయకపోయినా అది క్లెయిమ్ చేయని మొత్తమే అవుతుంది.

చెక్ చేయడం ఎలా?

ఆయా బీమా కంపెనీల వెబ్‌సైట్లు లేదా ఐఆర్‌డీఏఐ నిర్వహణలోని బీమాభరోసా పోర్టల్ ద్వారా ఈ క్లెయిమ్ చేయని పాలసీల వివరాలను పాలసీదారులు, వారి నామినీలు లేదా వారి చట్టబద్ధ వారసులు తేలిగ్గా కనుక్కోవచ్చు. ఇందుకు ఆయా వెబ్‌సైట్లను ఓపెన్ చేసి పుట్టిన తేదీ, పాన్ నంబర్, ఆధార్ నంబర్, పాలసీ నంబర్, పాలసీదారుడి పేరు వంటి వివరాలు సమర్పిస్తే క్లెయిమ్ చేయని పాలసీల వివరాలు తెలిసిపోతాయి. అప్పుడు కేవైసీ వివరాలు పూర్తి చేసి మీ బ్యాంకు ఖాతా నంబర్ ఇస్తే క్లెయిమ్ చేయని మొత్తం ఆయా వ్యక్తుల ఖాతాల్లో వడ్డీతో సహా జమవుతాయి.

అవసరమయ్యే పత్రాలు

- పాలసీ వివరాలు/పత్రాలు
- బ్యాంకు ఖాతా వివరాలు
- క్లెయిమ్ చేసే వారి ఫొటో
- ఖాతాదారుడి పేరు, బ్యాంకు ఖాతా నంబర్ ఉన్న క్యాన్సిల్ చేసిన చెక్ లేదా బ్యాంకు పాస్‌బుక్/స్టేట్‌మెంట్ జిరాక్స్ కాపీతో కూడిన క్యాన్సిల్ చేసిన చెక్
- గుర్తింపు నిర్ధారణ కోసం కేవైసీ వివరాలు
- చనిపోయిన వ్యక్తుల పాలసీ కోసమైతే అతడితో ఉన్న బంధుత్వాన్ని రుజువు చేసే పత్రాలు, క్లెయిమ్ చేసే వ్యక్తికి సంబంధించిన చిరునామా ధ్రువీకరణ పత్రాలు
- నిర్ణీత పద్ధతిలో పూర్తి చేసిన క్లెయిమ్ ఫారం
- చట్టబద్ధ వారసులైతే వారసత్వ సర్టిఫికెట్
- పాలసీదారుడు చనిపోయి ఉంటే. అతని డెత్ సర్టిఫికెట్
- హాస్పిటల్ రికార్డులు
- పోలీసు రిపోర్టులు/ఫిర్యాదు పత్రాలు
- ఎఫ్ఐఆర్ రిపోర్టులు

ఈ పత్రాలు అన్నీ సక్రమంగా ఉన్నా యని నిర్ధారించుకున్న తర్వాత బీమా కంపెనీలు క్లెయిమ్ చేయని మొత్తాలను ఆయా పాలసీదారులు లేదా వారి నామినీలు లేదా వారసులకు బ్యాంకు ఖాతా ద్వారా జమ చేస్తాయి. చనిపోయిన వ్యక్తుల క్లెయిమ్ చేయని మొత్తాలు జమ చేసేందుకు మాత్రం కొద్దిగా ఎక్కువ సమయం పడుతుంది.

ఇండెమ్నిటీ బాండ్

ఒకవేళ ఒరిజినల్ పాలసీ సర్టిఫికెట్ పోతే, బీమా కంపెనీ క్లెయిమ్ చేసే వారి నుంచి ఇండెమ్నిటీ బాండ్ కోరవచ్చు. అయితే ఇది ఆయా బీమా కంపెనీల అంతర్గత విధానాలపై ఆధారపడి ఉంటుంది.

ఎన్ఆర్ఐల కోసం కూడా

సాధారణ పౌరుల్లా ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐ) కూడా బీమాభరోసా, ఆయా బీమా కంపెనీల వెబ్‌సైట్ల ద్వారా మర్చిపోయిన తమ పాలసీల మొత్తాలను, లేదా చనిపోయిన తమ వారి పాలసీ మొత్తాలను వెతికి పట్టుకుని క్లెయిమ్ చేసుకోవచ్చు. కాకపోతే ఇందుకు ఈ కింది వివరాలు పూర్తి చేయాలి.

- కేవైసీ కోసం సెల్ఫ్ అటెస్టేషన్‌తో తమ పాస్‌పోర్టు, వీసా, విదేశాల్లోని చిరునామాను నిర్ధారించే పత్రాలు
- విదేశాల్లోని తమ బ్యాంకు ఖాతా వివరాలు లేదా స్వదేశానికి డబ్బులు పంపేందుకు వినియోగించే ఎన్ఆర్ఈ/ఎన్ఆర్ఓ ఖాతాల వివరాలు.

ఎన్ఆర్ఐలు ఈ పత్రాలను విదేశాల నుంచే డిజిటల్ రూపంలో బీమా కంపెనీలకు సమర్పించవచ్చు.

ముందు జాగ్రత్తలు

- పాలసీ తీసుకున్నప్పటి నుంచే పాలసీదారుడు తమ చిరునామా, అవసరమైతే సంప్రదించడానికి అవసరమైన ఫోన్ నంబర్లు, నామినీల వివరాలు, బ్యాంకు ఖాతాల వివరాలను ఎప్పటికప్పుడు అప్ టు డేట్‌గా బీమా కంపెనీకి తెలియజేయాలి
- పాలసీలను వారి వారి ఆధార్, పాన్ నంబర్‌తో అనుసంధానం చేయాలి. దీనివల్ల అవసరమైనప్పుడు మీ పాలసీని గుర్తించడం బీమా కంపెనీకి తేలికవుతుంది
- పాలసీల పునరుద్ధరణ, క్లెయిమ్స్ సెటిల్‌మెంట్ సందేశాల కోసం బీమా కంపెనీలకు తమ ఈ-మెయిల్ అడ్రస్, ఎస్ఎంఎస్ చేయాల్సిన ఫోన్ నంబర్లు ఇస్తే మరీ మంచిది.
- అన్ని బీమా పాలసీల వివరాలను డిజిటల్ రూపంలో డిజిలాకర్ లేదా ఈ-ఇన్సూరెన్స్ ఖాతాలో లేదా డాక్యుమెంట్స్ రూపంలో ఒక ఫ్యామిలీ ఫైల్‌గా భద్రపరుచుకుంటే పాలసీల క్లెయిమ్ మరింత సులవవుతుంది.

10 ఏళ్ల గడువు దాటితే?

ఏదైనా ఒక బీమా పాలసీ గడువు ముగిసి పదేళ్లయినా ఎవరూ క్లెయిమ్ చేయకపోతే.. బీమా కంపెనీ ఆ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వ నిర్వహణలోని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ ఫండ్‌కు బదిలీ చేస్తుంది.

ఇబ్బందులెదురైతే..

క్లెయిమ్ చేయని బీమా పాలసీ మొత్తాన్ని క్లెయిమ్ చేసుకునేటప్పుడు ఇబ్బందులు ఎదురైతే ముందుగా సంబంధిత బీమా కంపెనీ గ్రీవెన్సెస్ రిడ్రెసల్ అధికారి (జీఆర్ఓ)ని సంప్రదించాలి. ఆయా బీమా కంపెనీల వెబ్‌సైట్లు లేదా ఐఆర్‌డీఏఐ వెబ్‌సైట్ లేదా బీమాభరోసా వెబ్‌సైట్ల ద్వారా వీరి వివరాలు తెలుసుకోవచ్చు. వీటికి తోడు ఐఆర్‌డీఏఐ కాల్‌సెంటర్ హెల్ప్‌లైన్ నంబర్లు 155255/1800 4254 732 ద్వారానూ తెలుసుకోవచ్చు.

హైదరాబాద్‌లో ఎస్ఓఎల్ జీసీసీ

మెడికల్ డివైసెస్, హెల్త్‌కేర్ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్‌గా ఉన్న ఎస్ఓఎల్-మిల్లీనియం.. హైదరాబాద్‌లో కొత్తగా ఇండియా గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ) ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించింది. వ్యూహాత్మక కార్యకలాపాల విస్తరణతో పాటు అంతర్జాతీయంగా సామర్థ్యాలను మరింత పటిష్ఠం చేసుకునే లక్ష్యంతో ఈ జీసీసీని ప్రారంభించినట్లు కంపెనీ పేర్కొంది.

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	107	విజయవాడ	103
వరంగల్	107	గుంటూరు	108
కరీంనగర్	107	ఒంగోలు	108
మహబూబ్‌నగర్	107	చిత్తూరు	106
కర్నూలు	107	నెల్లూరు	111
విశాఖపట్నం	100	అనంతపురం	111
గోదావరి	103		

ఏపీలో బిర్లాన్యూ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్లాంట్

తొలి దశలో రూ.127 కోట్ల పెట్టుబడి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): సీకే బిర్లా గ్రూప్ సంస్థ బిర్లాన్యూ... ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో కొత్తగా ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. కంపెనీ దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా సరికొత్త టెక్నాలజీతో ఈ ప్లాంట్‌ను నెలకొల్పుతున్నట్లు బిర్లాన్యూ ఎండీ, సీఈఓ అక్షత్ సేథ్ వెల్లడించారు. తొలి దశలో రూ.127 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలో తొలిసారిగా భారీ స్థాయి ఫైబర్ సిమెంట్ బోర్డ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 600 మందికి ఉపాధి లభిస్తుందని కంపెనీ తెలిపింది. ఏపీ మార్కెట్‌తో పాటు ప్రాంతీయ, ఎగుమతి మార్కెట్ల అవసరాలను ఈ ప్లాంట్ తీరుస్తుందని పేర్కొంది. కాగా రెండో దశలో పీవీసీ పైపులు, ఫిట్టింగ్స్, కన్‌స్ట్రక్షన్ కెమికల్స్ కోసం అదనపు యూనిట్లను ఈ ప్లాంట్‌లోనే ఏర్పాటు చేయనున్నట్లు బిర్లాన్యూ తెలిపింది.

ఐడీబీఐ రేసులో కోటక్ ముందంజ!

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం, ఎల్ఐసీ ప్రధాన వాటాదారులుగా ఉన్న ఐడీబీఐ బ్యాంక్ కొనుగోలు బరిలో కోటక్ మహీంద్రా బ్యాంక్ ముందంజలో ఉన్నట్లు సమాచారం. కెనడాలో స్థిరపడిన ప్రవాస భారతీయుడు ప్రేమ్ వత్సకు చెందిన ఫెయిర్‌ఫాక్స్, ఓక్‌ట్రీ క్యాపిటల్ సైతం పోటీలో ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరికల్లా (2026 మార్చి 31 నాటికి) ఐడీబీఐ బ్యాంక్ ప్రైవేటీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ బ్యాంక్‌లో కేంద్రం 45.48%, ఎల్ఐసీ 49.24% వాటా కలిగి ఉన్నాయి. పెట్టుబడుల ఉపసంహరణలో భాగంగా బ్యాంక్‌లో మొత్తం 61% వాటాను విక్రయించనుంది. అనంతరం బ్యాంక్‌లో కేంద్రం 15%, ఎల్ఐసీ 19% మేర వాటాలు కలిగి ఉండే అవకాశం ఉంది. ఐడీబీఐ బ్యాంక్ ప్రస్తుత మార్కెట్ విలువ రూ.లక్ష కోట్ల పైమాటే. ఈ విలువ ప్రకారంగా, 60% వాటా కొనుగోలుకు రూ.60,000 కోట్లకు పైగా వెచ్చించాల్సి ఉంటుంది.

బైజూస్ రవీంద్రన్‌కు భారీ షాక్

- ఆల్ఫా, గ్లాస్ ట్రస్ట్‌లకు రూ.10,400 కోట్లు తిరిగి చెల్లించాలని ఆదేశించిన అమెరికా కోర్టు

న్యూఢిల్లీ: ఆర్థిక కష్టాల్లోకి కూరుకుపోయిన ఎడ్యుటెక్ స్టార్టప్ బైజూస్ వ్యవస్థాపకుడు రవీంద్రన్ బైజుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. బైజూస్ ఆల్ఫాతో పాటు అమెరికాకు చెందిన రుణదాత గ్లాస్ ట్రస్ట్ కంపెనీ ఎల్ఎల్‌సీకి మొత్తం 116 కోట్ల డాలర్లు (రూ.10,400 కోట్లు) వ్యక్తిగతంగా తిరిగి చెల్లించాలని యూఎస్‌లోని డెలావర్ కోర్టు రవీంద్రన్‌ను ఆదేశించింది. బైజూస్ ఆల్ఫా, గ్లాస్ ట్రస్ట్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన కోర్టు.. ఈ నెల 20న వాదనలకు ఆస్కారం లేని డిఫాల్ట్ తీర్పును జారీ చేసింది. నిధుల మళ్లింపునకు సంబంధించిన ఈ కేసు విచారణకు ప్రత్యక్షంగా హాజరుకావాలన్న ఆదేశాలను పదేపదే ఉల్లంఘించడంతో పాటు అవసరమైన పత్రాలను సమర్పించడంలో విఫలమైన నేపథ్యంలో కోర్టు ఈ తీర్పు వెలువరించింది.

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)



	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	1,25,840 ▲	1,15,350 ▲	1,70,000 ▲
విజయవాడ	1,27,500 ▲	1,19,000 ▲	1,58,400 ▼
విశాఖపట్నం	1,25,840 ▲	1,15,350 ▲	1,72,000 ▲
రాజమండ్రి	1,25,840 ▲	1,15,350 ▲	1,57,000 ▲
ప్రొద్దుటూరు	1,24,800 ▲	1,14,820 ▲	1,58,400 ▲
ముంబై	1,23,146 ▲	1,12,802 ▲	1,51,129 ▼

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



23వ తేదీ			
హైదరాబాద్	645	విజయవాడ	660
వరంగల్	647	గోదావరి	645
చిత్తూరు	673	విశాఖపట్నం	635
		డజను గుడ్లు రూ. 90	

స్పోర్ట్స్

28 నుంచి విశాఖ వన్డే టికెట్ల విక్రయం

విశాఖపట్నం (స్పోర్ట్స్): దక్షిణాఫ్రికాతో భారత్ మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా జరిగే ఆఖరి మ్యాచ్‌కు విశాఖపట్నంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియం ఆతిథ్యం ఇస్తోంది. వచ్చే నెల 6వ తేదీన జరిగే ఈ మ్యాచ్ టిక్కెట్లను ఈనెల 28 నుంచి డిస్ట్రిక్ట్ జొమాటో యాప్‌లో విక్రయించనున్నారు. మొత్తం 22 వేల టిక్కెట్లను విక్రయానికి ఉంచినట్టు ఏసీఏ తెలిపింది. టిక్కెట్ల ప్రారంభ ధర రూ.1,200 కాగా, గరిష్ఠంగా రూ.18 వేలుగా నిర్ణయించారు. వీటితో పాటు రూ. 2,000, 2,500, 3,000, 3,500, 4 వేలు, 5 వేలు, 10 వేలు, 15 వేలు, 18 వేల శ్రేణి టిక్కెట్లు కూడా ఉన్నాయి.

మహిత్‌కు స్వర్ణం

బధిర ఒలింపిక్స్

న్యూఢిల్లీ: టోక్యోలో జరుగుతున్న బధిర ఒలింపిక్స్‌లో భారత షూటర్ మహిత్ సంధు స్వర్ణం సాధించింది. శనివారం జరిగిన మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్స్ ఫైనల్లో సంధు 456 పాయింట్లతో టాప్‌లో నిలిచింది. ఈ క్రీడల్లో మహిత్‌కు ఇది రెండో బంగారు పతకం కాగా ఓవరాల్‌గా నాలుగో మెడల్.

ఫైనల్లో లక్ష్యసేన్

ఆస్ట్రేలియన్ ఓపెన్

సిడ్నీ: భారత స్టార్ షట్లర్ లక్ష్యసేన్ ఆస్ట్రేలియన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఫైనల్ చేరాడు. సెమీస్‌లో లక్ష్యసేన్ 17-21, 24-22, 21-16తో చౌ తిన్ చెన్ (చైనీస్ తైపీ)ను ఓడించాడు. ఆదివారం జరిగే ఫైనల్లో యుషి తనక (జపాన్)తో లక్ష్యసేన్ తలపడనున్నాడు.

మనదే కాస్త పైచేయి..

రాణించిన భారత బౌలర్లు | **కుల్దీప్‌నకు మూడు వికెట్లు** | **రెండో టెస్టు**

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ 247/6


బవుమా (41)


కుల్దీప్ (3/48)
జడేజా (1/30)

గువాహటి: ఈడెన్ గార్డెన్స్ మాదిరి కాకుండా సిరీస్ నిర్ణాయక రెండో టెస్టులో అటు బ్యాటు.. ఇటు బంతి సమతూకంతో నిలిచింది. దీంతో భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న ఈ రెండో టెస్టు తొలి రోజున ఇరువురి ఆధిపత్యం కనిపించింది. కానీ ఆఖరి సెషన్‌లో చకచకా వికెట్లు తీసిన భారత బౌలర్లు కాస్త పైచేయి ప్రదర్శించారు. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ (3/48)తో పాటు ఇతర బౌలర్లు కూడా ప్రత్యర్థిని దెబ్బ కొట్టారు. ఫలితంగా ఆదివారం ఆట ముగిసే సమయానికి సౌతాఫ్రికా మొదటి ఇన్నింగ్స్‌లో 81.5 ఓవర్లలో 247/6 స్కోరుతో నిలిచింది. వెలుతురులేమితో మరో ఎనిమిది ఓవర్లు ఉండగానే మ్యాచ్‌ను ముగించారు. ట్రిస్టన్ స్టబ్స్ (49), కెప్టెన్ బవుమా (41), మార్‌క్రమ్ (38), రికెల్టన్ (35) రాణించారు. ముత్తుస్వామి (25), వెరీన్ (1) క్రీజులో ఉన్నారు.

శుభారంభంతో..: టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన సఫారీల ఇన్నింగ్స్‌ను ఓపెనర్లు మార్‌క్రమ్, రికెల్టన్ ఆత్మవిశ్వాసంతో ఆరంభించారు. ఈడెన్‌తో పోలిస్తే పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలించడంతో వీరికి ఎలాంటి ఇబ్బంది ఎదురుకాలేదు. వాస్తవానికి మార్‌క్రమ్ నాలుగు పరుగుల వద్దే వెనుదిరగాల్సింది. బుమ్రా ఓవర్‌లో అతడిచ్చిన సులువైన క్యాచ్‌ను రెండో స్లిప్‌లో రాహుల్ వదిలేశాడు. అటు రికెల్టన్ అడపాదడపా బౌండరీలతో ఆధిపత్యం చాటుకున్నాడు. కాస్త కుదురుకున్నాక మార్‌క్రమ్ సైతం నితీశ్ ఓవర్‌లో రెండు ఫోర్లతో వేగం పెంచాడు. అయితే విసిగిస్తున్న ఈ జోడీకి చెక్ పెడుతూ.. 27వ ఓవర్‌లో మార్‌క్రమ్‌ను బుమ్రా బౌల్డ్ చేశాడు. దీంతో తొలి వికెట్‌కు 82 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అదే స్కోరుపై ఆటగాళ్లు టీ బ్రేక్‌కు వెళ్లారు. ఇక రెండోసెషన్ ఆరంభ ఓవర్‌లోనే మరో ఓపెనర్ రికెల్టన్‌ను స్పిన్నర్ కుల్దీప్ అవుట్ చేశాడు. ఈ దశలో స్టబ్స్, బవుమా ఇన్నింగ్స్‌ను చక్కదిద్దడంతో సఫారీలు 156/2 పటిష్ఠ స్కోరుతో లంచ్ సెషన్‌కు వెళ్లారు.

బౌలర్ల జోరు: రెండు సెషన్ల పాటు దక్షిణాఫ్రికా బ్యాటర్లు మెరుగైన ఆటతీరుతో ఆకట్టుకున్నా.. చివరి సెషన్‌లో స్పిన్నర్లు పట్టు బిగించారు. ఆరంభంలోనే బవుమాను జడేజా అవుట్ చేయడంతో మూడో వికెట్‌కు 84 పరుగుల కీలక భాగస్వామ్యం ముగిసింది. కాసేపటికే ప్రమాదకర స్టబ్స్‌ను కుల్దీప్ దెబ్బతీయడంతో పరుగు తేడాతో అతడు అర్ధసెంచరీని కోల్పోయాడు. ఇక సిరాజ్ ఓవర్‌లో రెండు ఫోర్లు సాధించిన ముల్డర్ (13)ను కూడా కుల్దీప్ వెనక్కి పంపాడు. ఈ దశలో 13 ఓవర్ల పాటు జోర్జి, ముత్తుస్వామి వికెట్ల పతనాన్ని అడ్డుకున్నారు. ముఖ్యంగా జోర్జి భారీ షాట్లతో బౌండరీలు సాధిస్తూ ఒత్తిడి పెంచాడు. కానీ ఆట ఆఖరి ఓవర్‌లో సిరాజ్ అతడిని పెవిలియన్‌కు చేర్చగా.. ఆరో వికెట్‌కు 45 పరుగుల భాగస్వామ్యం ముగిసింది.

స్కోరుబోర్డు

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్: మార్‌క్రమ్ (బి) బుమ్రా 38, రికెల్టన్ (సి) పంత్ (బి) కుల్దీప్ 35, స్టబ్స్ (సి) రాహుల్ (బి) కుల్దీప్ 49, బవుమా (సి) జైస్వాల్ (బి) జడేజా 41, డి జోర్జి (సి) పంత్ (బి) సిరాజ్ 28, ముల్డర్ (సి) జైస్వాల్ (బి) కుల్దీప్ 13, ముత్తుస్వామి (బ్యాటింగ్) 25, వెరీన్ (బ్యాటింగ్) 1; **ఎక్స్‌ట్రాలు: 17, మొత్తం: 81.5 ఓవర్లలో 247/6. వికెట్ల పతనం:** 1-82, 2-82, 3-166, 4-187, 5-201, 6-246. **బౌలింగ్:** బుమ్రా 17-6-38-1, సిరాజ్ 17.5-3-59-1, నితీశ్ 4-0-21-0, సుందర్ 14-3-36-0, కుల్దీప్ 17-3-48-3, జడేజా 12-1-30-1.

1 ఓ ఇన్నింగ్స్‌లో టాప్-4 బ్యాటర్లు 35+ పరుగులు సాధించినా ఒక్కరూ అర్ధసెంచరీ చేయలేకపోవడం టెస్టు చరిత్రలో ఇదే తొలిసారి.

2 కెప్టెన్‌గా బవుమా 1000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలో అత్యంత వేగం (20వ ఇన్నింగ్స్)గా ఈ ఫీట్ సాధించిన రెండో దక్షిణాఫ్రికా సారథిగా డుడ్లే నర్స్ సరసన బవుమా నిలిచాడు.

వన్డే సిరీస్‌కు గిల్ దూరం!

కెప్టెన్సీ రేసులో రాహుల్, పంత్

గువాహటి: మెడ నొప్పితో బాధపడుతున్న భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు మరింత విశ్రాంతి అవసరమున్నట్టు తెలుస్తోంది. దీంతో దక్షిణాఫ్రికాతో ఈనెల 30 నుంచి ఆరంభమయ్యే మూడు వన్డేల సిరీస్‌కు అతను దూరం కానున్నాడు. అయితే సఫారీలతోనే జరిగే టీ20 సిరీస్‌కల్లా గిల్ బరిలోకి దిగే అవకాశం ఉందని బోర్డు వర్గాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో జట్టు కెప్టెన్సీ రేసులో కేఎల్ రాహుల్‌తో పాటు కీపర్ పంత్ పేర్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రెండో టెస్టు సారథిగా వ్యవహరిస్తున్న పంత్ ఏడాది కాలంగా ఒక్క వన్డే మాత్రమే ఆడాడు. ఈ ఫార్మాట్‌లో ప్రధాన కీపర్‌గా రాహుల్‌నే పరిగణిస్తుండడం గమనార్హం. ఓపెనర్లుగా జైస్వాల్, వెటరన్ రోహిత్‌తో పాటు టాపార్డర్‌లో కోహ్లీ ఆడనున్నాడు. హర్షిత్, సిరాజ్, అర్ష్‌దీప్ ప్రధాన పేసర్లుగా ఉండే చాన్సుంది. బుమ్రాకు ఈ సిరీస్ నుంచి విశ్రాంతినివ్వచ్చు. స్పిన్నర్ కుల్దీప్ వ్యక్తిగత కారణాలతో గైర్హాజరు కానుండగా అక్షర్, సుందర్, వరుణ్ జట్టులో ఉంటారు.

హెడ్..ధనాధన్

రెండు రోజుల్లోనే ముగిసిన యాషెస్ తొలి టెస్టు

ఇంగ్లండ్‌పై ఆసీస్ ఘనవిజయం



ట్రావిస్ హెడ్ (123)

పెర్త్: ప్రతిష్ఠాత్మక యాషెస్ సిరీస్‌లో తొలి టెస్టు సంచలనాత్మక రీతిలో రెండు రోజుల్లోనే ముగిసింది. 205 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా జట్టులో రెండో ఇన్నింగ్స్‌లో స్టార్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ (83 బంతుల్లో 16 ఫోర్లు, 4 సిక్సర్లతో 123) తుఫాన్ శతకంతో చెలరేగాడు. దీంతో ఆసీస్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. రెండో రోజైన ఆదివారం ఓవర్‌నైట్ స్కోరు 123/9తో తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన ఆసీస్ 132 పరుగులకు ఆలౌటైంది. స్టోక్స్‌కు 5, కార్స్‌కు 3, ఆర్చర్‌కు 2 వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 164 పరుగులకే కుప్పకూలింది. అట్కిన్సన్ (37), పోప్ (33), డకెట్ (28) రాణించారు. బోలాండ్‌కు నాలుగు.. డొగెట్, స్టార్క్‌లకు మూడేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో హెడ్ బాదుడుకు ఆసీస్ టీ20 తరహా ఆటతో చెలరేగి 28.2 ఓవర్లలోనే 205/2 స్కోరు చేసి నెగ్గింది. 36 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన హెడ్, 69 బంతుల్లో శతకం కూడా అందుకున్నాడు. లబుషేన్ (51 నాటౌట్)తో కలిసి రెండో వికెట్‌కు 117 పరుగులు అందించాడు. అంతకుముందు ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 172 పరుగులు చేసింది. పది వికెట్లు తీసిన స్టార్క్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు. రెండో టెస్టు డిసెంబరు 4న మొదలవనుంది.

1 గత వందేళ్లలో రెండు రోజుల్లోనే ముగిసిన తొలి యాషెస్ టెస్టు ఇది. ఓవరాల్‌గా ఆరోది.

2 యాషెస్ టెస్టుల్లో రెండో వేగవంతమైన (69 బంతుల్లో) శతకం బాదిన హెడ్. గిల్‌క్రిస్ట్ (57 బంతుల్లో) తొలి స్థానంలో ఉన్నాడు. నాలుగో ఇన్నింగ్స్ ఛేదనలో మాత్రం ఇదే ఫాస్టెస్ట్ సెంచరీ.

3 తక్కువ బంతుల్లో (847)నే ముగిసిన మూడో యాషెస్ టెస్టు ఇదే.

క్రికెటర్ స్మృతీ మంధాన, బాలీవుడ్ సంగీత దర్శకుడు పలాష్ ముచ్చల్ పెళ్లి వేడుకలు జోరుగా సాగుతున్నాయి. శనివారం జరిగిన ఈ జంట మెహందీ వేడుకల్లో సహచర క్రికెటర్లు రాధా యాదవ్, జెమీమా,అరుంధతి, శ్రేయాంక తదితరులు పాల్గొని సందడి చేశారు. స్మృతీ, పలాష్ వివాహం ఆదివారం జరగనుంది.



క్రీడలతో వికాసం



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): తెలంగాణ-నార్త్ ఈస్ట్ కనెక్ట్ స్పోర్ట్స్ ఫెస్టివల్‌లో భాగంగా నిర్వహించిన 'స్పిరిట్ ఆఫ్ ద గేమ్' చర్చాగోష్ఠి స్ఫూర్తిదాయకంగా జరిగింది. శనివారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్, ప్రముఖ వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను, మాజీ ఫుట్‌బాలర్ బైచుంగ్ భూటియా, మాజీ బాక్సర్ సరితాదేవి వక్తలుగా పాల్గొన్నారు. అమ్మాయిలు క్రీడలను కెరీర్‌గా ఎంచుకొని రాణిస్తే సమాజంలో వివిధ రకాల అసమానతలు తగ్గడంతో పాటు సాంఘిక వికాసం వైపు అడుగులు పడతాయని వారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో రాష్ట్ర క్రీడాశాఖ కార్యదర్శి జయేష్ రంజన్, శాట్ వీసీ-ఎండీ సోనీబాలదేవి పాల్గొన్నారు.

సెమీస్ ఫలితాలు టైబ్రేక్‌కు

చెస్ వరల్డ్‌కప్

పనాజీ: చెస్ వరల్డ్‌కప్ ఫైనల్లో తలపడే ప్రత్యర్థులు ఎవరనేది ఆదివారం జరిగే టైబ్రేక్‌లో తేలనుంది. సెమీస్‌లో భాగంగా శనివారం జరిగిన రెండో క్లాసిక్ గేమ్‌లో కూడా ఉజ్బెకిస్థాన్ జీఎంలు నోడిర్‌బెక్‌తో జవోకిర్ సిండరోవ్, ఆండ్రీ ఎసిపెంకో (రష్యా)తో చైనా జీఎం వి యి పాయింట్ పంచుకొన్నారు. స్కోర్లు 1-1తో సమం కావడంతో ఫలితం టైబ్రేక్‌కు మళ్లింది.

భారత మహిళల ఓటమి

మహిళల వరల్డ్ టీమ్ చాంపియన్‌షిప్‌లో భారత జట్టుకు షాక్ తగిలింది. క్వార్టర్స్‌లో భారత్ 2-4తో కజకిస్థాన్ చేతిలో ఓడింది. రెండు జట్లూ చెరోగేమ్ నెగ్గడంతో ఫలితం టైబ్రేక్‌కు దారి తీసింది. అయితే, నిర్ణాయక టైబ్రేక్‌లో భారత్ 1.5-2.5తో పరాజయం పాలైంది.



www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI



ఆదివారం | 23-11-2025

Guntur | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | గుంటూరు సిటీ

ఇది జ్యుడీషియల్ యారగన్సీ కాదా?

మన న్యాయ వ్యవస్థ కొన్ని సందర్భాలలో పరిణతి ప్రదర్శిస్తుండగా, మరికొన్ని సందర్భాలలో దూకుడుగా వ్యవహరిస్తోంది. కొన్ని కేసుల విచారణ సందర్భంగా న్యాయమూర్తులు చేస్తున్న వ్యాఖ్యలు 'జ్యుడీషియల్ యారగన్సీ'ని తలపిస్తున్నాయి.

ఏ విషయంలోనైనా 'గడువు' అనేది ఉండాలన్నది జనాభిప్రాయం. సరైన సమయంలో సరైన మందు వాడినప్పుడే రోగం నయమవుతుంది. రాజ్యాంగం ప్రకారం గవర్నర్లకు-రాష్ట్రపతికి గడువు విధించే అధికారం న్యాయ వ్యవస్థకు లేకపోవచ్చు. అలాగని ఎవరికి వారు చేతులు ముడుచుకొని ఉండిపోతే ప్రజా ప్రయోజనాలు ఏంకావాలి?

'మా ఆదేశాలు అమలు చేస్తారా లేదా? కొత్త సంవత్సరం రోజున ఎక్కడ ఉండాలో... అంటే జైల్లో ఉంటారో బయట ఉంటారో తేల్చుకోండి' అని సుప్రీంకోర్టు తెలంగాణ స్పీకర్‌ను ఉద్దేశించి కఠినంగా వ్యాఖ్యానించింది. గవర్నర్‌కు గడువు విధించే అధికారం లేనప్పుడు లెజిస్లేచర్ అధిపతికి గడువు విధించడంతోపాటు కోర్టు ధిక్కారం కింద జైలుకు పంపే అధికారం న్యాయ వ్యవస్థకు ఉంటుందా?



న్యాయ స్థానాలలో కేసుల పరిష్కారం విషయంలో అంతులేని జాప్యం జరుగుతోంది. కేసుల పరిష్కారంలో ఏళ్లు పూళ్లు పట్టడం వల్ల నిందితులు అధికారంలోకి కూడా వస్తున్నారు. వారు అధికారంలో ఉన్నప్పుడు తీసుకొనే చర్యలకు ఎవరు బాధ్యత వహిస్తారు?

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విషయమే తీసుకుందాం. ఆయన దాదాపు పదమూడేళ్లుగా బెయిల్ మీదే ఉన్నారు. మధ్యలో ఐదేళ్ల పాటు సీఎంగా పనిచేశారు. ఆయనపై నమోదైన అవినీతి కేసులలో కనీసం విచారణ కూడా ప్రారంభం కాలేదు. గడువు లేకపోవడం వల్లనే కదా ఇలా జరుగుతోంది.

ఎట్టకేలకు ఆరేళ్ల తర్వాత జగన్ రెడ్డి సీబీఐ కోర్టు ఎదుట హాజరయ్యారు. నిందితులు ఎవరైనా వారికోసం కేటాయించిన స్థానంలో న్యాయమూర్తి ఎదుట నిలబడి ఉండాలి. జగన్ రెడ్డి మాత్రం సాక్షులకు కేటాయించిన చోట కూర్చున్నారు.

జగన్ రెడ్డికి స్పెషల్ ప్రివిలేజెస్ ఉన్నాయేమో తెలియదు. ఆయన నిందితులకు కేటాయించిన స్థానంలో కూడా కూర్చోలేదు. కుశల ప్రశ్నలవంటి ప్రశ్నలు అడగడానికి జగన్ రెడ్డిని కోర్టు ఎందుకు పిలిపించిందో తెలియదు.

ఎంపిక చేసిన సందర్భాలలో మాత్రమే జగన్ రెడ్డి బల ప్రదర్శన ఎందుకు చేస్తున్నారన్నదే కీలకం! తాడేపల్లి ప్యాలెస్ నుంచి ఆయన తరచూ విజయవాడ ఎయిర్ పోర్టుకు వెళతారు. అప్పుడేమీ జనం పోటెత్తరు. నిజంగా ఆయనపై ప్రజాభిమానం ఉప్పొంగిపోతుంటే కాలు బయట పెట్టిన ప్రతిసారీ జనం పోటెత్తాలి కదా?

కొత్త పలుకు

ఆర్కే విశ్లేషణ 4లో..



పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో జరిగిన సత్యసాయి శత జయంతి వేడుకలలో ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. వేదికపై మంత్రి లోకేశ్, సీఎం చంద్రబాబు, సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్, శ్రీ సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ నిమిష్ పాండే

దేశం కోసం.. అందరం!

- ధార్మిక, స్వచ్ఛంద, ప్రైవేటు సంస్థలూ సహకరించాలి
- దేశ నిర్మాణం మనందరి సామూహిక బాధ్యత
- విశ్వశాంతికి సత్యసాయి బోధనల స్ఫూర్తి
- 'పంచ సూత్రాలు' మానవాళికి పాఠాలు
- ఆధ్యాత్మికతను సేవవైపు మళ్లించిన మహనీయుడు
- శత జయంతి వేడుకల్లో రాష్ట్రపతి ముర్ము ప్రశంసలు

వికసిత్ భారత్ మన లక్ష్యం: రాష్ట్రపతి ముర్ము

పుట్టపర్తి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): 'దేశమే ప్రథమం' అనే స్ఫూర్తికి ఆధ్యాత్మిక సంస్థలూ సహకరించాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పిలుపునిచ్చారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా (వికసిత్ భారత్) మార్చాలన్న లక్ష్య సాధనకు అన్ని ధార్మిక, స్వచ్ఛంద, ప్రైవేటు సంస్థలు, ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. దేశ నిర్మాణం ప్రజలందరి సామూహిక బాధ్యత అని... దేశాభివృద్ధికోసం ప్రతి ఒక్కరూ తమ నైపుణ్యాన్ని వినియోగించాలని సూచించారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో శనివారం జరిగిన సత్యసాయి శత జయంతి ఉత్సవాలలో ఆమె పాల్గొన్నారు. అంతకు ముందు సాయి కుల్వంత్ మందిరంలోని సత్యసాయి మహా సమాధిని

మిగతా 10వ పేజీలో...

2047కు మనమే నంబర్ 1

- ఫ్యూచర్ టెక్నాలజీని ఏపీకి తీసుకొస్తున్నాం
- విలువలతో కూడిన విద్య అందించే 'సత్యసాయి'
- ఆయన పంచసూత్రాలతో ప్రపంచ శాంతి
- సత్యసాయి ట్రస్టు సేవా కార్యక్రమాలు భేష్
- అతి శక్తిమంతమైన సేవా వ్యవస్థ ఇది
- విద్య, వైద్య సేవలు అమూల్యం.. సీఎం ప్రశంస
- మరో రెండు పథకాలు ప్రారంభించిన ట్రస్టు



శ్రీసత్యసాయి వర్సిటీ స్నాతకోత్సవంలో పట్టాలు ప్రదానం చేస్తున్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, వేదికపై మంత్రి లోకేశ్, సీఎం చంద్రబాబు

మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే ముఖ్యం

- శ్రీసత్యసాయి యూనివర్సిటీ విద్యావిధానం ఆదర్శనీయం
- సత్యసాయి బోధనలను విశ్వవ్యాప్తం చేయాలి 10
- ఉపరాష్ట్రపతి పిలుపు.. ఘనంగా వర్సిటీ స్నాతకోత్సవం

గుంత కనపడొద్దు

డిసెంబరు నాటికి పూడ్చేయాలి.. సీఎం చంద్రబాబు ఆదేశాలు

- విపత్తులతో ధ్వంసమైన రహదారులపై 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన
- అధికారులతో సీఎం టెలికాన్ఫరెన్స్
- జూన్ నాటికి 14 వేల కి.మీ.రోడ్ల అభివృద్ధి
- రూ.3,500 కోట్ల వ్యయ అంచనాతో పనులు
- ఇందులో ఆస్కీ నుంచి రూ.వెయ్యి కోట్లు
- చేస్తున్న మంచిని ప్రజలకు చెప్పాలన్న సీఎం
- రేపు కాంట్రాక్టర్లతో కృష్ణబాబు ప్రత్యేక భేటీ
- ఇక ప్రతి నెలా చెల్లింపునకు గట్టి భరోసా
- ప్యాచ్‌వర్క్‌ల బిల్లు రూ.400 కోట్లు విడుదల
- 26న సీఎం వద్ద ప్రత్యేక సమావేశం



రోడ్లు పాడవడంపై శనివారం 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన కథనం

అమరావతి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వర్షాలు, విపత్తుల కారణంగా జరిగిన రహదారి విధ్వంసాన్ని తెలియజేస్తూ 'ఆంధ్రజ్యోతి' వెలువరించిన వార్తాకథనంపై సర్కారు స్పందించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం ఉదయమే ఆర్‌అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబుతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రాథమిక నివేదిక తెప్పించుకున్న ఆయన, ఆ తర్వాత టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆర్‌అండ్‌బీ మంత్రి, స్పెషల్ సీఎస్, ఇంజనీరింగ్ చీఫ్‌లు, చీఫ్ ఇంజనీర్లు, ఇతర అధికారులతో దీనిపై సమీక్షించారు. రాష్ట్రంలో వర్షాలు, మొంథా తుఫాను చేసిన విధ్వంసం వల్ల 31వేల కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని, ఇందులో జిల్లా, రాష్ట్ర ప్రధాన రహదారులున్నాయని అధికారులు నివేదించారు. అయితే, తాత్కాలిక మరమ్మతులతో వాటిని ప్రయాణానికి అనుగుణంగా మార్చామని, ఇంకా అనేక ప్రాంతాల్లో రహదారి వర్క్‌లు చేయాల్సి ఉందని అన్నారు. గత ఏడాది ప్రారంభంలో చేపట్టిన గుంతల పూడ్చివేత పనులను వర్షాకాలం రాకముందే

మిగతా 11వ పేజీలో...

అరటి రైతులు నష్టపోకుండా చర్యలు 11

- రైల్వే వ్యాగన్లలో రవాణాకు ప్రణాళికలు
- ముంబై, కోల్‌కతా మార్కెట్లలో విక్రయం
- మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోళ్లు
- తడిసిన పత్తినీ కొనుగోలు చేయాలి: సీఎం
- పుట్టపర్తి నుంచి అధికారులతో టెలికాన్ఫరెన్స్



జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణానికి విదేశీ అతిథులు

- నేపాల్, భూటాన్, శ్రీలంక, మారిషస్, కెన్యా, మలేసియా నుంచి జడ్జీలు
- సీజేఐ ప్రమాణానికి విదేశీ బృందం రావడం ఇదే తొలిసారి 12
- రేపు రాష్ట్రపతి భవన్‌లో కార్యక్రమం

భారత ఉన్నత విద్యా కమిషన్! 12

యూజీసీ, ఏఐసీటీఈ, ఎన్‌సీటీఈల స్థానంలో ఏర్పాటు

డైరీలో నకిలీ లెక్కలు

బాలాజీకి రూ.2.50 కోట్లకు పైగా చెల్లింపులు

- నకిలీ మద్యం తయారీ ఫార్ములా అతడిదే.. ములకలచెరువు డెన్ నుంచే కోటి
- నిందితుడు కట్టా రాజు డైరీలో వివరాలు.. అధిక ధరలకు సీసాలు, మూతలు 2
- విక్రయించిన మనోజ్.. ఆఫ్రికా పర్యటనకు ముందు జోగిని కలిసిన జనార్దనరావు
- ముగిసిన అద్దేపల్లి సోదరుల కస్టడీ.. విచారణలో కీలక విషయాలు వెలుగులోకి

అవినీతి అనకొండ

- సింహాచలం ఈవోగా నాడు భారీగా ఆర్జించిన సూర్యకళ
- సెటిల్‌మెంట్లలో సొంత లాభం.. దేవదాయ శాఖకు నష్టం
- ఏపీఎంఐడీసీ జీఎం ఆస్తులపై 2 రోజులుగా ఏసీబీ సోదాలు
- స్థలాలు, భవనాలు, సాగు భూములు సహా 27 స్థిరాస్తులు
- విజయనగరం ఆర్డీవోగానూ చక్కబెట్టారని ఆరోపణలు



సూర్యకళ

10

పోలవరం ప్రధాన పనులకు గ్రీన్ సిగ్నల్! 2

సచివాలయాల్లో శంకర్ దాదాలు!

- నకిలీ సర్టిఫికెట్లతో 1200 మందికి 'యానిమల్ హజ్బెండరీ అసిస్టెంట్' పోస్టులు
- ఊరూపేరూ లేని యూనివర్సిటీల నుంచి డిప్లొమాలు.. వైద్యం రాకుండానే మూగ జీవాల ప్రాణాలతో చెలగాటం
- గత వైసీపీ హయాంలో షరా'మామూళ్లు'గా అనర్హులకు పోస్టులు 12

కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు 11

- జగన్ హయాంలో 41% అవే.. రూ.250 కోట్ల కల్తీ నెయ్యి సరఫరా.. సిట్ దర్యాప్తులో గుర్తింపు
- హిందూ మతానికి చెడ్డ పేరే వారి లక్ష్యం: చైర్మన్

సింథటిక్ డ్రగ్స్ మహా ప్రమాదం

- ప్రపంచ ఉగ్రవాదానికి దాంతోనే ఊపిరి 12
- రెండింటి ఆర్థిక మూలాలనూ దెబ్బతీయాలి
- అందుకు ప్రపంచదేశాలు కలిసి పని చేయాలి
- జీ20 సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు
- యుద్ధాలు, అంతర్యుద్ధాలతో పేద దేశాలకు భారం
- ఉక్రెయిన్, పాలస్తీనా పరిష్కారానికి కృషి చేద్దాం
- పర్యావరణ లక్ష్యాలను సాధిద్దాం: జీ20 తీర్మానం



జీ20 సదస్సులో ఇటలీ ప్రధాని మెలోనీతో మోదీ

రెండేళ్ల నుంచే ఉగ్ర కుట్ర

- అప్పటి నుంచే పేలుడు పదార్థాల కొనుగోలు
- చాలా నగరాల్లో పేలుళ్లకు ప్లాన్ చేశాం
- విచారణలో ఉగ్రవాది ముజమ్మిల్ వాంగ్మూలం



ఎట్టకేలకు చిక్కిన గజదొంగ

» మోస్ట్‌వాంటెడ్ దున్న కృష్ణ అరెస్టు.. తెలుగు రాష్ట్రాల్లో 218 కేసులు



పోలీసుల అదుపులో దున్న కృష్ణ, సయ్యద్ రఫీ

శ్రీకాకుళం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాల్లో మోస్ట్ వాంటెడ్ గజదొంగ దున్న కృష్ణ(55) ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. ఆ వివరాలను శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ మహేశ్వరరెడ్డి శనివారం విలేకరులకు వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలం చాపర గ్రామానికి చెందిన దున్న కృష్ణ(ప్రీతమ్ కృష్ణ సింగ్) తెలుగురాష్ట్రాల్లో భారీ దొంగతనాలకు పాల్పడి పోలీసు రికార్డుల్లో మోస్ట్‌వాంటెడ్ గజదొంగగా చేరాడు. వివిధ చోరీల్లో మొత్తం యాభై కిలోల బంగారం, 300 కిలోల వెండి వస్తువులు, కిలో ప్లాటినం కూడా దొంగిలించాడు. ఇప్పటివరకు అతడిపై 218 కేసులు నమోదయ్యాయి. దున్న కృష్ణ నుంచి రూ. 29.46 లక్షల విలువ గల 237 గ్రాముల బంగారం, రూ.2,29,515 విలువ గల 1,391 గ్రాముల వెండి వస్తువులు, రూ.1.5 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.

మరో 11 కార్పొరేషన్లకు చైర్మన్లు

» పోలీసు హౌసింగ్ కార్పొరేషన్‌కు కల్యాణం శివ శ్రీనివాసరావు

» ఉర్దూ అకాడమీకి మౌలానా ఫారూక్ షుబ్లీ

అమరావతి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మరో 11 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించింది. ఏపీ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్‌కు చైర్మన్‌గా నర్సరావుపేట పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన కల్యాణం శివ శ్రీనివాసరావును నియమించారు. ఉర్దూ అకాడమీ చైర్మన్‌గా విజయవాడకు చెందిన మౌలానా ఫారూక్ షుబ్లీని నియమించారు. ఏపీ స్టేట్ అడ్వైజరీ బోర్డు ఆన్ చైల్డ్ లేబర్‌కు వేటుకూరి ఏవీఎస్ సత్యనారాయణ రాజు, ఏపీ అఫిషియల్ లాంగ్వేజ్ కమిషన్‌కు విక్రమ్ పోల, ఏపీ ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్‌కు యాతగిరి రాంప్రసాద్(కడప పార్లమెంటు), పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి చిరుమామిళ్ల మధుబాబు(నర్సరావుపేట పార్లమెంటు), ఏపీ స్టేట్ రెడ్డిక వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ బోర్డుకు కొండ శంకర్ రెడ్డి(శ్రీకాకుళం పార్లమెంటు), ఏపీ కుర్ని/కరికాభక్తుల వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు మిన్నప్ప(కర్నూలు పార్లమెంటు), ఏపీ స్టేట్ షేక్/షీక్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీకి ముక్తియార్(కడప పార్లమెంటు), ఏపీ భట్రాజు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కి సరికొండ వెంకటేశ్వరరావు(నర్సరావుపేట పార్లమెంటు), ఏపీ స్టేట్ పెరిక వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీకి వనపర్తి వీరభద్రరావు(కాకినాడ పార్లమెంటు)ను నియమించారు.

15 వేల మంది గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ

» సీడాప్ చైర్మన్, సీఈవో వెల్లడి

అమరావతి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (డీడీయూ జీకేవై)-2.0 కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 15 వేల మంది గ్రామీణ యువతకు శిక్షణ ఇచ్చి, ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఏపీ(సీడాప్) చైర్మన్ గునపాటి దీపక్‌రెడ్డి, సీఈవో పి.నారాయణస్వామి తెలిపారు.

పోలవరం ప్రధాన పనులకు గ్రీన్ సిగ్నల్!

అమరావతి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టు ప్రధాన డ్యామ్ ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ డ్యామ్(ఈసీఆర్‌ఎఫ్) నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయి. ప్రాజెక్టు వద్ద ఈసీఆర్‌ఎఫ్ గ్యాప్-1, గ్యాప్-2 ప్రాంతంలో శుక్రవారం, శనివారం పర్యటించిన కేంద్ర జల సంఘం(సీడబ్ల్యూసీ) సభ్యుడు ఆదిత్యశర్మ ప్రస్తుతం జరుగుతున్న ప్రాథమిక పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈఎన్‌సీ నరసింహమూర్తి విజ్ఞప్తిపై ఆదిత్యశర్మ సానుకూలంగా స్పందించి పనులు చేసుకునేందుకు మౌఖికంగా సమ్మతించారు. ఢిల్లీ వెళ్లాక లేఖ పంపుతానని హామీ ఇచ్చారు.

రైతుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం

» అమరావతి రైతుల భేటీలో కేంద్ర మంత్రి పెమ్మసాని

» 300 ఎకరాల సమస్యలు త్వరలో పరిష్కరిస్తాం: మంత్రి నారాయణ



లేఅవుట్ల మ్యాప్‌లు తెప్పించి పరిశీలిస్తోన్న పెమ్మసాని

గుంటూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): అమరావతి రాజధాని రైతులంటే కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు ఎనలేని గౌరవమని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. రైతులను సీఆర్‌డీఏ, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నది నిజం కాదని, ఎలాంటి అపోహలకు గురి కావొద్దని విజ్ఞప్తి చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ సీఎం దృష్టిలో ఉన్నాయని, వాటన్నింటిని తప్పక పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల అమరావతి రాజధాని ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో రైతులు సమావేశమై సీఆర్‌డీఏ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు ఇచ్చింది మాటలు పడటానికా అంటూ ఆవేదన చెందారు. ఈ విషయం సీఎం చంద్రబాబు దృష్టికి వెళ్లింది. రైతుల సమస్యలన్నింటిని పరిష్కరించాల్సిందిగా ఆయన ఇచ్చిన ఆదేశాల మేరకు, రైతులకు ప్రభుత్వం అండగా ఉందని చెప్పడానికి శనివారం కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మునిసిపల్ మంత్రి నారాయణ, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ ఏపీసీఆర్‌డీఏ కార్యాలయంలో అధికారులు, రైతులతో సమావేశమై సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా పెమ్మసాని రైతులకు పలు హామీలు ఇచ్చారు. ఆయన ఏం చెప్పారంటే.. 'అమరావతి రాజధాని భూముల్లో 98 శాతం ప్లాట్లు కేటాయింపులు పూర్తయ్యాయి. మిగిలిన 2 శాతం కేటాయింపుల్లోని సమస్యలపై చర్చిస్తున్నాం. వైసీపీ నాడు కొత్త జీవోలు తీసుకురావడం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడ్డారు. ఆ సమస్యలపై ఇక నుంచి ప్రతి రెండు వారాలకు సమీక్ష నిర్వహించి, 6 నెలల్లో సమస్యలు పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తాం." అని పెమ్మసాని తెలిపారు. కాగా, రాజధాని భూముల విషయంలో అపోహలు నమ్మవద్దని మంత్రి నారాయణ రైతులను కోరారు. సమస్య ఉన్న 719 ఎకరాల్లో 300 ఎకరాల సమస్యలు త్వరలోనే పరిష్కారం కాబోతున్నాయని చెప్పారు.

మావోయిస్టు పార్టీకి మరో దెబ్బ

37 మంది లొంగుబాటు

వీరిలో 25 మంది మహిళలే

» ఆజాద్ సహా ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులూ



లొంగిపోయిన నక్సల్స్‌తో డీజీపీ శివధర్‌రెడ్డి, ఎస్ఐబీ చీఫ్ సుమతి

హైదరాబాద్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): వరుస లొంగుబాట్లు, ఎన్‌కౌంటర్లతో కకావికలవుతున్న మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్, అప్పాసి నారాయణ అలియాస్ రమేశ్, దండకారణ్య స్పెషల్ జోనల్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ముచ్చకి సోమడా అలియాస్ ఎర్రా సహా 37 మంది శనివారం డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయారు. వీరిలో 25 మంది మహిళలు ఉన్నారు. వారు పెద్దసంఖ్యలో ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. ఇందులో ఒక ఏకే 47, రెండు ఎస్ఎల్ఆర్‌లు, నాలుగు పాయింట్ 303 తుపాకులు, ఒక జీ3 తుపాకీతోపాటు 346 తూటాలను పోలీసులకు స్వాధీనం చేశారు. కాగా, లొంగిపోయిన వారిలో ఏడుగురు ఖమ్మం డివిజనల్ కమిటీ సభ్యులు ఉన్నారు. ఖమ్మం డివిజనల్ ఏరియా కమిటీ సభ్యుడు నూపో గంగా అలియాస్ నీలేశ్, మడవి సుక్కా, కర్టం మోటు, ఉయికే బిచ్చే, పూనెం ఉంగి, అబ్కా రైమోతి, కుడియం దేవే పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరితోపాటు భద్రాద్రి కొత్తగూడెం డివిజనల్ కమిటీ సభ్యుడు సోడి సుక్కి, సోడి పైకీ, సోడి హిడ్మా కూడా లొంగిపోయిన వారిలో ఉన్నారు. ఇక ఇటీవల ఏపీలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన మాడ్వి హిడ్మా ఆధ్వర్యంలో పనిచేసిన పీఎల్‌జీఏ బెటాలియన్-1 ప్లాటూన్-బి కమాండర్ మాడ్వి కోసా, సెక్షన్-బి కమాండర్ నుపో సుక్కి కూడా లొంగిపోయారు. సౌత్ బస్తర్ డివిజనల్ కమిటీకి నాయకత్వం వహిస్తున్న రాష్ట్ర కమిటీ సభ్యుడు సోమడా తన దళంలోని ఇద్దరు డివిజనల్ కమాండర్లు, ఏడుగురు ఏరియా కమిటీ సభ్యులు, 13 మంది సభ్యులతో కలిసి లొంగిపోయారు. కాగా, ఆజాద్, అప్పాసి నారాయణ, సోమడా పేరిట ఒక్కొక్కరిపై రూ.20 లక్షల చొప్పున మొత్తం రూ.60 లక్షల రివార్డు ఉంది. వీరికి ఈ మొత్తంతోపాటు డివిజనల్ కమిటీ సభ్యులకు రూ.5 లక్షల చొప్పున ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, పార్టీ సభ్యులకు రూ.లక్ష చొప్పున, మిగిలిన వారికి రూ.25 వేల చొప్పున అందజేస్తున్నట్లు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు రూ.1.41 కోట్లను డీడీ రూపంలో అందజేశారు.

మూడు డివిజనల్ కమిటీలు ఖాళీ..

పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మావోయిస్టులు లొంగిపోతున్నారని డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. తాజా లొంగుబాట్లతో మావోయిస్టు పార్టీ ఖమ్మం డివిజనల్ కమిటీ, భద్రాద్రి కొత్తగూడెం కమిటీ, సౌత్ బస్తర్ డివిజనల్ కమిటీలు ఖాళీ అయినట్లేనన్నారు. ఇక కేంద్ర, రాష్ట్ర కమిటీల్లో మిగిలిన ముప్పాళ్ల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతి, రాజిరెడ్డి, తిప్పిరి తిరుపతి, గణేశ్, బడే చొక్కారావు తదితరులు కూడా బయటకు రావాలని కోరారు. కేంద్రకమిటీలో మిగిలిన 8 మందిలో ఐదుగురు తెలంగాణవారే ఉన్నారని, వీరిలో ఒకరు తీవ్ర అనారోగ్యంతో కదలలేనిస్థితిలో ఉన్నట్లుగా తమకు తెలిసిందన్నారు.

సిద్ధాంతపరమైన విభేదాల వల్లే..

మావోయిస్టు పార్టీ సాయుధ దళాల నాయకులు, సభ్యుల సంఖ్య రోజు రోజుకూ క్షీణిస్తోందని డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. మావోయిస్టు పార్టీలో అంతర్గతంగా సిద్ధాంతపరమైన విభేదాలు రావడంతో భవిష్యత్తు కార్యాచరణపై నాయకత్వ స్థాయి క్యాడర్లలో తీవ్ర అసంతృప్తి ఏర్పడిందన్నారు. కాగా, మావోయిస్టు పార్టీ నాయకత్వంతో తమకు విభేదాలు లేవని లొంగిపోయిన మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆజాద్ అన్నారు. కాగా, డీజీపీ ఎదుట లొంగిపోయిన వారిలో అత్యధికులు మహిళలు, అంతా పిన్న వయస్కులే ఉన్నారు. లొంగిపోయిన 37 మందిలో 25 మంది మహిళలే ఉండగా, వీరిలో 22 మంది 20-25 ఏళ్లలోపువారే. మరో ఇద్దరు 20 ఏళ్లలోపు వారు ఉన్నారు.

'మావోయిస్టుల'కు ముగిసిన పోస్టుమార్టం

» మరో మూడు మృతదేహాలు స్వస్థలాలకు తరలింపు



రంపచోడవరం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టుల మృతదేహాలకు పోస్టుమార్టం ప్రక్రియ ముగిసింది. శుక్రవారం నాటికి 10 మృతదేహాలకు పోస్టుమార్టం చేయగా, మిగిలిన బరిసే మాదే, ముచాకీ మంగ, బర్సె షైన్ మృతదేహాలకు శనివారం పోస్టుమార్టం నిర్వహించారు. వీటిని రంపచోడవరం నుంచి రెండు అంబులెన్స్‌లలో స్వస్థలాలకు పంపించారు.

డైరీలో 'నకిలీ' లెక్కలు!

బాలాజీకి రూ.2.50 కోట్లకు పైగా చెల్లింపులు

» ములకలచెరువు డెన్ నుంచే రూ.కోటి

» నిందితుడు కట్టా రాజు డైరీలో వివరాలు

విజయవాడ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సంచలనం కలిగించిన నకిలీ మద్యం తయారీ కేసులో 'లెక్కలు' బయటపడుతున్నాయి. ఎవరెవరికి ఎంతెంత ఏ రూపంలో ముట్టిందో వెలుగుచూస్తోంది. ఈ కేసులో ప్రధాన నిందితులు అద్దేపల్లి జనార్దనరావు, ఆయన సోదరుడు జగన్మోహనరావు కస్టడీలో వెల్లడించిన వివరాలకు సంబంధించిన ఆధారాలను సిట్, ఎక్సైజ్ అధికారులు సేకరించినట్టు తెలిసింది. ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారు చేయడానికి ఉపయోగించిన ఫార్ములాకు చిత్తూరు జిల్లాకు చెందిన బాలాజీ, అతడి కుమారుడు సుదర్శన్‌కు రూ.2.50 కోట్లకు పైగా డబ్బులు అందినట్టు తేలింది. నకిలీ మద్యం కేసులో నిందితుడిగా ఉన్న కట్టా రాజు రాసుకున్న డైరీ ద్వారా ఈ లెక్కలు బయటికి వచ్చినట్టు సమాచారం. అద్దేపల్లి సోదరులను సిట్ అధికారులు రెండోసారి నాలుగు రోజులపాటు కస్టడీకి తీసుకున్నారు. ఈ విచారణ శనివారంతో ముగిసింది. ఇంతకుముందు వారం పాటు కస్టడీలో విచారించారు. మొదటిసారి కస్టడీలో సాగిన విచారణకు కొనసాగింపును ఈ నాలుగు రోజుల్లో చేశారు. విచారణ ముగిసిన తర్వాత నిందితులు ఇద్దరినీ ఆరో అదనపు జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయాధికారి జి.లెనిన్‌బాబు ఇంటి ముందు హాజరుపరిచారు. అనంతరం జనార్దనరావును నెల్లూరు కేంద్ర కారాగారానికి, జగన్మోహనరావును విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. తాజా విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయని విశ్వసనీయంగా తెలిసింది. జనార్దనరావు ఆఫ్రికాకు వెళ్లడానికి ముందు మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంటికి వెళ్లినట్టు మరోసారి స్పష్టం చేశాడు. సిట్, ఎక్సైజ్ అధికారులకు ఈవిధంగానే సమాచారం అందింది. దీన్ని నిర్ధారించేందుకు అధికారులు జోగి ఇంటి సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించడానికి హార్డ్‌డిస్క్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీనికి పాస్‌వర్డ్ ఉండడం వల్ల తెరుచుకోలేదని తెలిసింది.

'లెక్కల' పుస్తకం

జనార్దనరావు 2021లో నకిలీ మద్యం తయారీకి శ్రీకారం చుట్టాడు. దీనికి సంబంధించిన ఫార్ములాను చిత్తూరు జిల్లాకు చెందిన బాలాజీ అమలు చేసేవాడు. ఇంతకుముందు గోవా, బెంగళూరులోని డిస్టిలరీల్లో పనిచేసిన అనుభవంతో ఫార్ములాపై బాలాజీ పట్టు సాధించాడు. దీన్ని అద్దేపల్లికి ఇవ్వడానికి బాలాజీ అంగీకరించలేదు. మిశ్రమం మొత్తం తానే చేస్తానని, దానికి సంబంధించి డబ్బులు ఇవ్వాలని బాలాజీ చెప్పాడు. ఇందుకోసం అతడికి రూ.25 లక్షలు చెల్లించినట్టు జనార్దనరావు ఇంతకుముందు కస్టడీలో అంగీకరించాడు. ఫార్ములాతో ముడిసరుకుల మిశ్రమం చేసినందుకు బాలాజీ, అతడి కుమారుడికి రూ.2.50 కోట్లు అందినట్టు తేలింది. ఒక్క ములకలచెరువు డెన్ నుంచే రూ.కోటి వరకు తీసుకున్నట్టు గుర్తించారు. అటు ములకలచెరువు కేసులోను, ఇటు ఇబ్రహీంపట్నం కేసులోను నిందితుడిగా ఉన్న కట్టా రాజు రాసుకున్న డైరీని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇబ్రహీంపట్నం డెన్ నుంచి దాదాపుగా రూ.30-40 లక్షల వరకు బాలాజీ, అతడి కుమారుడికి చెల్లింపులు చేసినట్టు డైరీలో రాజు రాసుకున్నాడు.

'మూతల' మనోజ్ మహా ముదురు

నకిలీ మద్యం తయారీ కేసులో కొద్దిరోజుల క్రితం వెలుగులోకి వచ్చిన పేరు మనోజ్‌కుమార్ జైన్ అలియాస్ ముతా మనోజ్. విజయవాడ వన్‌టౌన్‌లో పోలిశెట్టి వారి వీధిలో ప్లాస్టిక్ సీసాలు, మూతల వ్యాపారి. అద్దేపల్లి అన్నదమ్ములు వెల్లడించిన వివరాలతో మనోజ్ వ్యవహారం బయటకు వచ్చింది. ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని, అసలు అద్దేపల్లి జనార్దనరావు ఎవరో తెలియదని బుకాయిస్తున్న అతడి లింకులను అధికారులు గుర్తించారు. ప్లాస్టిక్ సీసాలు, సిల్వర్ మూతలను అద్దేపల్లి జనార్దనరావుకు విక్రయించినట్టు నిర్ధారించారు. ఒక సిల్వర్ మూత 25-30పైసలు ఉంటుంది. ఒక్కో మూతను రూపాయి నుంచి రూ.1.50కు అద్దేపల్లికి సరఫరా చేశాడు. ఒక ప్లాస్టిక్ సీసా ఖరీదు రూపాయి నుంచి రూ.1.50 ఉంటే దాన్ని రూ.2.50 నుంచి 3 రూపాయలకు విక్రయించాడు. ఈ విధంగా జనార్దనరావు నుంచి రూ.లక్షలు ఆదాయంగా పొందాడు. అద్దేపల్లి సోదరుల బ్యాంక్ స్టేట్‌మెంట్లు వారి ముందు ఉంచి లెక్కలు చెప్పాలని ప్రశ్నించినప్పుడు మనోజ్ అధిక ధరల పాత్ర అధికారులకు చిక్కింది.

మనోజ్ కొఠారి కాదు.. ముతా మనోజ్

ఈ కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్, ఆయన సోదరుడు రామును అరెస్టు చేసినప్పుడు అద్దేపల్లి సోదరులు ఇచ్చిన సమాచారంతో ఏ19గా మనోజ్ కొఠారి పేరును చేర్చారు. దీంతో అద్దేపల్లి సోదరులకు ప్లాస్టిక్ సీసాలు, మూతలు సరఫరా చేసిన మనోజ్ కుమార్ జైన్ అలియాస్ ముతా మనోజ్ తెలివితేటలను ఉపయోగించడం మొదలుపెట్టాడు. జరిగిన పొరపాటును గుర్తించిన అధికారులు దాన్ని సరిచేసే ప్రక్రియ మొదలుపెట్టారు. కేసు డైరీలో ముతా మనోజ్‌కు బదులుగా మనోజ్ కొఠారి పేరు పేర్కొన్నామని, దాన్ని తొలగించి అసలు పేరును చేర్చామని ఆరో అదనపు జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో మెమో దాఖలు చేశారు.

ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ

AP RERA

డో.నెం.60-5-1, వై టవర్, సిద్ధార్థ నగర్ 1వ లైన్, పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్, విజయవాడ - 520010 ఇ-మెయిల్ :- helpdesk-rera@ap.gov.in

నోటీసు

కొంతమంది డెవలపర్లు/ ప్రమోటర్లు/ బిల్డర్లు APRERA ఆమోదం పొందే ముందు వారి రాబోయే రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు సంబంధించి "ప్రీ-లాంచ్" కార్యకలాపాలలో భాగంగా కొనుగోలుదారుల నుండి డిపాజిట్లు సేకరిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ దృష్టికి వచ్చింది.

అదే విధముగా, కొంతమంది రియల్ ఎస్టేట్ ఏజెంట్లు "ప్రీ-లాంచ్" కార్యకలాపాలలో భాగంగా మార్కెటింగ్ చేస్తున్నట్లు గమనించబడింది. రియల్ ఎస్టేట్ (నియంత్రణ & అభివృద్ధి) చట్టం, 2016లోని సెక్షన్ 3 ప్రకారం, ఏ ప్రమోటర్ కూడా RERA లో రిజిస్ట్రేషన్‌కి నమోదు చేసుకునే ముందు ఏదైనా రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌లోని ఏదైనా ప్లాట్/అపార్ట్‌మెంట్/భవనాన్ని ఏ విధంగానైనా ప్రకటన/ మార్కెటింగ్/ బుకింగ్ కాని చేయకూడదు లేదా విక్రయించకూడదు మరియు అమ్మకానికి ఆఫర్ చేయకూడదు లేదా కొనుగోలు చేయడానికి వ్యక్తులను ఆహ్వానించకూడదు. అలాగే, పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 10 ప్రకారం, RERA లో నమోదు కాని రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌లోని ఏదైనా ఫ్లాట్/అపార్ట్‌మెంట్/భవనం యొక్క అమ్మకం/ కొనుగోలును ఏ రియల్ ఎస్టేట్ ఏజెంట్ కూడా చేయకూడదు.

అందువలన, డెవలపర్లు/ ప్రమోటర్లు/ బిల్డర్లు/ రియల్ ఎస్టేట్ ఏజెంట్లు, రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల "ప్రీ-లాంచ్" పేరుతో పైన వివరించిన విధంగా కొనుగోలుదారులతో లావాదేవీలు చేయకూడదు. ఏ విధమైన ఉల్లంఘనలైన అథారిటీ దృష్టికి వచ్చిన యెడల, ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ చట్టపరమైన చర్యలు తీసుకొనబడును.

కొనుగోలుదారులు కూడా APRERAలో నమోదు కాని ఎటువంటి రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌లోని ప్లాట్/అపార్ట్‌మెంట్/భవనాన్ని కొనుగోలు చేయరాదు. ప్రాజెక్ట్‌లో జాప్యాలు, నిర్మాణ నాణ్యత సమస్యలు లేదా ఏదైనా ప్రాజెక్ట్ సంబంధిత సమస్యలు యొక్క నిర్దిష్ట రియల్ ఎస్టేట్ మార్గదర్శకాలు మరియు శీఘ్ర పరిష్కార ప్రక్రియ వివరాల కొరకు APRERA హెల్ప్ డెస్క్ (Helpdesk) ను సంప్రదించగలరు.

Sd/- చైర్ పర్సన్

ఎన్నికల ప్రకటన

రిటర్నింగ్ అధికారి, ఏ.పి. మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్ మరియు జిల్లా కలెక్టర్, హైదరాబాద్

ఏ.పి. మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్ యొక్క సభ్యులందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సహకార ఎన్నికల అథారిటీ, సహకార శాఖ, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ వారి సూచనల మేరకు D.O. Letter No. CEA-12011/325/2025/373 తేదీ: 03.07.2025 ప్రకారం సదరు బ్యాంక్ యొక్క (15) బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు (జనరల్-12, SC/ST-1 & మహిళలు-2) మరియు ఆఫీస్ బేరర్స్ 2 (ఛైర్మన్-1 మరియు వైస్-ఛైర్మన్-1) నియోగించడానికి ఎన్నికలు వరుసగా 07.12.2025న మరియు 19.12.2025న నిర్వహించడానికి ఖరారు చేయబడినది. సవివరమైన ఎన్నికల కార్యక్రమం దిగువ ఇవ్వబడినది:

సవివరమైన ఎన్నికల కార్యక్రమం

తేది & సమయం	వివరాలు	ప్రదేశం
03.11.2025 (ఉ.11.00 గం.)	ఓటు వేయడానికి అర్హులైన సభ్యుల తాత్కాలిక జాబితా ప్రచురణ	ప్రధాన కార్యాలయం: ఏ.పి. మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, రోడ్ నం.12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ, వెబ్‌సైట్: www.apmahesh.bank.in
07.11.2025 (సా.5.00 గం.)	6.11.2025 వరకు కలపబడిన & ఓటు వేయడానికి అర్హులైన సభ్యుల తాత్కాలిక జాబితా ప్రచురణ.	ప్రధాన కార్యాలయం: ఏ.పి. మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, రోడ్ నం.12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ, వెబ్‌సైట్: www.apmahesh.bank.in
04.11.2025 నుండి 10.11.2025 (ఉ.11:00 గం. నుండి మ. 3:00గం.)	తాత్కాలిక జాబితాకు అభ్యంతరాన్ని తెలిపేందుకు గడువు	జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం, హైదరాబాద్, మరియు ఆన్‌లైన్ కొరకు ఇ-మెయిల్: ro.elections2025@apmaheshbank.com ద్వారా.
11.11.2025 నుండి 17.11.2025(ఉ.11:00 గం. నుండి మ. 3:00గం.)	తాత్కాలిక జాబితాకు అందిన అభ్యంతరం (ఏదైనా) పరిశీలన	జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం, హైదరాబాద్
18.11.2025 (ఉ.11.00 గం.)	ఓటు వేయడానికి అర్హులైన సభ్యుల తుది జాబితా ప్రచురణ	ప్రధాన కార్యాలయం: ఏ.పి. మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, రోడ్ నం.12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ, వెబ్‌సైట్: www.apmahesh.bank.in
19.11.2025 నుండి 22.11.2025 (ఉ.11:00 గం. నుండి మ. 3:00గం.)	నామినేషన్ ఫారం జారీ మరియు దాఖలు	జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం, హైదరాబాద్
24.11.2025	అందిన నామినేషన్ల జాబితా ప్రచురణ	జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం, హైదరాబాద్ వెబ్‌సైట్: www.apmahesh.bank.in
25.11.2025 (ఉ.11:00 గం. నుండి మ. 3:00గం.)	అందిన నామినేషన్ ఫారాల పరిశీలన	జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం, హైదరాబాద్
25.11.2025 (సా.5.00 గం.)	వ్యాలిడ్ నామినేషన్ల జాబితా ప్రచురణ	ప్రధాన కార్యాలయం: ఏ.పి. మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, రోడ్ నం.12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ, వెబ్‌సైట్: www.apmahesh.bank.in
26.11.2025 (ఉ.11:00 గం. నుండి మ. 3:00గం.)	నామినేషన్ల ఉపసంహరణ	జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం, హైదరాబాద్
26.11.2025 (సా.5.00 గం.)	పోటీ చేస్తున్న అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ	ప్రధాన కార్యాలయం: ఏ.పి. మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, రోడ్ నం.12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ, వెబ్‌సైట్: www.apmahesh.bank.in
07.12.2025 (ఉ.9:00గం. నుండి సా.5:00 గం.)	పోలింగ్ తేది	**(1) హైదరాబాద్‌లోని ఓటర్లందరి కొరకు:** సరోజిని నాయుడు వనిత మహా విద్యాలయ మరియు కమలా నెహ్రూ పాలిటెక్నిక్ ఫర్ విమెన్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, ఎం.జె.రోడ్, నాంపల్లి, హైదరాబాద్- 500001, తెలంగాణ **(2) ఇతర పోలింగ్ స్టేషన్ల కొరకు:** i) తెలంగాణ కొరకు (హైదరాబాద్ మినహా) - ఖమ్మం, కరీంనగర్, వరంగల్ ii) ఆంధ్రప్రదేశ్ కొరకు - గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నం iii) మహారాష్ట్ర కొరకు - ముంబై, iv) రాజస్థాన్ కొరకు - భీల్వారా మరియు జైపూర్
08.12.2025 (ఉ.8:00గం.నుండి)	ఓట్ల లెక్కింపు	కమలా నెహ్రూ పాలిటెక్నిక్ ఫర్ విమెన్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, ఎం.జె.రోడ్, నాంపల్లి, హైదరాబాద్- 500001, తెలంగాణ
09.12.2025		BOD ఫలితం వెల్లడికి ముందు CEA ఆమోదం కోరడానికి సిఫారసుతో ఫారం 19 ఎం దాఖలు
16.12.2025	బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ఫలితాల వెల్లడి (సహకార ఎన్నికల అథారిటీ, న్యూఢిల్లీ యొక్క ఆమోదం తర్వాత ఫార్మాట్ 19 ఎం.లో)	జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం, హైదరాబాద్ ప్రధాన కార్యాలయం: ఏ.పి. మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, రోడ్ నం.12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ & వెబ్‌సైట్: www.apmahesh.bank.in

ఆఫీస్ బేరర్ల ఎన్నికల కార్యక్రమం

18.12.2025	ఎన్నిక షెడ్యూల్ ప్రకటన - సమయం i) నామినేషన్ దాఖలుకు సమయం (ఉ. 9:00 గం.నుండి ఉ.11:00 గం.) ii) నామినేషన్ పత్రాల పరిశీలన (ఉ. 11:00 గం.నుండి మ.12:00 గం.) iii) ఉపసంహరణ కొరకు సమయం & మరియు తేది (మ. 1:00 గం.నుండి మ.3:00 గం.) iv) పోటీ చేస్తున్న అభ్యర్థి యొక్క ఎన్నిక షెడ్యూల్ జాబితా ప్రదర్శన (మ. 3:00 గం. తర్వాత)	జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం, హైదరాబాద్
19.12.2025	కొత్తగా ఏర్పాటైన బోర్డ్ సమావేశం & వ్యాలిడ్ నామినేషన్లు, పోలింగ్ కొరకు జాబితా ప్రచురణ (అవసరమైనచో) (ఉ. 11:00 గం.నుండి)	జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం, హైదరాబాద్ & ఏ.పి. మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్ & వెబ్‌సైట్: www.apmahesh.bank.in
	ఆఫీస్ బేరర్ల ఎన్నికల ఫలితాల వెల్లడి	సహకార ఎన్నికల అథారిటీ, న్యూఢిల్లీ యొక్క ఆమోదం తర్వాత ఫార్మాట్ 19 ఎస్.లో

సం/- జిల్లా రెవెన్యూ అధికారి, హైదరాబాద్ జిల్లా //ఉత్తర్వు ద్వారా// సం/- శ్రీమతి హరిచందన దాసరి, ఐఏఎస్, రిటర్నింగ్ అధికారి, ఏ.పి. మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్

DIPR RO No.11215-PP/CL/ADVT/1/2025-26, Dt: 22.11.2025



కోర్టు నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, జస్టిస్ జి.రామకృష్ణప్రసాద్, జస్టిస్ డాక్టర్ వై.లక్ష్మణరావు...చిత్రంలో జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎ.భారతి, కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజలకు మెరుగైన న్యాయ సేవలే లక్ష్యం

- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు
- మార్కాపురంలో కోర్టు నూతన భవనాల సముదాయం ప్రారంభం

మార్కాపురం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన న్యాయ సేవలు అందించడమే లక్ష్యమని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు అన్నారు. ప్రకాశం జిల్లా మార్కాపురం కోర్టు ప్రాంగణంలో రూ.5.20కోట్లతో నిర్మించిన 6వ అదనపు జిల్లా న్యాయమూర్తి, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాల సముదాయాన్ని శనివారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. అనంతరం పలు విభాగాలను హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, జస్టిస్ జి.రామకృష్ణప్రసాద్, జస్టిస్ డాక్టర్ వై.లక్ష్మణరావు, జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎ.భారతి, కలెక్టర్ పి.రాజాబాబు ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మార్కాపురాన్ని జిల్లా కేంద్రం చేయాలని ఈ ప్రాంత ప్రజల్లో డిమాండ్ ఉందని, రాబోయే రోజుల్లో జిల్లా అయితే మార్కాపురం కేంద్రంలో అవసరమైన అన్ని రకాల కోర్టు భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. జస్టిస్ జి.రామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు న్యాయ సేవలందించడానికి కోర్టు భవనాలు చాలా అవసరమన్నారు. జస్టిస్ డాక్టర్ వై.లక్ష్మణరావు మాట్లాడుతూ నూతన భవనాల నిర్మాణంతో ప్రజల ముంగిటకు న్యాయ స్థానాలు వచ్చినట్లుందన్నారు.

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ



కొత్తపలుకు

▪ఆర్కే RK

కేసుల పరిష్కారంలో ఏళ్లూ పూళ్లూ పట్టడం వల్ల నిందితులు అధికారంలోకి కూడా వస్తున్నారు. వారు అధికారంలో ఉన్నప్పుడు తీసుకొనే చర్యలకు ఎవరు బాధ్యత వహిస్తారు? బహుశా ఈ కారణంగానే కాబోలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసిన కొందరు ఆర్థిక నేరాలు, క్రిమినల్ నేరాలతో సంబంధం ఉన్న ప్రజాప్రతినిధులపై కేసుల విచారణను ఏడాదిలోగా పూర్తి చేయాలని తీర్పు ఇచ్చారు. ప్రజాప్రతినిధులపై ఉన్న కేసుల విచారణకు గడువు ఉండాలనే కదా ఇటువంటి ఉత్తర్వులు ఇచ్చింది! అయితే, దురదృష్టవశాత్తు ఈ ఆదేశాలు ఏవీ అమలుకావడం లేదు. చట్టంలోని లొసుగులే అందుకు కారణమైతే వాటిని సవరించాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించలేదా? కాలానుగుణంగా ఎన్నో చట్టాలను సవరించుకున్నాం. కొత్త చట్టాలను చేసుకుంటున్నాం. ప్రజాప్రతినిధులపై విచారణ త్వరితగతిన పూర్తి కావాలన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసిన వారి ఆదేశాలకే దిక్కు లేకపోతే ఎలా? ఈ కారణంగా న్యాయ వ్యవస్థ విశ్వసనీయత దెబ్బతినదా?

ఇది 'జ్యుడీషియల్ యారగన్సీ' కాదా?

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంపించే బిల్లులను ఆమోదించడానికి గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు ఉండాలా? వద్దా? అన్న విషయంలో గత కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తాజా తీర్పుతో తాత్కాలికంగా తెరపడింది. గవర్నర్లు, రాష్ట్రపతికి సుప్రీంకోర్టు గడువు విధించజాలదని చెబుతూనే... బిల్లుల ఆమోదంలో అసాధారణ జాప్యం జరిగినప్పుడు పరిమిత స్థాయిలో న్యాయస్థానం జోక్యం చేసుకోవచ్చునని తాజా తీర్పులో పేర్కొన్నారు. దీంతో కర్ర విరగలేదు– పాము చావలేదు అన్నట్టుగా వ్యవహారం తయారైంది. బిల్లుల ఆమోదంలో కొంత మంది గవర్నర్లు రాజ్యాంగ స్ఫూర్తితో వ్యవహరించడం లేదన్న కారణంగా ఈ అంశంపై చాలాకాలంగా వివాదం నెలకొంది. రాష్ట్రాలలో స్వపక్షం అధికారంలో ఉన్నప్పుడు ఒకలా – ప్రతిపక్షం అధికారంలో ఉన్నప్పుడు మరోలా గవర్నర్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శ ఎప్పటి నుంచో ఉంది. గవర్నర్ల వ్యవస్థ దుర్వినియోగమవుతోందని, ఆ వ్యవస్థను రద్దు చేయాలని కూడా ప్రతిపక్షాలు చాలా సందర్భాలలో డిమాండ్‌ను లేవనెత్తాయి. ఈ నేపథ్యంలోనే తమిళనాడు ప్రభుత్వం ఆ రాష్ట్ర గవర్నర్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దానిపై గవర్నర్లతోపాటు రాష్ట్రపతికి గడువు విధిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఇచ్చింది. దీనిపై అభ్యంతరం తెలుపుతూ రాష్ట్రపతి కార్యాలయం 14 ప్రశ్నలను సుప్రీంకోర్టుకు సంధించింది. కేంద్రం కూడా గొంతు కలిపింది. ఫలితమే రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తాజా తీర్పు! మన న్యాయ వ్యవస్థ కొన్ని సందర్భాలలో పరిణతి ప్రదర్శిస్తుండగా, మరి కొన్ని సందర్భాలలో దూకుడుగా వ్యవహరిస్తోంది. కొన్ని కేసుల విచారణ సందర్భంగా న్యాయమూర్తులు చేస్తున్న వ్యాఖ్యలు 'జ్యుడీషియల్ యారగన్సీ'ని తలపిస్తున్నాయి. తాజా తీర్పుతో గవర్నర్లు–రాష్ట్రాలకు మధ్య వివాదాలు కొనసాగుతూనే ఉంటాయి.

అంతులేని కథలేనా...?

ఏ విషయంలోనైనా 'గడువు' అనేది ఉండాలన్నది జనాభిప్రాయం. మనం రోగాలకు వాడే మందులకు కూడా గడువు ఉంటుంది కదా! కాలమాన పరిస్థితులను బట్టి ప్రభుత్వాలు చట్టాలు చేస్తాయి. అలాంటప్పుడు వాటిని నిరవధికంగా పెండింగ్‌లో పెడితే ప్రజలకు ప్రయోజనం ఉండదు కదా! సరైన సమయంలో సరైన మందు వాడినప్పుడే రోగం నయమవుతుంది. రాజ్యాంగం ప్రకారం గవర్నర్లకు–రాష్ట్రపతికి గడువు విధించే అధికారం న్యాయ వ్యవస్థకు లేకపోవచ్చు. అలాగని ఎవరికి వారు చేతులు ముడుచుకొని ఉండిపోతే ప్రజా ప్రయోజనాలు ఏంకావాలి? రాజ్యాంగ వ్యవస్థలలో భాగమైన రాష్ట్రపతికి గడువు విధించే అధికారం న్యాయ వ్యవస్థకు లేని పక్షంలో... అదే రాజ్యాంగంలో మరో భాగమైన లెజిస్లేచర్ విషయంలో మరోరకంగా ఉత్తర్వు ఎలా ఇవ్వగలరు? తమకు అధికారం లేదని చెప్పడం వరకు ఆక్షేపణ ఉండదు కానీ, అదే సమయంలో ప్రస్తుత సమస్యను అధిగమించడానికి పార్లమెంటులో చట్టం చేయాలని లేదా రాజ్యాంగ సవరణ చేయాలని సుప్రీంకోర్టు సూచించి ఉంటే బాగుండేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. దీనివల్ల బాధిత పక్షానికి ఎంతో కొంత ఉపశమనం లభించి ఉండేది. 'గడువు' అనేది ఒక అనివార్యంగా ఉండాలా? లేదా? అన్నది ఎప్పుడు తేలాలి? వాహనాల వినియోగానికి కూడా గడువు విధిస్తున్నాము కదా! కాలం చెల్లిన ఎన్నో చట్టాలను ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం రద్దు చేసింది కదా! అదే విధంగా గవర్నర్లకు, రాష్ట్రపతికి గడువు విధిస్తూ చట్టం చేయవచ్చు కదా! ఈ విషయంలో సుప్రీంకోర్టు మౌనంగా ఉన్నందునే రాజకీయ పార్టీలు సహజంగానే ఆ అంశం జోలికి వెళ్లవు. ఇదే సుప్రీంకోర్టు కొద్ది రోజుల క్రితం పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడానికి తెలంగాణ శాసనసభ స్పీకర్‌కు గడువు ఎలా విధించింది? స్పీకర్లు రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన వ్యవస్థలకు అధిపతులే కదా? గవర్నర్లు, ఆ మాటకొస్తే న్యాయమూర్తులకు జీతభత్యాలు చెల్లించాలన్నా అవే చట్టసభలు ఆమోదించాలి కదా! తెలంగాణ శాసనసభ స్పీకర్‌కు గడువు విధించడంతో అయిపోలేదు. ఈ అంశంపై విచారణకు వచ్చిన కోర్టు ధిక్కరణ పిటిషన్ సందర్భంగా సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు జ్యుడీషియల్ యారగన్సీని గుర్తుకు తెస్తున్నాయి. 'మా ఆదేశాలు అమలు చేస్తారా లేదా? కొత్త సంవత్సరం రోజున ఎక్కడ ఉండాలో... అంటే జైల్లో ఉంటారో బయట ఉంటారో తేల్చుకోండి' అని సుప్రీంకోర్టు తెలంగాణ స్పీకర్‌ను ఉద్దేశించి కఠినంగా వ్యాఖ్యానించింది. గవర్నర్‌కు గడువు విధించే అధికారం లేనప్పుడు లెజిస్లేచర్ అధిపతికి గడువు విధించడంతోపాటు కోర్టు ధిక్కారం కింద జైలుకు పంపే అధికారం న్యాయ వ్యవస్థకు ఉంటుందా? అన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది.

స్పీకర్‌ను జైలుకు పంపగలరా?

వాస్తవానికి, ఫిరాయింపులకు పాల్పడిన వారిపై స్పీకర్లు ఫలానా గడువులోపే చర్య తీసుకోవాలని పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో లేదు. అలా చట్టంలో గడువు విధించకపోతే సదరు చట్టం చేసిన లక్ష్యం ఎలా నెరవేరుతుందని ప్రశ్నించాల్సిన సుప్రీంకోర్టు... ఇప్పుడు తెలంగాణ స్పీకర్‌కు తనకు తానుగా గడువు విధించింది. ఫిరాయింపులు, సభ్యుల రాజీనామాల విషయంలో సభాపతులు ఎడతెరిపిలేకుండా తాత్సారం చేస్తున్నారు. చట్టంలోని లొసుగులను ఉపయోగించుకుంటున్నారు. సదరు లొసుగులను అధిగమించే చర్యలకు ఉపక్రమించాల్సిన సుప్రీంకోర్టు మౌనంగా ఎందుకు ఉంటోందో తెలియదు. ఫిరాయింపుల వ్యవహారం ప్రహసనంలా మారిందన్నది ప్రజాభిప్రాయం. చట్టం చేసిన లక్ష్యం నెరవేరాలంటే గడువు ఉండాలి. ఆ మేరకు పార్లమెంటుకు సర్వోన్నత న్యాయస్థానం సూచించి ఉండాల్సింది. అలా కాకుండా ఒక్కో కేసు విషయంలో ఒక్కోలా తీర్పులు ఇస్తూ పోతుండటం వల్ల న్యాయ వ్యవస్థపై గౌరవం తగ్గుతుంది. రాజ్యాంగం ప్రకారం చట్టసభల ప్రిసైడింగ్ అధికారులకు కూడా రక్షణ ఉంటుంది. అయినప్పటికీ... చర్య తీసుకుంటారా? జైలుకు వెళ్లడానికి సిద్ధపడతారా? అని న్యాయస్థానం హూంకరించింది. ఇదొక రకంగా పరిధిని అతిక్రమించడమే. నిజంగా ఆ పరిస్థితే వస్తే తెలంగాణ శాసనసభ స్పీకర్‌ను జైలుకు పంపగలరా? అదే జరిగితే సదరు ఆదేశాలు ఇచ్చిన న్యాయమూర్తిపై శాసనసభ కూడా చర్యలకు ఉపక్రమిస్తే పరిస్థితి ఏమిటి? అందుకే రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన వ్యవస్థలు తమ పరిధులకు లోబడి హుందాగా వ్యవహరించాలని రాజ్యాంగ నిర్మాతలు ఆశించారు. ఎవరికి వారు తామే గొప్ప అనుకుంటే రాజ్యాంగపరమైన ప్రతిష్టంభన ఏర్పడదా? నాలుగు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి ప్రతిష్టంభనే ఏర్పడింది.

హద్దుల్లో... హుందాగా...

రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థల మధ్య సున్నితమైన లక్ష్మణ రేఖ ఉంటుంది. రాజ్యాంగ నిర్మాతల అభిమతం అదే. అయితే, ఇటీవలి కాలంలో కేసుల విచారణ సందర్భంగా న్యాయ వ్యవస్థలోని కొందరు తీవ్రమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. చివరకు అవేమీ తీర్పులో భాగంగా ఉండవు. అయితే.. అలాంటి వ్యాఖ్యలు, అభిప్రాయాలు వెలువడినప్పుడు అవన్నీ న్యాయస్థానాల తీర్పులు, ఆదేశాలుగానే ప్రజలు పరిగణిస్తున్నారు. కోర్టు ధిక్కార కేసులలో కూడా అరుదైన సందర్భాలలో మాత్రమే సంబంధిత అధికారులను పిలిపించాలి కానీ, చీటికీ మాటికీ కాదని సుప్రీంకోర్టు చెప్పింది. కానీ, ఆచరణలో మరోలా జరుగుతోంది. మిగతా వ్యవస్థలతో పోల్చితే సామాన్య ప్రజలు ఇప్పటికీ న్యాయస్థానాల మీదనే నమ్మకం ఎక్కువ పెట్టుకుంటున్నారు. అయితే, కొంతమంది న్యాయమూర్తులు కేసు మెరిట్స్‌తో సంబంధం లేకుండా వ్యక్తిగత అభిప్రాయాలను వెల్లడించడం ఇప్పుడొక సమస్యగా మారుతోంది. దీనివల్ల న్యాయ వ్యవస్థ కొన్ని సందర్భాలలో ప్రజల మన్ననలను పొందుతుండగా, మరికొన్ని సందర్భాలలో ఆత్మరక్షణలో పడుతోంది. ఇప్పుడు మళ్లీ గడువు విషయానికి వద్దాం! ఏ విషయంలో అయినా గడువు అనేది అవసరమని అందరూ అంగీకరిస్తున్నారు. 'గవర్నర్‌కు గడువు విధిస్తూ చట్టం చేయండి లేదా రాజ్యాంగాన్ని సవరించండి' అని పార్లమెంటును సర్వోన్నత న్యాయస్థానం చొరవ తీసుకుని కోరితే ప్రజలు కూడా హర్షిస్తారు కదా? పార్టీ ఫిరాయింపుల విషయంలో కూడా ఫలానా గడువులోగా చర్యలు తీసుకునేలా చట్టాన్ని సవరించాలని సూచిస్తే ఎవరు మాత్రం అభ్యంతరం చెబుతారు? ఇలాంటి విషయాలలో తమకు అధికారం లేదని న్యాయ వ్యవస్థ అభిప్రాయపడితే చేయగలిగిందేమీ లేదు. అలా అయితే కేసుల విచారణ సందర్భంగా చట్టం, రాజ్యాంగం సమ్మతించని వ్యాఖ్యలు, అభిప్రాయాలు ఎలా వెలిబుచ్చుతారు? అన్న ప్రశ్న వస్తోంది. దిక్కులేని వాడికి దేవుడే దిక్కు అంటారు. మిగతా వ్యవస్థల వద్ద న్యాయం జరగనప్పుడు ప్రజలు అంతిమంగా న్యాయ వ్యవస్థ తలుపునే తడతారు కదా! అధికారం ఉన్నా లేకపోయినా న్యాయ వ్యవస్థకు బాధ్యత ఉండకపోతుందా? ఫలానా సమస్యను అధిగమించడానికి చట్టాన్ని చేయవచ్చునని

> **మిగతా వ్యవస్థల వద్ద న్యాయం జరగనప్పుడు ప్రజలు అంతిమంగా న్యాయ వ్యవస్థ తలుపునే తడతారు. అధికారం ఉన్నా లేకపోయినా న్యాయ వ్యవస్థకు బాధ్యత ఉండకపోతుందా? ఫలానా సమస్యను అధిగమించడానికి చట్టాన్ని చేయవచ్చునని గతంలో కొన్ని సందర్భాలలో సూచించారు. రాజకీయ పార్టీలు బడ్జెట్‌లో సింహభాగాన్ని ఓట్ల కొనుగోలు కోసం తాయిలాల కింద పంచిపెడుతున్న విషయంలో కూడా ఈ దేశ ప్రజలు న్యాయ వ్యవస్థపై గంపెడు ఆశలు పెట్టుకున్నారు.**

గతంలో కొన్ని సందర్భాలలో సూచించారు కదా? రాజకీయ పార్టీలు బడ్జెట్‌లో సింహభాగాన్ని ఓట్ల కొనుగోలు కోసం తాయిలాల కింద పంచిపెడుతున్న విషయంలో కూడా ఈ దేశ ప్రజలు న్యాయ వ్యవస్థపై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. గడువు ఉన్నప్పుడే ఎవరైనా బాధ్యతగా వ్యవహరిస్తారు. రాజ్యాంగాన్ని ఎడాపెడా రాజకీయ అవసరాలకోసం సవరించిన ఈ దేశంలో గవర్నర్లయినా, స్పీకర్లయినా వారందరికీ గడువు విధిస్తూ సవరణ చేయలేమా? ఈ గడువు అనేది లేకపోతే వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం పోతుంది. న్యాయ వ్యవస్థకు కూడా ఇదే మాట వర్తిస్తుంది.

కోర్టుల్లోనే అంతులేని జాప్యం

న్యాయ స్థానాలలో కేసుల పరిష్కారం విషయంలో అంతులేని జాప్యం జరుగుతోంది. ఇందులో కొన్నింటి విషయంలో సహేతుక కారణాలు ఉండగా, చాలా సందర్భాలలో చట్టంలోని లొసుగులను అడ్డం పెట్టుకొని నేరస్థులు చట్టంతో, న్యాయ స్థానాలతో చెలగాటం ఆడుతున్నారు. వంద మంది నేరస్థులు



తప్పించుకున్నా పర్వాలేదుగానీ ఒక్క అమాయకుడు శిక్షకు గురి కాకూడదన్న సూక్తి వినడానికి బాగానే ఉంటుంది. ఆచరణలోనే ఇది నవ్వులపాలవుతోంది. సాదాసీదా నేరస్థుల విషయంలో జాప్యం జరిగినా పర్వాలేదుగానీ రాజకీయాలలోకి వచ్చిన నిందితులు, నేరస్థుల విషయంలో అంతులేని జాప్యం జరిగితే సమాజం నష్టపోతుంది. కేసుల పరిష్కారంలో ఏళ్లూ పూళ్లూ పట్టడం వల్ల నిందితులు అధికారంలోకి కూడా వస్తున్నారు. వారు అధికారంలో ఉన్నప్పుడు తీసుకొనే చర్యలకు ఎవరు బాధ్యత వహిస్తారు? బహుశా ఈ కారణంగానే కాబోలు

> **రాష్ట్రాలలో స్వపక్షం అధికారంలో ఉన్నప్పుడు ఒకలా – ప్రతిపక్షం అధికారంలో ఉన్నప్పుడు మరోలా గవర్నర్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శ ఎప్పటి నుంచో ఉంది. గవర్నర్ల వ్యవస్థ దుర్వినియోగమవుతోందని, ఆ వ్యవస్థను రద్దు చేయాలని కూడా ప్రతిపక్షాలు చాలా సందర్భాలలో డిమాండ్‌ను లేవనెత్తాయి. ఈ నేపథ్యంలోనే తమిళనాడు ప్రభుత్వం ఆ రాష్ట్ర గవర్నర్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దానిపై గవర్నర్లతోపాటు రాష్ట్రపతికి గడువు విధిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఇచ్చింది. దీనిపై అభ్యంతరం తెలుపుతూ రాష్ట్రపతి కార్యాలయం 14 ప్రశ్నలను సుప్రీంకోర్టుకు సంధించింది. కేంద్రం కూడా గొంతు కలిపింది. ఫలితమే రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తాజా తీర్పు! ఈ తీర్పుతో గవర్నర్లు–రాష్ట్రాలకు మధ్య వివాదాలు కొనసాగుతూనే ఉంటాయి. ఫిరాయింపులు, సభ్యుల రాజీనామాల విషయంలో సభాపతులు ఎడతెరిపిలేకుండా తాత్సారం చేస్తున్నారు. చట్టంలోని లొసుగులను ఉపయోగించుకుంటున్నారు. సదరు లొసుగులను అధిగమించే చర్యలకు ఉపక్రమించాల్సిన సుప్రీంకోర్టు మౌనంగా ఎందుకు ఉంటోందో తెలియదు. ఫిరాయింపుల వ్యవహారం ప్రహసనంలా మారిందన్నది ప్రజాభిప్రాయం.**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసిన కొందరు ఆర్థిక నేరాలు, క్రిమినల్ నేరాలతో సంబంధం ఉన్న ప్రజాప్రతినిధులపై కేసుల విచారణను ఏడాదిలోగా పూర్తి చేయాలని తీర్పు ఇచ్చారు. ప్రజాప్రతినిధులపై ఉన్న కేసుల విచారణకు గడువు ఉండాలనే కదా ఇటువంటి ఉత్తర్వులు ఇచ్చింది! అయితే, దురదృష్టవశాత్తు ఈ ఆదేశాలు ఏవీ అమలు కావడం లేదు. చట్టంలోని లొసుగులే అందుకు కారణమైతే వాటిని సవరించాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించలేదా? కాలానుగుణంగా ఎన్నో చట్టాలను సవరించుకున్నాం. కొత్త చట్టాలను చేసుకుంటున్నాం. ప్రజాప్రతినిధులపై విచారణ త్వరితగతిన పూర్తి కావాలన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసిన వారి ఆదేశాలకే దిక్కు లేకపోతే ఎలా? ఈ కారణంగా న్యాయ వ్యవస్థ విశ్వసనీయత దెబ్బతినదా?

తీవ్రమైన నేరాలు జరిగినప్పుడు ప్రజల్లో కలిగే ఆగ్రహావేశాలను చల్లార్చడం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి సత్వరమే శిక్షలు పడేలా చేస్తున్నారు కదా? ప్రజాప్రతినిధులపై ఉన్న కేసులలో కూడా శీఘ్ర పరిష్కారం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఎందుకు ఏర్పాటు చేయకూడదు? ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విషయమే తీసుకుందాం. ఆయన దాదాపు పదమూడేళ్లుగా బెయిల్ మీదే ఉన్నారు. మధ్యలో ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన నిర్ణయాల వల్ల రాష్ట్రం నష్టపోయిందని భావించడం వల్లనే గత ఎన్నికల్లో ఆయనను ప్రజలు పదకొండు సీట్లకే పరిమితం చేశారు. ఆయనపై నమోదైన అవినీతి కేసులలో కనీసం విచారణ కూడా ప్రారంభం కాలేదు. గడువు లేకపోవడం వల్లనే కదా ఇలా జరుగుతోంది. విచారణ పూర్తి చేసి ఆయన నిర్దోషి అని తేల్చితే ఎవరికీ అభ్యంతరం ఉండదు కదా! పుష్కర కాలం దాటినా జగన్‌రెడ్డి ఆర్థిక నేరస్థుడో కాడో తేల్చుకోలేని స్థితిలో ప్రజలు ఉండటం ఏమిటి? ఆయన దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్లకు కూడా అతీగతీ లేదు. ఫలితంగా జగన్ వంటి వారు చట్టంతో చెలగాటమాడుతున్నారు.

కోర్టులో జగన్ తీరు...

ఎట్టకేలకు ఆరేళ్ల తర్వాత జగన్‌రెడ్డి సీబీఐ కోర్టు ఎదుట హాజరయ్యారు. ఈ సందర్భంగా చోటుచేసుకున్న హైడ్రామా విషయం తర్వాత చర్చించుకుందాం! కోర్టు అనుమతితో విదేశాలకు వెళ్లిన జగన్‌రెడ్డి కోర్టుకు తెలిపిన ఫోన్ నంబర్లలో అందుబాటులో లేరని సీబీఐ న్యాయస్థానానికి ఫిర్యాదు చేసింది. దీనిపై ఆయనను ఈ నెల 20న కోర్టుకు హాజరు కావలసిందిగా సీబీఐ కోర్టు ఆదేశించింది. విధిలేని పరిస్థితిలో ఆయన కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోర్టులో జరిగింది తెలిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. నిందితులు ఎవరైనా వారికోసం కేటాయించిన స్థానంలో న్యాయమూర్తి ఎదుట నిలబడి ఉండాలి. జగన్‌రెడ్డి మాత్రం సాక్షులకు కేటాయించిన చోట కూర్చున్నారు. కేసు విచారణకు వచ్చినప్పుడు విదేశీ పర్యటన నుంచి మీరు ఎప్పుడు తిరిగి వచ్చారు? అని న్యాయమూర్తి ప్రశ్నించగా, 20వ తేదీన అని జగన్ చెప్పారు. దీంతో పక్కన ఉన్న న్యాయవాది కల్పించుకొని అక్టోబరు 20వ తేదీన అని న్యాయమూర్తికి తెలిపారు. తర్వాత మీరు చెప్పుకొనేందుకు ఏమైనా ఉందా? అని న్యాయమూర్తి ప్రశ్నించగా, ఏమీ లేదని జగన్‌రెడ్డి చెప్పారు. అంతే, విచారణ పూర్తయిపోయింది. సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఆ తర్వాత అదే కోర్టు హాలులో ఉన్న కొంతమంది న్యాయవాదులు జగన్‌రెడ్డితో సెల్ఫీలు దిగారు. ఇది కోర్టు నియమాలకు విరుద్ధం. కోర్టు హాలులో ఫోన్ల వినియోగం నిషిద్ధం. నిందితులు, సాక్షులు నిశ్శబ్దంగా ఉండాలి. వారి జేబులలో ఫోన్లు ఉండకూడదు. జగన్‌రెడ్డికి స్పెషల్ ప్రివిలేజెస్ ఉన్నాయేమో తెలియదు. ఆయన నిందితులకు కేటాయించిన స్థానంలో కూడా కూర్చోలేదు. కుశల ప్రశ్నల వంటి ప్రశ్నలు అడగడానికి జగన్‌రెడ్డిని కోర్టు ఎందుకు పిలిపించిందో తెలియదు. జగన్‌రెడ్డి కోర్టు హాలులోకి ఆలస్యంగా రావడం వల్ల ఇతర కేసుల విచారణలో జాప్యం జరిగి సాక్షులు ఇబ్బందిపడ్డారు. ఆయనకు మాత్రం ప్రాధాన్యం ఇచ్చారు. న్యాయ వ్యవస్థలో ఎంతటివాడైనా కోర్టు హాలులో ఒదిగి ఉండాల్సిందే. పీవీ నరసింహారావు అంతటివాడే జేఎంఎం ముడుపుల కేసులో న్యాయ స్థానానికి వెళ్లి న్యాయాధికారి ఎదుట నిలబడ్డారు. అప్పటికే ప్రధానమంత్రిగా వ్యవహరించిన ఆయనకోసం కోర్టు కార్యకలాపాలు స్తంభించలేదు. 'నేనేమిటి? కోర్టుకు హాజరు కావడం ఏమిటి?' అని పీవీ నరసింహారావు భావించలేదు. జగన్‌రెడ్డి మాత్రం అలా భావిస్తున్నారు. అందుకే కోర్టు విచారణకు హాజరు కావడానికి ఆయన మొరాయిస్తున్నారు. ఈ క్రమంలో న్యాయ వ్యవస్థపై ఒత్తిడి తేవడం కోసం ఆయన ఎంచుకున్న మార్గం కూడా అనితర సాధ్యం. జగన్ కంటే ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు కూడా స్కిల్ కేసులో తనను అరెస్టు చేసినప్పుడు జనాల్ని పోగేసి హడావిడి చేయకుండా... న్యాయాధికారి వద్ద వినయంగా నిలబడ్డారు. జగన్‌రెడ్డి ఆకాశం నుంచి ఊడిపడలేదు. నిందితుడిగా కోర్టుకు హాజరు కావాల్సిన పరిస్థితికి ఒక రకంగా సిగ్గుపడాలి. జగన్‌రెడ్డి అలా కూడా భావించడం లేదు. తనను మళ్లీ మళ్లీ కోర్టుకు పిలవకుండా ఉండటం కోసం స్వరాష్ట్రం నుంచి జనాన్ని పోగేసి హైదరాబాద్‌లో హడావిడి సృష్టించారు. ఆయన ఏదో సాధించడానికి వస్తున్నాడు అన్నట్టు సోషల్ మీడియాలో బిల్డప్ ఇచ్చుకున్నారు. హైదరాబాద్‌లో కూడా ఆయనపై ప్రజాభిమానం ఉప్పొంగిందని ప్రజలను నమ్మించే స్కెచ్ వేశారు. అదంతా స్టేజ్ మేనేజ్డ్ డ్రామా అని ఆయనకు తెలుసు. అయితే, కొంత మంది తమను తాము మోసగించుకుంటూ జనాన్ని మోసగించాలని ప్రయత్నిస్తారు. జగన్‌రెడ్డి ఈ కోవకు చెందినవాడే. ఆయన బేగంపేట ఎయిర్ పోర్టులో దిగి, నాంపల్లిలోని సీబీఐ కోర్టుకు వెళ్లి, అక్కడ నుంచి లోటస్ పాండ్‌కు చేరుకునే వరకు కనిపించిన హడావిడి... బేగంపేట నుంచి తిరిగి బెంగళూరుకు వెళ్లేటప్పుడు కనిపించలేదంటే ఈ డ్రామా వెనుక ఉద్దేశ్యం తెలియడం లేదా? జగన్‌రెడ్డికి, తెలంగాణ రాష్ట్రానికి రాజకీయంగా ఏ సంబంధం లేదు. తెలంగాణలో ఆయన పార్టీని ఎప్పుడో మూసేసుకున్నారు. హైదరాబాదీలకు జగన్ కొత్త కాదు. ఆయనను చూడ్డం కోసం ఎగబడేంత ఎమోషనల్ అనుబంధం ఆయనతో వారికి లేదు. ఆంధ్రా మూలాలు ఉన్న వారు ఉంటేగింటే కొద్ది మంది ఉండవచ్చు.

ఇదే జగన్ వ్యూహం...

ఎంపిక చేసిన సందర్భాలలో మాత్రమే జగన్‌రెడ్డి బల ప్రదర్శన ఎందుకు చేస్తున్నారన్నదే కీలకం! తాడేపల్లి ప్యాలెస్ నుంచి ఆయన తరచూ విజయవాడ ఎయిర్ పోర్టుకు వెళతారు. అప్పుడేమీ జనం పోటెత్తరు. బెంగళూరు ఎయిర్ పోర్టులో సాదాసీదాగా దిగి యలహంక ప్యాలెస్‌కు వెళతారు. అక్కడ ఎయిర్ పోర్టులో ఆయనను ఎవరూ పట్టించుకోవడం లేదు. నిజంగా ఆయనపై ప్రజాభిమానం ఉప్పొంగిపోతుంటే కాలు బయటపెట్టిన ప్రతిసారీ జనం పోటెత్తాలి కదా? కేవలం పరామర్శలకు బయలుదేరినప్పుడు, ఇప్పుడు ఇలా కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకొనే ఎత్తుగడలు వేసినప్పుడు మాత్రమే జనం పోటెత్తడం ఏమిటి? అది కూడా ఎంపిక చేసిన మూకకు మాత్రమే ఆదేశాలు వెళతాయి. అంటే, జగన్ కావాలనుకున్నప్పుడు మాత్రమే జనం పోటెత్తుతారు ప్రజాభిమానం ఉప్పొంగడం పచ్చి అబద్ధమని జగన్‌తో పాటు ఆయన అనుచరులందరికీ తెలుసు. అయినా వారు భ్రమల్లో ఉంటూ ప్రజలను కూడా భ్రమల్లోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తమాషా ఏమిటంటే, దీనికంతటికీ కర్త, కర్మ, క్రియ అయిన జగన్‌రెడ్డి... తామే తోలుకొచ్చిన వాళ్లను చూసి నిజంగానే మురిసిపోవడం! 'సీఎం సీఎం' అని చేసే అర్థరహిత నినాదాలకు ఉప్పొంగిపోవడం వింతల్లోకెల్లా వింత. ఎన్నికలు జరిగి ఏడాదిన్నర కూడా కాలేదు. ఇంతలోనే ఎన్నికల్లో ఓడిపోయిన వారికోసం ప్రజలు అల్లాడిపోవడం అసంభవం. ఒకప్పుడు కమ్యూనిస్టులు నిర్వహించిన మహాసభలకు లక్షల సంఖ్యలో కార్యకర్తలు వచ్చేవారు. ఆ ప్రాంతమంతా ఎరుపు రంగు అలముకొనేది. ఆ వాతావరణం చూసిన వారికి కమ్యూనిస్టులు చాలా బలంగా ఉన్నారన్న అభిప్రాయం కలిగేది. నిజమేమిటంటే, కమ్యూనిస్టులు అప్పట్లో ఎక్కడ సభలు పెట్టినా అదే మనుషులు వెళ్లేవారు. అది ప్రజాబలం కాదు, ప్రదర్శన మాత్రమే అని తెలియడానికి ఎంతో కాలం పట్టలేదు. జగన్‌రెడ్డి స్వీయ దర్శకత్వంలో ప్రస్తుతం జరుగుతున్న ఈ జన సమీకరణ అనే డ్రామా కూడా ఇదే కోవలోకి వస్తుంది. అంతిమంగా జగన్‌రెడ్డి తనను తాను వంచించుకుంటున్నారు. అందులో రాజకీయ ఎత్తుగడ ఉంటే ఉండవచ్చు. 'రప్పా రప్పా–గంగమ్మ జాతర' వంటి ప్లకార్డులు ప్రదర్శిస్తూ జనాన్ని భయపెట్టే ఏ నాయకుడైనా అధికారానికి చేరువ కాగలడా? అయినా అదే మార్గాన్ని ఎంచుకున్నారంటే సొంత కేడర్‌లో ఆత్మవిశ్వాసం నింపి ప్రత్యర్థి కేడర్‌లో భయం నింపడమే ఇందులోని ఆంతర్యం కావొచ్చు. 2024 ఎన్నికలకు ముందు అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు వెళ్లినప్పుడు జనం ఇలా వెర్రెక్కినట్టు వ్యవహరించలేదే? చేయాల్సిందేదో పోలింగ్ రోజు చేసి చూపించారు. తాను ఆడుతున్న నాటకాలను ప్రజలు తెలుసుకోలేరని జగన్‌రెడ్డి భావించడం ఆయన చేస్తున్న తప్పు. ఎంపిక చేసుకున్న సందర్భాలలోనే బలప్రదర్శన చేస్తున్నారన్న విషయం ప్రజల్లోకి వెళ్లిపోయింది. ప్రజాప్రతినిధుల కేసుల విచారణలో జరుగుతున్న అంతులేని జాప్యం వల్లనే కాదా జగన్‌రెడ్డి వంటివారు ఇలాంటి ఆటలు ఆడుతున్నారు. మిగతా విషయాలలో వలె ప్రజాప్రతినిధులపై దాఖలైన కేసులు, ముఖ్యంగా ఆర్థిక నేరాలతో సంబంధం ఉన్న వారిపై నిర్దిష్ట కాల పరిమితిలో విచారణ పూర్తి చేయడానికి సర్వోన్నత న్యాయస్థానం చర్యలు తీసుకుంటే ఈ దేశానికి ఎంతో మేలు చేసినట్టవుతుంది. జగన్‌రెడ్డి వంటి వారి కేసుల విచారణకైనా ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయడంలో సుప్రీంకోర్టు చొరవ తీసుకుంటుందని ఆశిద్దాం! లేని పక్షంలో ఎవరి మీద ఎవరికీ నమ్మకం ఉండదు. వ్యవస్థలపై ప్రజలలో నమ్మకాన్ని పాదుగొల్పాల్సిన బాధ్యత ప్రధానంగా న్యాయ వ్యవస్థపైనే ఉంటుందని నమ్ముదాం! ఆశిద్దాం!

'క్రీమీలేయర్'కు రిజర్వేషన్లా!?

సంపన్న శ్రేణి (క్రీమీలేయర్) విధానం ఎస్సీలలో ప్రవేశపెట్టాలా, వద్దా? అనే చర్చ చాలాకాలంగా ఉంది. విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ల ద్వారా అత్యధికంగా లబ్ధిపొందిన ఎస్సీలు దీనికి వ్యతిరేకంగా మాట్లాడతారు. ఎస్సీ వర్గీకరణ అనుకూల ఎస్సీ మేధావులు కూడా ఈ సంపన్నశ్రేణి విధానం దగ్గరికి వచ్చేసరికి, ప్రగతి నిరోధకంగా వ్యవహరించడం ఆశ్చర్యకరం.

వీరి వాదనలు ఇలా ఉంటాయి. (1) ఆధిపత్య కులాల వారి సంపదలకు ఏ విధమైన పరిమితులూ విధించనప్పుడు, తమకు మాత్రం ఈ సంపన్న శ్రేణి విధానం వర్తింపజేయాలని కోర్టులు, ప్రభుత్వాలు ఆలోచిస్తూ వుండటం అన్యాయం (2) ఎస్సీల సమస్య ఆర్థిక సమస్య కాదు, సామాజిక సమస్య, కొందరు ఆర్థికంగా బాగుపడినప్పటికీ, కులపరంగా వేదనకు గురయ్యే పరిస్థితులే ఉన్నాయి (3) కంప్యూటరైజేషన్, మెకనైజేషన్, కృత్రిమ మేధ, ప్రైవేటైజేషన్ వలన ప్రభుత్వ అవకాశాలు తగ్గిపోతున్నాయి. ఈ వర్గాల్లో అభివృద్ధి చెందిన వారు సైతం ఇప్పటికీ ఆధిపత్య కులాల సంపన్నులతో పోటీపడలేకపోతున్నారు. పోటీపడాలంటే, రిజర్వేషన్ల ద్వారా లబ్ధిపొందినవారే మళ్లీ మళ్లీ అవకాశాలు అందుకుంటూ ఇంకా బలపడాలి కనుక 'సంపన్నశ్రేణి' సరికాదు.

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ నవంబర్ పదహారో తేదీన, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో 'భారతదేశం–డెబ్బై అయిదేళ్ల సజీవ భారత రాజ్యాంగం' అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో ఉపన్యసిస్తూ 'రిజర్వేషన్ల దగ్గరికి వచ్చినపుడు ఒక ఐఏఎస్ అధికారి సంతతిని, ఒక పేద వ్యవసాయ కూలీ సంతతిని సమానంగా చూడరాదు' అన్నారు. ఇది వాస్తవం.

మండల్ జడ్జిమెంట్‌గా ప్రసిద్ధికెక్కిన ఇందిరా సహాని కేసులో 1992 నవంబర్ పదహారున సుప్రీంకోర్టు విస్తృత రాజ్యాంగ ధర్మాసనం తుది తీర్పునిచ్చింది. అందులో వెనుకబడిన తరగతులలోని సంపన్నశ్రేణికి రిజర్వేషన్లు ఇవ్వవద్దని స్పష్టం చేసింది. ఈ తీర్పు వచ్చిన ముప్పై రెండేళ్ల తర్వాత, ఎస్సీ, ఎస్టీల ఉపవర్గీకరణ కేసుగా ప్రముఖమైన దావీందర్ సింగ్ కేసులో 2024 ఆగస్టు ఒకటో తేదీన ఏడుగురు న్యాయమూర్తుల విస్తృత రాజ్యాంగ ధర్మాసనం వెలువరించిన తీర్పులో, వెనుకబడిన తరగతులలో మాదిరిగా ఎస్సీలలోనూ సంపన్న శ్రేణి విధానం అమలు చేస్తే బాగుంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు రాసింది డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ సామాజిక న్యాయ తాత్వికతకు దగ్గరివాడైన జస్టిస్ గవాయ్. శుక్రవారం సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన తన తీర్పును ప్రస్తావిస్తూ, ఈ అంశంపై



మరింత లోతుగా వ్యాఖ్యానించారు.

వెనకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులు, తెగల వారి మధ్యలో రాజ్యం ద్వారా ఈ రిజర్వేషన్ల విధానం సమానత్వం, ఏకరూప అభివృద్ధి సాధించవలసి వుండింది. ఇందుకు బదులుగా, రిజర్వేషన్లు పొందిన కొన్ని కులాలు, కుటుంబాలే మళ్లీ మళ్లీ పొందుతూ, అసమానుల మధ్య అసమానతలను, వెనకబడిన వారి మధ్య మరింత వెనకబడిన పరిస్థితులను సృష్టించాయి. రిజర్వేషన్ల అమలు విధానాల ప్రభావాలను సమీక్ష చెయ్యడంలో ఆయా ప్రభుత్వాలు అనుసరించిన అలక్ష్యం, అలసత్వాలు ఈ ఆంతరిక వ్యత్యాసాల పెరుగుదలకు ఉపకరించాయి.

హోదాలు, జీతభత్యాలతో సహా, అన్ని రకాల సంపద అవకాశాలూ ప్రతి ఒక్కరికీ పంచాలని రాజ్యాంగం నిర్దేశించిన సంగతిని ఈ విద్యావంతులైన సంపన్నశ్రేణి మరువరాదు. సాంకేతిక అంశాలను, సమాజాన్ని గందరగోళంలోకి నెట్టే తప్పుడు వాదనలను, భయాలను, స్వార్థపూరిత దుష్ప్రచారాలను కొనసాగించవద్దు. ప్రతి కులానికీ, జాతికీ, తెగకూ రిజర్వేషన్లలో పంపిణీ న్యాయం జరగటానికి వీలుగా, ఉపవర్గీకరణ చేసి, హేతుబద్ధీకరించాలని నలభైఏళ్లపాటు దండోరా ఉద్యమం జరిగింది. వర్గీకరణ వ్యతిరేకవాదులు ఆటంకాలు కల్పించి, చివరకు ఓడిపోయారు. ఇలా జరక్కుండా, అత్యంత వెనకబడిన అణగారిన కుటుంబాలకు, సమూహాలకు ప్రాధాన్యతలతో కూడిన ప్రాతినిధ్య న్యాయం కల్పించడానికి ఇప్పుడు సంపన్న శ్రేణిలో చేరినవారు ప్రగతిశీల దృక్పథంతో క్రీమీలేయర్ అమలును స్వాగతించాలి.

ఒకప్పుడు ఎస్సీ వాడల్లో అన్నీ పూరిళ్ళే ఉండేవి. గత అరవై ఏళ్లలో చదువు, ఉద్యోగాల రిజర్వేషన్లు అనుభవించిన ఒక ధనిక తరగతి ఎస్సీల్లో, ఎస్టీల్లో అదీ కొన్ని కులాల్లో, తెగల్లో, కుటుంబాల్లో ఎదిగింది. పెంకుటిళ్లు, భవంతులు, ప్రహరీ గోడలు కట్టుకుని భద్రజీవితాలకు ఇది అలవాటుపడింది. ఇలా అభివృద్ధి చెందిన తరగతి, వారి కమ్యూనిటీలకు ఎటువంటి బాధ్యతాయుత పరిహారాలనూ తిరిగి ఇవ్వలేదు. పైగా పరిమిత కులాలలోని, అవకాశాలు పొందిన కుటుంబాలలోని వారే, మళ్లీ మళ్లీ రిజర్వేషన్లను పొంది, సంతోషపడటానికి అలవాటుపడ్డారు. తమ కమ్యూనిటీలలో తమకంటే బలహీనమైనవారు ముందు అవకాశాలు పొందగలిగేలా రిజర్వేషన్ల విధానం నుంచి ఈ సంపన్నశ్రేణి వైదొలగి (సోషల్ కేటగిరీ నుంచి కాదు), అభివృద్ధి చెందిన ఆధిపత్య సమూహాలతో పోటీపడాల్సిన సమయం ఆసన్నమైంది.

▪ కృపాకర్ మాదిగ

శ్రీవారాహి అమ్మవారి దేవాలయం నిర్మించడం అభినందనీయం
● కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

6 భక్తులు మెచ్చేలా వైకుంఠపురం ఆలయాన్ని తీర్చిదిద్దుతాం
● మంత్రి నాదెండ్ల మనోహర్

నిస్సహాయకులుగా

ప్రభుత్వ వైద్యశాలల్లో రోగి సహాయకులకు తప్పని బాధలు



గుంటూరు : గవర్నమెంట్ హాస్పటల్‌లో నేలపైనే నిద్రిస్తున్న రోగి సహాయకులు

● కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్న వైనం ● రాత్రిళ్లు పరిస్థితి మరింత దయనీయం ● ఆసుపత్రుల్లో ఎక్కడా కనిపించని వెయిటింగ్ హాల్స్ ● నేలపైనే భోజనం, వార్డులో రోగి పక్కన కిందనే పడక ● తిరగని ఫ్యాన్లు, దోమల బెడద.. తప్పని పాట్లు

ఆంధ్రజ్యోతి విజిట్‌లో కళ్లకు కట్టిన సహాయకుల నిస్సహాయత

ఉన్న రోగానికి వైద్యం కోసం వెళ్తే.. కొత్త రోగం వచ్చిందని .. గతంలో సర్కార్ దావఖానాలకు వెళ్లిన రోగులు, వారి వెంట వెళ్లిన సహాయకులు అక్కడి వసతులు చూసి.. చెప్పుకునే వారు. ప్రస్తుతం పరిస్థితులు మారాయి. వైద్యా నికి ప్రభుత్వాలు పెద్ద పీట వేస్తున్నాయి. ఆసుపత్రుల్లో వసతు లకు, వైద్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులూ బాగానే వస్తున్నా యి. వైద్యులు, సిబ్బంది కూడా సరిపడానే ఉంటు న్నారు. దీంతో ప్రభుత్వాసుపత్రులకు వచ్చే పేద, మధ్య తరగతి రోగుల సంఖ్య కూడా పెరిగింది. అయితే వీరి వెంట వచ్చే సహాయ కుల బాధలు మాత్రం ఇక్కడ వర్ణనాతీతంగా ఉన్నాయి. అత్యవసర చికిత్సల సమయంలో రోగులు, ప్రసవానికి వచ్చే గర్భిణుల వెంట బంధువులు, కుటుంబ సభ్యులు వస్తుంటారు. పరిస్థితిని బట్టి.. రోగితో పాటు వార్డుల్లో వారు కూడా కొన్ని రోజులు ఉండాల్సి వస్తుంది. ఈ సమయంలో ఆసుపత్రుల్లో ఎలాంటి వసతులు లేక వారు ఇబ్బందులు పడుతున్నారు. వెయిటింగ్ హాల్స్ ఏ ఆసుపత్రిలోనూ కనిపించడం లేదు. వార్డుల్లో ఇన్‌పేషంట్ వద్ద ఒకరిద్దరిని మాత్రమే సహాయంగా ఆసు పత్రి సిబ్బంది అనుమతిస్తున్నారు. వీరు రాత్రుళ్లు.. అక్కడే ఖాళీగా ఉండే రోగి బెడ్‌పైన, లేదా రోగి బెడ్ కింద నేలపై తమతో తెచ్చుకున్న చాపవేసుకుని పడుకుంటున్నారు. వారు భోజనం చేసేందుకు కనీస ఏర్పాట్లు కూడా లేవు. దీంతో నేలపై కూర్చుని భోజనం చేస్తున్నారు. కొన్ని ఆసుపత్రుల వరండాల్లో కనీసం ఫ్యాన్లు కూడా లేక దోమలతో కుట్టించుకుంటూ.. తమ వారి కోసం భరిస్తూ వేచి ఉంటున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని జీజీహెచ్, ఏరియా వైద్యశాలలు, వంద పడకల ఆసుపత్రులను ఆంధ్రజ్యోతి పరిశీలించినప్పుడు.. రోగుల సహాయకుల నిస్సహా యత స్పష్టంగా కనిపించింది. తమ వాళ్ల వైద్యం కోసం వచ్చి.. తా ము రోగాల బారిన పడేలా ఉన్నామని కొందరు చెబుతు న్నారు. ప్రభుత్వం స్పందించి హాస్పటల్స్‌లో వేచి ఉండేందుకు కనీస వసతులు కల్పించాలని వారు కోరుతున్నారు.

- గుంటూరు, ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్



గుంటూరు : గవర్నమెంట్ హాస్పటల్‌లో నేలపైనే నిద్రిస్తున్న రోగి సహాయకులు



నరసరావుపేట ఏరియా వైద్యశాలలో చలికి సర్దుకు పోతున్న రోగి, బంధువు

6





గుంటూరు : గవర్నమెంట్ హాస్పటల్‌లో నేలపైనే నిద్రిస్తున్న రోగి సహాయకులు



గుంటూరు : ప్రభుత్వ వైద్యశాలలో బయట వేచిఉన్న రోగుల బంధువులు

ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు

● ఐదుగురు అరెస్టు ● రూ.6.30లక్షల నగదు.. 5 లాప్‌టాప్‌లు, 32 చరవాణిలు సీజ్



వివరాలు వెల్లడిస్తున్న నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ

మంగళగిరి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): చినకాకాని ప్రాంతంలో ఎన్నారై ఆసుపత్రి వెనుక ఎస్‌వీఎన్ రెసిడెన్సీ అపార్టుమెంట్‌లోని ఒక ఫ్లాట్‌లో క్రికెట్ ఆన్‌లైన్ బెట్టింగ్ జరుగుతుందని గుర్తించిన పోలీసులు దాడులు నిర్వహించారు. శనివారం మంగళగిరి గ్రామీణ సర్కిల్ ఆఫీస్‌లో నిర్వహిం చిన విలేకరుల సమావేశంలో నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ వివ రాలు వెల్లడించారు. ఎస్‌ఐ చిరుమామిళ్ల వెంకట్‌కు అందిన విశ్వసనీయ స మాచారం ప్రకారం, కొక్కిలిగడ్డ ఏసన్నను అదుపులోకి తీసుకోగా బాలు, ప్రవీ ణ్, సూర్య పారిపోవడంతో వారిని శుక్రవారం ఎన్నారై జంక్షన్ వద్ద అరెస్టు చేసినట్టు తెలిపారు. నిందితుల నుండి రూ.6.30లక్షల నగదు, ఐదు లాప్‌టా ప్‌లు, 32 మొబైల్ ఫోన్లు, 22 బ్యాంక్ పాస్‌బుక్‌లు, 11 చెక్కు బుక్‌లు, 30 ఏటీఎం కార్డులతోపాటు పలు ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్న ట్టు డీఎస్పీ తెలిపారు. ప్రధాన నిందితుడు మనోహర్ ఆన్‌లైన్ గేమింగ్‌కు అలవాటు కావడంతో టెలిగ్రామ్ ద్వారా అందిన లింకును నమ్మి అక్రమ బె ట్టింగ్ కార్యకలాపాలు ప్రారంభించినట్టు విచారణలో తేలిందన్నారు. ఇందు కోసం తెలియని వ్యక్తుల ఆధార్‌కార్డులపై సిమ్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు తెరిచి మొత్తం 30 అకౌంట్లు ఓపెన్ చేసినట్టు తెలిపారు. ఈ గుంపు క్రికెట్ మ్యాచ్‌ల్లో బెట్టింగ్ పెడితే పెద్దమొత్తంలో లాభాలు వస్తాయని నమ్మించి కస్టమర్లను మోసం చేసేదని చెప్పారు. మొత్తం ఐదుగురిని అరెస్టు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామీణ సీఐ ఎవి బ్రహ్మం, ఎస్‌ఐ చిరుమామిళ్ల వెంకట్, పాల్గొన్నారు. కేసును ఛేదించడంలో పోలీసు సిబ్బంది అంకమ్మరావు, శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారన్నారని సిబ్బందిని అభినందించారు.

శాసన సభల్లోనూ సీలింగ్ అమలు చేయాలి

● ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త డాక్టర్ పూర్ణచంద్రరావు

గుంటూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యం అనేది కేవలం కొన్ని కులాల చేత.. కొన్ని కులాల కోసమే అయితే అది సరిగా పనిచేయదని అఖిల భారత బీఎస్పీ జాతీయ సమన్వయకర్త, రిటైర్డ్ డీజీపీ డాక్టర్ జె.పూర్ణచంద్ర రావు అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుం టూరు మెడికల్ కళాశాలలోని జింకాన ఆడిటోరియంలో నిర్వహించిన సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేశారు. 'ప్రజాస్వామ్య సమతుల్యత కోసం నిర్మాణాత్మక సంస్కరణలు.. శాసనసభ్యుల పరిమితులు' అనే అంశంపై మాట్లాడారు. చట్టసభలు, సంస్థలు, న్యాయవ్యవస్థలో.. జనాభా వైవిధ్యాన్ని ప్రతిబింబించే న్యాయమైన ప్రాతినిధ్యం అవసరమన్నారు. దేశంలో భూ గరిష్ఠ పరిమితులు(ల్యాండ్ సీలింగ్స్) అమలు చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ.. శాసనసభ్యుల సంఖ్యా పరిమితులు కూడా ల్యాండ్ సీలింగ్స్ లాగే అమలు చేయడం ద్వారా రాజకీయాల్లో నియంతృత్వాన్ని నిరోధించవచ్చన్నారు. చాలా రాష్ట్రాల్లో జనాభాలో కేవలం 3శాతం మాత్రమే ఉన్న కులాలు 25 నుంచి 30 శాతం శాసనసభ స్థానాలు కైవశం చేసుకోవటం, మరోవైపు 40 శాతం, అంతకంటే ఎక్కువ జనాభా ఉన్న వర్గాలకు అతి తక్కువ ప్రాతినిధ్యం ఉండడం ప్రజాస్వామ్య న్యాయాన్ని దెబ్బతీస్తుందన్నారు. తమిళనాడు హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ హరిపరంధామన్, గుంటూరు జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ న్యాయాధికారి సాయి కల్యాణచక్రవర్తి, కర్ణాటక హైకో ర్టు సీనియర్ న్యాయవాది ఎస్.బాలన్, ఐఎల్‌పీఏ జాతీయాధ్యక్షురాలు సుజాత, వామన్ మేశ్రమ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే ఇసుక దోపిడీ

● కొల్లిపరలో అక్రమార్కుల బరితెగింపు
● స్థానికంగా నిర్మాణాలు చూపించి బిల్లులు
● ఒకే బిల్లుపై బయటి పట్టణాలకు తరలింపు

కొల్లిపర, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ప ట్టపగలే ఇసుక దోపిడీ.. అధికారులు అ డ్డుకున్నా.. అధికారం అండచూపి, కొందరు టీడీపీ నాయకులు, మరి కొందరు జనసేన నేతల పేరు చెప్పి మరీ అడ్డగోలుగా ఇసక తవ్వేస్తు న్నారు. కొల్లిపర మండలంలోని కృష్ణా నదీతీర గ్రామాల్లో నిర్మాణాల పేరు చెప్పి బిల్లులు తీసుకుని.. ఇసుక తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఉచిత ఇసుక విధానాన్ని అక్రమార్కులు తమ దం దాకు ఉపయోగించుకుంటున్నారు. మండలంలో ప్రస్తుతం ఇసుక రీ చ్‌లకు అనుమతి లేదు. దుగ్గిరాల మండలం పెదకొండూరు సరిహద్దు నుంచి.. ఇటు బాపట్ల జిల్లా కొల్లూరు మండలం చిలుమూరు సరిహ ద్దు వరకు ఎక్కడ పడితే అక్కడ ఇసుక తవ్వి.. ట్రాక్టర్లలో తరలించే స్తున్నారు. పైగా వారు చెప్పిన ట్రాక్టర్లు మినహా.. నిజంగా సొంతానికి ఇసుక తీసుకెళ్లేందుకు అనుమతించడం లేదు.

నేతల పేరుచెప్పి...

కొల్లిపర మండలంలో అత్తలూరివారిపాలెం మొదలుకుని మున్నం గి, కొల్లిపర, అన్నవరం, బొమ్మువానిపాలెం ఇసుక రీచ్‌లున్నాయి. ఇసుక తవ్వకాలకు.. ఇక్కడ అనుమతులు లేవు. గతంలో మున్నంగి, బొమ్మువానిపాలెం రీచ్‌లకు అనుమతి ఉండేది. ఇసుక నిల్వలు అయి పోవటంతో తవ్వకాలు ఆపేశారు. ఇటీవల కృష్ణా నదిలో వరద నీరు తగ్గడంతో ఇసుక దిబ్బలు బయటపడ్డాయి. దీంతో ఇసుకాసురులంతా ఒకేసారి బరితెగించారు. నదిలో ఇసుక తవ్వేసి, తెనాలి, మంగళగిరి, తాడేపల్లి పట్టణాలకు అటు గుంటూరు, విజయవాడ నగరాలకు కూ డా తరలించి అమ్మేస్తున్నారు. పది రోజులుగా పట్టపగలే ఇసుక తవ్వే యడంతో అధికారులు అడ్డకునే ప్రయత్నాలు కూడా ముమ్మరం చేశా రు. నాలుగు రోజుల్లోనే 15కు పైగా ట్రాక్టర్‌లను సీజ్‌చేశారు. ఇసుక అక్రమ తవ్వకాలకు తెగ బడుతున్న వారిలో ఎక్కువ మంది గత వైసీపీ ప్రభుత్వం లో అడ్డగోలు తవ్వకాలకు తె గించినవారే కావడం విశేషం. వైసీపీ అధికారం కోల్పోడంతో వీరిలో కొందరు టీడీపీ, జనసే న కండువాలు కప్పకున్నారు. నేతలు వారి గత చరిత్ర పరిశీ లించకుండా కూటమి పార్టీల్లో చేర్చుకోవడంతో.. ఇప్పుడు అదే నేతల పేరుచెప్పి దందా యథేచ్ఛగా కొనసాగిస్తున్నారని విమర్శలొస్తున్నాయి. కొల్లిపర, బొమ్మువానిపాలెం రీచ్‌లలో అయితే రాత్రి వేళల్లో తవ్వకాలు ముమ్మరంగా సాగించేస్తు న్నారు.

స్థానికంగా నిర్మాణాలు చూపించి..

మండలంలో ఇసుక రీచ్‌లకు అనుమతి లేదు. నదీతీర గ్రామాల్లోని నిర్మాణాలకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో పంచాయతీ కార్యద ర్శులు, రెవెన్యూ అధికారులకు వాటిని చూపించి ఇసుక అవసరమవు తుందని గుర్తించాక.. బిల్లులు ఇచ్చేలా అనుమతులు సడలించారు. దీ నిని కూడా అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఏ రోజుకారో జు స్థానిక నిర్మాణాల పేరుతో బిల్లులు రాయించుకోవడం.. అవి చూపి రీచ్‌లలో ఇసుక నింపుకుని అమ్ముకోవడం జరుగుతోంది. ఒకే బిల్లుపై రోజులో ఐదు నుంచి ఎనిమిది ట్రిప్పులు ఇసుక తరలించేస్తున్నారు. ట్రాక్టర్ ట్రక్కు ఇసుక రూ. 2వేల నుంచి రూ. 3,500 వరకు పలికితే, ప్రస్తుతం రూ. 5వేల నుంచి రూ. 6 వేల వరకు పలుకుతోంది. అటు రీచ్‌లలోనూ ట్రాక్టర్ లోడింగ్‌కు కూలీలు రూ.400 చొప్పున గతంలో తీసుకుంటే ఇప్పుడు.. రూ. 800 వరకు వసూలు చేస్తున్నారని డ్రైవర్లు చెబుతున్నారు. మున్నంగి, బొమ్మువానిపాలెం రీచ్‌లపై ప్రత్యేక దృష్టి పెడితేకానీ ఈ అక్రమ తవ్వకాలకు అడ్డుపడని పరిస్థితి.



మున్నంగి రీచ్‌లో నీటి ప్రవాహానికి పక్కనే ఇసుక తవ్వేసి, ట్రాక్టర్‌లలో పోస్తున్న కూలీలు

గుంటూరు చానల్ భూసేకరణ పూర్తి చేయాలి

● మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): గుంటూరు ఛానల్ పొడిగింపు ప్రాజెక్టునకు సంబంధించి జిల్లాలో భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆదేశించారు. శనివారం సాయంత్రం ఆయన కలెక్టరేట్‌లో గుంటూరు ఛానల్ విస్తరణ, ఆధునికీకరణ, ఐసీడీఎస్ శాఖ అభివృద్ధి అంశాలపై జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు, గళ్లా మాధవితో కలిసి సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గుంటూరు ఛానల్ విస్తరణ అంశంలో ఏడు గ్రామాలకు చెందిన భూ సేకరణకు సంబంధించిన నష్టపరిహారాన్ని రైతులకు అందజేయడంపై అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశామన్నారు. మిగిలిన నాలుగు గ్రామాలకు సంబంధించిన భూసేకరణ కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించామన్నారు. ఐసీడీఎస్ శాఖకు సంబంధించి జిల్లా లో ఎన్ని అంగన్‌వాడి కేంద్రాలు అద్దె భవనాలలో ఉన్నాయనే వివరా లు సేకరించామన్నారు. ఏయే సెంటర్లలో పౌష్టికా ఆహార సరఫరా మందకొడిగా సాగుతున్నది, పిల్లలు తక్కువగా ఉన్నారనే అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరత్నం, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారిత అధికారి ప్రసూన, ఆర్డీవో శ్రీనివాసరావు, రెవెన్యూ, ఇరిగేషన్, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, చిత్రంలో కలెక్టర్ అన్సారియా, ఎమ్మెల్యే రామాంజనేయులు

త్వరగా సీడ్ యాక్సిస్ రోడ్డు వినియోగంలోకి తేవాలి

● పరిశీలించిన మంత్రి నారాయణ

తాడేపల్లి టౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రాజధాని అమరావతిలో మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేసే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ క్రమంలో రాష్ట్ర పురపాలక



అధికారులతో కలిసి మ్యాపును పరిశీలిస్తున్న పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి నారాయణ

పట్టణాభివృద్ధి శాఖా మంత్రి నారాయణ శనివారం సీతానగరం, ఉండవల్లి ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. సీడ్ యాక్సిస్ రోడ్డు పనుల పురోగతిని పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కొండవీటి వాగు గుంటూరు ఛానల్, బకింగ్ హామ్ కెనాల్‌పై నిర్మిస్తున్న వంతెలను తనిఖీ చేశారు. కొండవీటి వాగు ఎత్తిపోతల పథకం వద్ద చేపట్టిన స్టీల్ బ్రిడ్జి నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గతంలో పెనుమాక, ఉండవల్లిలో లాండ్ పూలింగ్‌కు కొంత భూమి ఇవ్వకపోవడంతో రోడ్డు పనులు నిలిచాయని ప్రస్తుతం రైతులు భూములు ఇవ్వడంతో సీడ్ యాక్సిస్ రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. రాజధానిలో రహదారులను వేగంగా అభివృద్ధి చేసి కనెక్టివిటిని మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

అమరావతిలో ఫుట్‌బాల్ స్టేడియం

● 12 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు

● ముందుకొచ్చిన అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య



ఫుట్‌బాల్ స్టేడియం నమూన

గుంటూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): అమరావతి రాజధానిలో అభివృద్ధి చేయనున్న స్పోర్ట్స్ సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఫుట్‌బాల్ స్టేడియం నిర్మాణం జరగనుంది. అది కూడా అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య ద్వారా. ఈ విషయాన్ని ఇటీవలే విశాఖపట్టణంలో జరిగిన సీఐఐ సదస్సులో ఏఐఎఫ్‌ఎఫ్ అధికారికంగా ప్రకటించింది. మొత్తం 12 ఎకరాల విస్తీర్ణంలో వేల మంది అభిమానులు మ్యాచ్‌లు వీక్షించేందుకు అవసరమైన గ్యాలరీలతో అత్యాధునికంగా ఈ ఫుట్‌బాల్ స్టేడియంని నిర్మించనుంది. మాస్టర్‌ప్లాన్‌లో పొందుపరిచిన నవనగ రాల్లో ఒకటైన స్పోర్ట్స్ సిటీలో ఫుట్‌బాల్ స్టేడియం నిర్మాణం జరగ నుంది. ఏఐఎఫ్‌ఎఫ్ స్వయంగా స్టేడియం నిర్మించనున్న దృష్ట్యా ఇక్కడ అనుబంధంగా స్పోర్ట్స్ హాస్టల్స్ నిర్మాణాలు జరుగుతాయన్నారు.

నిస్సహాయకులుగా

- ప్రభుత్వ వైద్యశాలల్లో రోగి సహాయకులకు తప్పని బాధలు
- కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నవైనం
- రాత్రిళ్లు పరిస్థితి మరింత దయనీయం
- ఆంధ్రజ్యోతి విజిట్‌లో.. సహాయకుల నిస్సహాయత


రేపల్లె ఆసుపత్రిలో రోగులు

రోగి బెడ్డుపైనే నిద్ర

వేమూరు: స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగి సహాయకులు బస చేసేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు లేవు. రోగి పడక పక్కనే.. ఉన్న ఖాళీ బెడ్డుపైనే సహాయకులు పడుకుంటున్నారు. ఖాళీ లేని పక్షంలో నేలపైనే తమతో తెచ్చుకున్న చాప వేసుకుని నిద్రిస్తున్నారు. ప్రభుత్వ పరంగా భోజన వసతి లేని కారణంగా.. హోటల్ లేదా ఇంటి నుంచి ఆహారం తెచ్చుకుంటున్నారు.

చీరాల: స్థానిక పెద్దాసుపత్రిలో 100 పడకలున్నాయి. మరో 50 పడకలతో క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. చీరాల, వేటపాలెం, పర్చూరు, మార్టూరు తదితర మండలాల నుంచి నిత్యం అత్యవసర, సాధారణ చికిత్సల కోసం రోగులు వస్తుంటారు. ప్రతిరోజు 350 నుంచి 500 వరకు ఓపీలు ఉంటాయి. అయితే గర్భిణులు, దీర్ఘకాలిక, ప్రమాదాలకు గురైన

డీఎంహెచ్‌ఓ కార్యాలయంగా..

బాపట్ల: బాపట్ల పట్టణంలోని ఏరియా వైద్యశాలలో రోగుల సహాయకులు ఉండేందుకు షెల్టర్ లేదు. దీంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. పేదకు వచ్చే వడకల ఆసుపత్రిలో.. రోగులతో వచ్చేవారు మాత్రం పడిగాపులు పడాల్సిందే. రాత్రిళ్లు రోగి వద్ద ఒక సహాయకుడిని మాత్రమే ఉంచుతారు. ఎక్కువమంది వస్తే ఆపరేషన్ థియేటర్ ఎదుట వరండాలో, ఓపీ విభాగం దగ్గర నేలపైన, ఆసుపత్రి ఎదురు రోడ్డు పక్కనే ఏర్పాటు చేసిన సి

తప్పని అవస్థలు..

రోగులకు వైద్యం అంతంత మాత్రంగా ఉంది. రోగుల సహాయకులకు ఇబ్బంది వసతి దయనీయంగా ఉంది. రాత్రిళ్లు కాసేపైనా.. పడుకునేందుకు అనువైన స్థలం లేదు. ఫ్యాన్ల సౌకర్యం కూడా లేదు. దీంతో దోమలతో కుట్టించుకుంటూనే వారు వేచి ఉంటున్నారు. అంతేకాకుండా.. ఆంధ్రజ్యోతి విజిట్‌లో హాస్పిటల్ గోడ పక్కన కాలం చెల్లిన మందులు ఇష్టారీతిగా పడేసి ఉండడం కనిపించింది.

మెంట్ బల్లలపైన కూర్చొని ఉండాల్సిందే. గతంలో రోగుల సహాయకుల కోసం ఆసుపత్రి ప్రాంగణంలో వెయిటింగ్ హాల్ నిర్మించారు. బాపట్ల జిల్లా అయిన తర్వాత దానిని డీఎంహెచ్‌వో కార్యాలయంగా మార్చేశారు.

వరండాలో కిందే భోజనం

సత్తెనపల్లి: సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో రోగుల సహాయకుల కోసం ప్రత్యేకంగా వెయిటింగ్ హాల్ లేదు. వారు భోజనం చేసేందుకు కనీసం బల్లలు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో వరండాలోనే భోజనం చేస్తున్నారు. సత్తెనపల్లి, ముప్పాళ్ల, రాజుపాలెం, బెల్లంకొండ, అచ్చంపేట, క్రోసూరు మండలాల నుంచి వైద్యం కోసం నిత్యం రోగులు, వారి సహాయకులు వస్తుంటారు. మెడికల్, సర్జికల్, చిన్న పిల్లలు, గర్భిణుల వార్డుల్లో నిత్యం 80 మందికి తగ్గకుండా ఇన్ పేషెంట్లు ఉంటారు. వీరికి సహాయకులుగా ఒకరిద్దరు వస్తుంటారు. వీరు వేచి ఉండే ప్రదేశాల్లో కనీసం ఫ్యాన్‌లు కూడా లేకపోవడంతో.. ఆస్పత్రి హెడ్ నర్సు బంగారు పాప దాతల సహకారంతో రెండు ఫ్యాన్‌లు కూడా ఏర్పాటు చేయించారు.

పేరుకే పెద్దాస్పత్రి.. నిలువ నీడ కరువు

గుంటూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోనే ప్రఖ్యాతి గాంచిన గుంటూరు సర్వజన ఆస్పత్రి(పెద్దాస్పత్రి)లో రోగుల వెంట వచ్చే సహాయకులకు నిలువ నీడ కరువైంది. జీజీహెచ్‌లో తగిన వసతి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత చలికి గజగజ వణికిపోతున్న చలిలో దోమకాటుకు గురవుతూ.. ఆస్పత్రి ఆవరణలో ఆరుబయట సహాయకులు ఏర్పాటు చేసిన బల్లలపై నడుం వాలుస్తున్నారు. కొందరైతే నడకదారుల్లో కిందనే ఉన్నవున్ని నిద్రకు ఉపక్రమిస్తున్నారు. అయినప్పటికీ వాళ్లపై దయ చూపకుండా సెక్యూరిటీ గార్డులు వేధింపులకు గురిచేస్తున్నారు. జీజీహెచ్‌కు ఒక్క ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచే కాకుండా ప్రకాశం, కృష్ణ జిల్లాల నుంచి కూడా రోగులు చికిత్స కోసం వస్తుంటారు. క్రిటికల్ కేసులను ప్రైవేటు ఆస్పత్రుల్లో చేర్చుకోరు. దాంతో వారికి జీజీహెచ్ తప్ప మరో ప్రత్యామ్నాయం లేదు. దాంతో నిత్యం రాత్రి వేళ వందల సంఖ్యలో రోగుల సహాయకులు ఆస్పత్రికి వస్తున్నారు. వార్డులలో రోగుల వెంట ఒక సహాయకుడిని మించి సిబ్బంది ఉండనీయడం లేదు. ప్రభుత్వం ఒక వైటింగ్ హాల్‌ని జీజీహెచ్‌లో నిర్మించింది. గుంటూరు మాజీ ఎంపీ గల్లా జయదేవ్ జీజీహెచ్‌లో రోగుల సహాయకుల విశ్రాంత భవనం కోసం రూ.2 కోట్ల నిధులు అందజేశారు. కోటి రూపాయలు తన ఎంపీ లాడ్స్ నుంచి నుంచి, మరో రూ.కోటి తన వ్యక్తిగత ట్రస్టు నుంచి అందజేశారు. జీజీహెచ్ ఆవరణలో రెండు అంతస్థులతో రోగి సహాయకుల విశ్రాంతి భవన నిర్మాణం చేపట్టారు. 80 శాతం నిర్మాణ పనుల పూర్తయ్యాయి. ఇటీవల ఆ భవనంలో జిల్లా క్షయ నియంత్రణ కార్యాలయం సిబ్బందికి కేటాయించారు.

పౌరుషంతో పోరాడిన కోళ్లు

- వీరారాధన ఉత్సవాల్లో నాలుగోరోజు కోడిపోరు
- మాచర్ల కోడితో ఎమ్మెల్యే జూలకంటి
- గురజాల కోడితో కొమ్మాలపాటి

కారంపూడి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): పల్నాడు వీరారాధన ఉత్సవాల్లో నాలుగో రోజైన శనివారం కోడి పోరును విజయవంతంగా నిర్వహించారు. తొలుత పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యవారును మేళతాళాలతో ఇంటి నుంచి ఊరేగింపుగా కోడిపోరు ప్రదేశానికి తీసుకొచ్చారు. నాయకురాలు నాగమ్మ వేషంను యాదవ వీరాచార వంతుడు కట్టాడు. బ్రహ్మనాయుడుగా పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యవారు కూర్చున్నారు. మాచర్ల వైపు బ్రహ్మనాయుడు తరుపున మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడి, గురజాల వైపు నాయకురాలు నాగమ్మ తరుపున టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ నిలిచారు. మాచర్ల కోడి చిట్టిమల్లును ఎమ్మెల్యే జూలకంటి అందుకున్నారు. గురజాల కోడి శివంగి డేగను కొమ్మాలపాటి చేతబట్టారు. అనంతరం కోళ్లను పందేనికి ఉసిగొల్పారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఖడ్గం, డాల్‌ను చేతబూనారు. టీడీపీ యువనేత జూలకంటి గౌతమ్‌రెడ్డి, సినీ నటుడు బండ్ల గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

కుట్రపన్ని..అరణ్యవాసానికి పంపి..

ఆనాడు మాచర్ల రాజ్యాన్ని కైవసం చేసుకోవడానికి నాగమ్మ కుట్ర పన్ని కోడి పందేనికి బ్రహ్మనాయుడును ఉసిగొల్పుతుంది. జూద వ్యసనుడైన బ్రహ్మనాయుడు కోడి అందుకు సిద్ధమవుతాడు. తొలి, మలి పందెంలో బ్రహ్మనాయుడు కోడి చిట్టిమల్లు గెలువగా, ముచ్చటగా మూడో పందెం వేద్దామని నాగమ్మ పట్టుబడుతుంది. ఈ పందెంలో ఓడిన వారు 14 ఏళ్లు రాజ్యం వదలి అరణ్యవాసం చేయాలని నిబంధన పెడుతుంది. నాగమ్మ నల్గొండ జిల్లా నుంచి తెప్పించిన శివంగి డేగ పందెంలో చిట్టిమల్లు దాటికి తట్టుకోలేకపోతోంది. అప్పటికే గంగవరం కట్టుబోతుల వారిని పిలిపించిన నాగమ్మ మంత్రాక్షితలు చిట్టుమల్లుపై చల్లమని ఆదేశిస్తోంది. బ్రహ్మనాయుడు చూపు కోడిపై ఉన్నంత వరకు మంత్రాక్షితలు పనిచేయవని కట్టుబోతుల వారు చెబుతారు. ఆయన చూపు మరల్చడానికి నాగమ్మ తన చీరపై కుంకుడు బురుజు పోసుకొని బహిష్టయినట్లు నాటకం ఆడుతుంది. దీక్షా పరుడైన బ్రహ్మనాయుడు బహిష్టయిన వారి మొహం చూడకూడదని మొహం తిప్పుకుంటాడు. కట్టుబోతుల వారు చిట్టిమల్లుపై మంత్రాక్షితలు చల్లుతారు. దీంతో చిట్టిమల్లు నేలకొరిగిపోతుంది. నాగమ్మ కోడి గెలిచినట్లు ప్రకటిస్తారు. అరణ్య వాసానికి వెళ్లాలని నిర్ణయిస్తారు. ఈ పోరు తిలకించడానికి వచ్చిన ప్రజలు ఆసనాలుగా రాళ్లు వేసుకోగా.. అవి ఇప్పటికీ రెంటచింతల మండలం పాలువాయి వద్ద గుట్టలుగా ఉన్నాయి. ఈ గాథను వీరావిద్యావంతులు గానం చేశారు.


కోడి పుంజులతో ఎమ్మెల్యే జూలకంటి, కొమ్మాలపాటి


కోడి పందేల ఉత్సవంలో సినీ నటుడు గణేష్

కొణతాల ఊరేగింపు

వివిధ జిల్లాల నుంచి వచ్చిన వీరాచారవంతుల పూర్వీకుల ఆయుధాలకు గంగధార మడుగులో స్నానమాచరింపజేశారు. వాటిని అలంకరించి చెన్నకేశవ, అంకాళమ్మ ఆలయాల్లో తీర్థం స్వీకరించి గ్రామోత్సవం జరిపారు. బ్రహ్మనాయుడు విగ్రహం వద్ద కత్తి సేవ చేశారు. పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ అయ్యవారుతో కోడిపోరు ఘటనా స్థలానికి వీరాచారవంతులు తమ కొణతములతో వచ్చి నిలబడ్డారు. వీరాచార పీఠం నిర్వాహకుడు బొగ్గరం విజయ్‌కుమార్ అయ్యవారు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, మండల అధ్యక్షుడు గోళ్ల సురేష్ యాదవ్, మాజీ అధ్యక్షుడు చప్పిడి రాము, తండా మస్తాన్‌జాని, జనసేన నియోజకవర్గ కన్వీనర్ బూసా రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.


కోడిపోరును గానం చేస్తున్న వీర విద్యావంతుడు

రెండు పళ్ల విభాగంలో పల్నాడు ఎడ్ల సత్తా

కారంపూడి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): పల్నాటి వీరారాధన ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక నూతన బస్టాండ్ సమీపంలో శనివారం రెండు పళ్ల విభాగంలో ఎడ్ల బండ లాగుడు పోటీలు జరిగాయి. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం కేశానుపల్లికి చెందిన నెల్లూరి రామకోటయ్య ఎడ్లజత 3,330 అడుగులతో ప్రథమస్థానం కైవసం చేసుకుంది. ముప్పాళ్ల మండలం, మాదలకు చెందిన పొన్నబోయిన భరత్ యాదవ్ ఎడ్లజత ద్వితీయ స్థానం, ప్రకాశం జిల్లా కంభం మండలం యర్రబాలేనికి చెందిన వెంకటగిరి హేమలత నాయుడు, బాపట్ల జిల్లా సంతమాగులూరుకు చెందిన తేజశ్రీరెడ్డి సంయుక్త ఎడ్లజత తృతీయ స్థానంలో నిలిచాయి. నరసరావుపేటపేట మండలం దొండపాడుకు చెందిన యర్రం రాజశేఖర్, యశ్వంత్ ఎడ్లజత, అమరావతి మండలం జిడుగుకు చెందిన భూపతి శ్రీనివాసరావు, బెల్లంకొండ మండలం మాచాయపాలేనికి చెందిన గౌరు కార్తికేయ ఎడ్లజత, మాచవరం మండలం మల్లవోలుకు చెందిన ఘంటా రమ్యనాయుడు ఎడ్లజత తర్వాతి స్థానాలు దక్కించుకున్నాయి. కాపు సంఘ నేత సంగినేని బాలకృష్ణ బహుమతులు ప్రదానం చేశారు. సొసైటీ చైర్మన్ నాగారపు రామకృష్ణ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు శేషగిరిరావు, జక్కా నరసింహారావు, అమరయ్య, మాజీ ఎంపీపీ నాగుల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వీవీఐటీయూ విద్యార్థుల కొలువులు


ఉద్యోగాలు పొందిన విద్యార్థులతో వర్సిటీ అధ్యాపకులు

పెదకాకాని, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్సిటీకి చెందిన 131 మంది విద్యార్థులు కియా, ఇన్ఫోసిస్‌లలో ఉద్యోగ నియామకాలు పొందారని వర్సిటీ ప్రో చాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ శనివారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ అకాడమీ (అపేట) ఆధ్వర్యంలో ఇన్ఫోసిస్ సంస్థ నిర్వహించిన మహిళా ఉద్యోగ మేళాలో ఇన్ఫోసిస్ సంస్థకు 69 మంది, నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ (న్యాప్స్)ద్వారా కియా సంస్థకు 62 మంది విద్యార్థులు ఉద్యోగ నియామకాలకు ఎంపికైనట్లు చెప్పారు. మెకానికల్, ఈసీఈ, ఈఈఈ ఇంజనీరింగ్ కోర్ బ్రాంచిలకు చెందిన విద్యార్థులు అత్యధికంగా 64 మంది నియామకాలు సాధించడం సంతోషకరమన్నారు. ఇన్ఫోసిస్‌లో రూ.3.6 లక్షల నుంచి రూ.9.5 లక్షలు, కియాలో శిక్షణా సమయంలో రూ.2.5 లక్షల వార్షిక వేతనం పొందారని తెలిపారు. నియామకాలు పొందిన విద్యార్థులను చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ చాన్సలర్ కొడాలి రాంబాబు, రిజిస్ట్రార్ వై. మల్లికార్జునరెడ్డి. ప్లేస్మెంట్ డైరెక్టర్ ఎ. వెంకటేష్ అభినందించారు.

గింజ మొలకలో కాంతి కీలకపాత్ర

● ఆచార్య సౌరబ్ దత్త

ఏఎన్‌యూ నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): గింజ మొలకలో వెలుతురు కీలక పాత్ర పోషిస్తుందని భోపాల్‌లోని ఐఐఎస్ఈఆర్ ఆచార్యులు సౌరబ్ దత్త పేర్కొన్నారు. ఏఎన్‌యూలో అటవీ, బోటనీ, మైక్రోబయాలజీ విభాగాలు సంయుక్తంగా ఫారెస్ట్ సర్క్యులర్ బయో ఎకానమీ అనే అంశంపై శనివారం ఏర్పాటు చేసిన ఒకరోజు అంతర్జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా ఆచార్య సౌరబ్ దత్త విచ్చేసి, మాట్లాడారు. సీడ్ అభివృద్ధిలో బీబీఎక్స్ ప్రోటీన్ ప్రాముఖ్యత సంతరించుకుందన్నారు. అతిథులు విజయవాడ ఇందిరా గ్రీన్ టెక్ సంస్థ సీఈవో బి.వెంకటేశ్వర్లు, మారా సాంకేతిక వర్సిటీ ఆచార్యులు లీ సేగ్ హువా, ఏపీ ఎస్ఆర్ఎం అధ్యాపకులు డాక్టర్ రంగబాసీయం, సదస్సు కన్వీనర్ ఆచార్య మల్లికార్జున, కార్యదర్శి ఆచార్య ఉమామహేశ్వరరావు ప్రసగించారు.

అనకాపల్లి కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

● సీపీఎస్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు పఠాన్ బాజీ

గుంటూరు సిటీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): అనకాపలిలోని 9వ వార్డు సచివాలయంలో వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రటరీగా పని చేస్తున్న ఎం.నూకరాజు మృతికి కారణం అయిన మునిసిపల్ కమిషనర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పఠాన్ బాజీ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. అనకాపల్లి జోన్ కమిషనర్‌గా పని చేస్తున్న కె.చక్రవర్తి సచివాలయం ఉద్యోగుల పట్ల అత్యంత అమానవీయంగా ప్రవర్తించడం వల్లే నూకరాజు ఒత్తిడికి లోనయ్యి మృతి చెందారని ఆరోపించారు. గతంలో అదే కార్యాలయంలో పని చేస్తున్న మరో శానిటరీ అసిస్టెంట్ కూడా అదే పద్ధతిలో మృతి చెందారని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పందించని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

5న అర్హత పరీక్ష

గుంటూరు(విద్య), నవంబరు 22(ఆంధ్రజ్యోతి): బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణకు డిసెంబరు 5న అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.మయూరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరులోని బీసీ స్టడీ సర్కిల్‌లో పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఉచిత శిక్షణకు ఈ నెల 25లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు గుంటూరు రాజాగారితోటలోని బీసీ స్టడీసర్కిల్(0863- 2358071)లో సంప్రదించాలన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.6.60 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	117, 124, 136
చికెన్ విత్ స్కిన్(కిలో)	222.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	232.00


భక్తులు మెచ్చేలా ఆలయ అభివృద్ధి

● పౌర సరఫరాల శాఖ మంత్రి మనోహర్


తులాభారం పూజ చేస్తున్న మంత్రి

తెనాలి అర్బన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వైకుంఠపురాన్ని భక్తులు మెచ్చేలా తీర్చిదిద్దుతామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. స్థానిక వేంకటేశ్వర స్వామి ఆలయంలో దాతల సహకారం ద్వారా రూ.72 లక్షలతో నిర్మించిన పొంగలి షెడ్లు, కేశ ఖండనశాలను శనివారం ఆయన ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటు చేసిన తులాభారం ప్రారంభించి పూజలు చేశారు. నిర్మాణానికి విరాళాలు అందించిన దాతలను సన్మానించారు. కుమార్ పంప్స్ ఎండీ కొత్త సుబ్రహ్మణ్యం, ఈవో అనుపమ, కౌన్సిలర్ దీవి అనిత, పాలక మండలి సభ్యులు, అర్చకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మార్కెట్ సెంటర్‌లోని సీతారామస్వామి ఆలయంలో దేవదాయ నిధులు రూ.92 లక్షలతో నిర్మించిన శ్రీరామ సదన్‌ను మంత్రి ప్రారంభించారు. ఈవో అమర్‌నాథ్, అర్చకులు పాల్గొన్నారు.

కల్యాణ మండపాన్ని ప్రారంభించిన మంత్రి పెమ్మసాని


మండపం ప్రారంభిస్తున్న మంత్రి

కొల్లిపర, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మండల పరిధిలోని కుంచవరంలో శ్రీవారాహి అమ్మవారి ఆలయ కల్యాణ మండపాన్ని శనివారం ప్రారంభించారు. అమ్మవారి దేవాలయాన్ని నిర్మించిన తన్నీరు శ్రీనివాసరావు దేవాలయం, కల్యాణ మండపం ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి చేస్తామని చెప్పడం సంతోషించతగ్గ విషయమని అభినందించారు. టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వి.హరిబాబు, వంగా సాంబిరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి గ్రామాల పర్యటన: ఎమ్మెల్యే ప్రవీణ్


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్

పెదకూరపాడు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రజల వద్దకు ప్రవీణ్ పేరిట నియోజకవర్గ పరిధిలో గ్రామాల పర్యటనకు సిద్ధమవు తున్నట్టు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. ఈ మేరకు గుంటూరులోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన కరపత్రాలను ఆవిష్కరించి, వివరాలు వెల్లడించారు. క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి వంద రోజులు.. 100 గ్రామాలకు వెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసామని చెప్పారు. ఆదివారం క్రోసూరు మండలం ఎర్రబాలెం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు. అధికారులు, నాయకులు, కార్యకర్తలు సహకరించాలని కోరారు. టీడీపీ నాయకుడు వెన్నా సాంబశివారెడ్డి, అచ్చంపేట, అమరావతి మండలా టీడీపీ అధ్యక్షులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న గజల్ శ్రీనివాస్, రామచంద్ర రాజు, వాసిరెడ్డి విద్యాసాగర్

తెలుగు మహాసభలకు సీఎం చంద్రబాబుకి ఆహ్వానం

గుంటూరు(తూర్పు), నవంబరు 22(ఆంధ్రజ్యోతి): వచ్చే ఏడాది జనవరి 3వ తేదీ నుంచి గుంటూరులో జరిగే ప్రపంచ తెలుగు మహాసభలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ ఆహ్వానం పలికారు. హైదరాబాదులో కార్యక్రమ సమన్వయకర్తలు రామచంద్రరాజు, వాసిరెడ్డి విద్యాసాగర్‌తో కలిసి ముఖ్యమంత్రికి ఆహ్వాన పత్రికను అందజేశారు. జనవరి 3న 10 గంటలకు నిర్వహించే ప్రారంభోత్సవ సభకు సతీ సమేతంగా హాజరవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, మాతృ భాషా వికాసం కొరకు ప్రజలందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించినట్టు డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు.

యువతకు చట్టాలపై ప్రాథమిక అవగాహన అవసరం

● లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ సాయి కళ్యాణ్ చక్రవర్తి

గుంటూరు(విద్య), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సాంకేతిక విద్య, ఇతర వృత్తి విద్యాకోర్సులు అభ్యసించే యువతకు చట్టాలపై ప్రాథమిక అవగాహన అవసరమని లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ సాయి కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. నవభారత దివాస్ సందర్భంగా వడ్లమూడి విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన రాజ్యాంగంపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బి.సాయి కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికుల హక్కులు, డ్రగ్ దుర్వినియోగ నివారణ, మోటార్ వాహనాల చట్టం, యాంటీ ర్యాగింగ్ వంటి అంశాలపై న్యాయపరమైన అవగాహన ఉండాలని సూచించారు. మరో ముఖ్య అతిథిగా హాజరైన గుంటూరు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ కమ్ సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) సయ్యద్ జియావుద్దీన్ మాట్లాడుతూ జనసామాన్యానికి ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ క్లినిక్, మహిళల పిల్లల రక్షణ పథకాలపై సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వై.గోపాలకృష్ణ, గుంటూరు కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ గాయత్రి పాల్గొని ప్రసంగించారు.



కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేస్తున్న సాయికళ్యాణచక్రవర్తి తదితరులు

టౌన్ ప్లానింగ్ అధికారులకు షోకాజ్ నోటీసులు

● కమిషనర్ పులి శ్రీనివాసులు



భవన నిర్మాణ కొలతలను పరిశీలిస్తున్న కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరుకార్పొరేషన్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : నగరపాలక సంస్థ పరిధిలో నిర్దేశిత అనుమతి మేరకే నిర్మాణాలు జరగాలని, రాజేంద్ర నగర్ లో సెట్ బ్యాక్ డీవియేషన్ ఉన్న భవనానికి మార్ట్‌గేజ్ విడుదలకి సిఫార్స్ చేసిన టీపీబీవో, ఏసీపీ, డీసీపీ, సీపీలకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నామని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం కమిషనర్ రాజేంద్ర నగర్, ఉద్యోగ నగర్, సాయిబాబా రోడ్ శాంతి నగర్, పొత్తూరు తదితర ప్రాంతాల్లో పర్యటించి, ఓసి, మార్ట్ గేజ్ ల కోసం దరఖాస్తులను, అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ రాజేంద్రనగర్‌లోని ఓ బహుళ అంతస్తు భవనానికి మార్ట్‌గేజ్ విడుదల కోసం తమకు సిఫార్స్ చేసేప్పుడు క్షేత్ర స్థాయిలోని సెట్ బ్యాక్, ప్లాన్ మేరకు నిర్మాణం వంటి కీలక అంశాలు పరిగణలోకి తీసుకోకుండా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేసి, సంబంధిత అధికారులందరికీ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. పర్యటనలో డీఈఈ రమేష్ బాబు, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణలో ఫార్మసీ నిపుణులదే కీలక భూమిక

● హిందూ ఫార్మసీ చైర్మన్ జూపూడి రంగరాజు

గుంటూరు(విద్య), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఆరోగ్య సంరక్షణలో ఫార్మసీ నిపుణులదే కీలక భూమిక అని హిందూ ఫార్మసీ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అన్నారు. స్థానిక అమరావతి రోడ్డులో గల హిందూ ఫార్మసీ కళాశాలలో 64వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టీకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఫార్మసీ నిపుణులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు, ప్రిన్సిపల్ డాక్టర్ నాగభూషణం, శ్రేష్ఠ హాస్పిటల్ కార్పొరేట్ హెడ్ ఫార్మసీ విభాగాధిపతి బత్తుల ప్రణీత్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మా డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.



ర్యాలీ ప్రారంభిస్తున్న జూపూడి రంగరాజు తదితరులు

యువత వాక్సినేషన్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలి

గుంటూరు(విద్య), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): వ్యాధుల్ని నిర్మూలించడంలో వ్యాక్సినేషన్‌పై యువత ప్రజల్లో అవగాహన కల్పించాలని చేబ్రోలు హనుమయ్య ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపల్ డాక్టర్ సూర్యదేవర విద్యాధర అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం రూరల్ మండలం దాసరిపాలెంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అధికారి డాక్టర్ జె.సుబ్బారావు ఆధ్వర్యంలో దత్తత తీసుకున్న గ్రామమైన దాసరిపాలెంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

దుకాణాలపై అధికారుల దాడులు

గుంటూరు(తూర్పు), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): నగరంలో పలు ప్రాంతాల్లో దుకాణాలపై లీగల్ మెట్రాలజీ అధికారులు దాడులు నిర్వహించారు. మొత్తం 32 దుకాణాల్లో కాటాలకు ముద్రలు లేవని గుర్తించి, కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు. తనిఖీలో జాయింట్ కంట్రోలర్ మాధురి, డిప్యూటీ కంట్రోలర్లు హరిప్రసాద్, విజయ్, తనిఖీ అధికారులు సునీల్ రావు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

● తూర్పు ఎమ్మెల్యే నసీర్



రిజిష్టర్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ సేవలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువ చేసే సచివాలయ వ్యవస్థలో అలసత్వం, నిర్లక్ష్యం ప్రజలకు శాపం కాకూడదని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. నియోజకవర్గంలోని 44, 46, 47 వార్డు సచివాలయాలను శనివారం ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొన్ని సచివాలయాల్లో సిబ్బంది అందుబాటులో లేకపోవడం, రిజిస్టర్ల నిర్వహణలోపాలను గుర్తించారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు లక్ష్యాలకు అనుగుణంగా సచివాలయాల సిబ్బంది పని చేయాలని ఆదేశించారు. గత ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థకు నిర్దిష్ట విధులు లేకుండా చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమాన స్థాయిలో అమలు చేస్తున్నామని చెప్పారు. వీటిని ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకు సచివాలయ సిబ్బంది నిబద్ధత, చిత్తశుద్ధితో వ్యవహరించాలన్నారు. ప్రజలకు అందించే సేవల్లో నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని హెచ్చరించారు.



పోస్టర్లును ఆవిష్కరిస్తున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, సతీష్‌శర్మ తదితరులు

ఉపాధి రంగాభివృద్ధికి కూటమి ప్రభుత్వం మరింత కృషి

● ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

గుంటూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్‌శర్మ ఆధ్వర్యంలో డిసెంబరు 13న జరిగే మెగా జాబ్ మేళా పోస్టర్‌ను శనివారం ఎంపీ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఎంపీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక కార్పొరేట్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయని గుర్తుచేశారు. మెగా జాబ్ మేళాలో బ్రాహ్మణ యువతతో పాటు ఇతర నిరుద్యోగ యువత కూడా హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జాబ్ మేళా కమిటీ సభ్యులు కొప్పర్తి సీతారమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాటేటి నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాచిరాజు మురళీ కృష్ణ, జిల్లా కోశాధికారి కుందేటి సుబ్రహ్మణ్యం, మునిపల్లి చైతన్య తదితరులున్నారు.

ఓబీసీ రిజర్వేషన్‌ల సాధనకు ఛలో ఢిల్లీ

గుంటూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాల స్థానిక సంస్థల ఎన్నికలలో, చట్ట సభలలో ఓబీసీలకు జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ డిసెంబరు 8, 9వ తేదీల్లో ఛలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిస్తున్నట్లు అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ తెలిపారు. ఇందులో భాగంగా శనివారం నల్లచెరువులో జరిగిన జిల్లా ఓబీసీ మహిళా సంఘం విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓబీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు బిల్లు, ఆయా రాష్ట్రాల్లో బీసీ జనాభా లెక్కల ఆధారంగా స్థానిక సంస్థల రిజర్వేషన్‌ల బిల్లులను శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో కేంద్రం ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ఓబీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలుగా మన్నెం అంకమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా బెల్లంకొండ రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ కుందుర్తి లక్ష్మి, జిల్లా సంయుక్త కార్యదర్శులుగా దోనేపూడి సామ్రాజ్యం, కళ్యాణి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శిరీష, షేక్ మస్తాన్‌బీ, డి అనూష, ఎన్ ప్రమీలకు నియామక పత్రాలను వరప్రసాద్ యాదవ్ అందజేశారు. ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి ఈపనగండ్ల శ్రీనివాస్, సంఘం జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి పద్మజ, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుజాన్‌సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్ గౌడ్ తదితరులున్నారు.

పీపీపీపై ముఖ్యమంత్రి వాదన సహేతుకం కాదు

● ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఆలా

గుంటూరు కార్పొరేషన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు వైద్య ఆరోగ్య రంగాల సమీక్షలో భాగంగా పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలల ఏర్పాటు ద్వారా 70 శాతం పేదలకు వైద్యం అందుబాటులో ఉంటుందని పేర్కొనడంపై ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గుంటూరులో శనివారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రకటించినట్టు ప్రభుత్వ నియంత్రణలో కొనసాగనున్న పీపీపీ వైద్య కళాశాలల్లో ఉద్యోగ నియామకాలు ప్రభుత్వం చేపడుతుందా లేక ప్రైవేట్ యాజమాన్యమే చేపడుతుందా? అదేవిధంగా ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు అమలు అమలవుతాయా, లేదా? అనే విషయాలను ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ప్రైవేట్, కార్పొరేట్ వైద్య సంస్థలకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కట్టబెట్టి రాజకీయ, ఆర్థిక లబ్ధి పొందాలని ప్రయత్నించడం తగదన్నారు. దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకుడు కొరివి వినయ్ కుమార్ ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి స్వయంగా పీపీపీ విధానంలో ప్రభుత్వమే 50 ఎకరాల స్థలం కేటాయించి, అన్ని సదుపాయాలు కల్పిస్తామని చెబుతుండగా కేవలం 50 శాతం సీట్లు మాత్రమే కన్వీనర్ కోటా కింద తీసుకోవడం ఎవరికి మేలు చేస్తుందో తెలపాలన్నారు.

పని ప్రదేశంలో ఉద్యోగినుల భద్రత కమిటీ ఉండాలి

గుంటూరు సిటీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : పని ప్రదేశంలో ఉద్యోగినుల భద్రత కమిటీ ఉండాలని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి పీపీజీ ప్రసూన అన్నారు. 'పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, పరిష్కారం) చట్టం, 2013' పై అవగాహన కార్యక్రమం జిల్లా పరిశ్రమల శాఖలో శనివారం నిర్వహించారు. డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలలో చట్ట ప్రకారం మహిళా ఉద్యోగినులకు భద్రతతో పాటు పని ప్రదేశంలో మంచి వాతావరణం ఉండేలా చూడవలసిన బాధ్యత ఆ సంస్థ బాధ్యత అన్నారు. తెనాలి తహసీల్దార్ డాక్టర్ శారద, వన్ స్టాప్ సెంటర్ న్యాయవాద ఏ.విజయలక్ష్మి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రైవేటు రంగ పరిశ్రమల, కర్మాగారాలు ప్రతినిధులు హాజరయ్యారు.



మాట్లాడుతున్న స్త్రీ,శిశు సంక్షేమ, సాధికారత అధికారి ప్రసూన, చిత్రంలో డీఆర్‌డీఏ పీడీ విజయలక్ష్మి తదితరులు

దేశ సమైక్యతను రక్షించడమే ప్రగతి భారతమ్ ట్రస్ట్ లక్ష్యం

గుంటూరు(తూర్పు), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): దేశ సమగ్రత, సమైక్యతను రక్షించడమే ప్రగతి భారతమ్ ట్రస్ట్ లక్ష్యమని ట్రస్ట్ చైర్మన్ తమనంపూడి రామకృష్ణారెడ్డి అన్నారు. స్థానిక బ్రాడీపేట, మాస్టర్ మైండ్స్ సమావేశ మందిరంలో ట్రస్ట్ రాష్ట్ర మూడవ వార్షిక సమావేశం నిర్వహించారు. ట్రస్ట్ సహాయ కార్యదర్శి కొత్తూరు వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన సభలో ట్రస్ట్ కార్యచరణపై చర్చించారు. వందేమాతరం, యోగి వేమన పద్యాలపై పాఠశాలలో పోటీలు నిర్వహించాలని, శిథిలమైన ప్రముఖ దేవాలయంను సందర్శించి, గ్రామ ప్రజలను సమైక్య పరచాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ట్రస్ట్ ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్, పరాంకుశం శ్రీనివాసరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన భవన సముదాయానికి రూ.6 లక్షల విరాళం

గుంటూరు(తూర్పు), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : స్థానిక జేకేసీ కళాశాల రోడ్డులోని కమ్మ జన సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న వసతి భవన సముదాయంలో ఒక గదికి అయ్యే ఖర్చు రూ.6 లక్షలను నగరానికి చెందిన ప్రముఖ ఆడిటర్ కొమ్మినేని రంజిత్ కుమార్, ఆయన కోడళ్లు శ్యామలదేవి, త్రివేణీలు ప్రకటించారు. స్థానిక బృందావన్‌గార్డెన్స్, బాలికల వసతి గృహంలో కమ్మజనసేవ సమితి గౌరవ సలహాదారు, కార్యదర్శులు వంకాయలపాటి బలరామకృష్ణయ్య, కన్నెగంటి బుచ్చయ్య చౌదరికి ఈ చెక్కును అందజేశారు. సమితి ఉపాధ్యక్షుడు చుక్కపల్లి రమేష్ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి అందిస్తున్న సహాయ, సహకారాలతో భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. అనంతరం దాతలను సమితి సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కావూరి రవిచంద్ర, సభ్యులు వడ్లమూడి శివరామకృష్ణయ్య, మర్రిపూడి సీతారామయ్య, కట్టా శివాజీ తదితరులు పాల్గొన్నారు.



బలరామకృష్ణయ్య, బుచ్చయ్య చౌదరికి చెక్కును అందజేస్తున్న రంజిత్, శ్యామల దేవి, త్రివేణీ

నేడు శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవం

గుంటూరు(తూర్పు), నవంబరు 22(ఆంధ్రజ్యోతి): భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాన్ని రాష్ట్ర స్థాయి పండుగగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో కలెక్టరేట్‌లో శ్రీ సత్యసాయి సేవా సమితి సౌజన్యంతో ఆదివారం ఉదయం 11 గంటలకు వేడుకలను నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఒక ప్రకటనలో తెలిపారు. మండల, గ్రామస్థాయిలో సంబంధిత ప్రత్యేక అధికారులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా అధికారులు, సిబ్బంది అందరూ పాల్గొని ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

బీజేపీలో భారీ చేరికలు

గుంటూరు(తూర్పు), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): స్థానిక తూర్పు నియోజకవర్గ పరిధిలోని సంజీవయ్య నగర్‌కు చెందిన దళిత నాయకుడు పత్రా రామయ్య, ఆయన అనుచరులు పెద్ద ఎత్తున బీజేపీలోకి చేరారు. జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ వారికి కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. తిరుపతిరావు మాట్లాడుతూ దళిత వర్గాలకు, ముఖ్యంగా మాదిగలకు బీజేపీ పెద్దపీట వేస్తుందని అన్నారు. బీజేపీ నాయకులు కుమార్ గౌడ్, అబ్రహం, పురుషోత్తం, దుర్గాప్రసాదు, రాజశేఖర్, రాజేష్ నాయుడు పాల్గొన్నారు.

ప్రతి సోమవారం ఉచిత కంటి వైద్య పరీక్షలు

గుంటూరు మెడికల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని శంకరన్ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక దగ్గరకు వచ్చే అర్జీదారులకు సుదర్శిని కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మొబైల్ క్లినిక్ ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు, కంటి శస్త్రచికిత్సలు నిర్వహిస్తారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కే.విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

డిసెంబరు 28న లక్ష హనుమాన్ చాలీసా పారాయణం

గుంటూరు(తూర్పు), నవంబరు 22(ఆంధ్రజ్యోతి): స్థానిక పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్ ప్రాంగణంలో డిసెంబరు 28న లక్ష హనుమాన్ చాలీసా ఏకాసన పారాయణం జరుగుతుందని తెలుగు రాష్ట్రాల విద్యా వ్యవహారాల సమన్వయ కర్త డాక్టర్ జూపిటర్ ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. పూజలలో పాల్గొనే వారికి ఉచితంగా పూజా సామగ్రిని అందజేస్తామని చెప్పారు. ఆసక్తి కల్గిన వారు 'డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జైహనుమాన్.కో.ఇన్' అనే వెబ్‌సైట్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. వెబ్ సైట్ ఆదివారం నుంచి అందుబాటులోకి ఉంచుతామన్నారు. వివరాలకు 82977 11666 నెంబర్లో సంప్రదించాలని సూచించారు.

శ్రీరామనామ క్షేత్రంలో భగవద్గీత పోటీలు

గుంటూరు(తూర్పు), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంపత్ నగర్‌లోని శ్రీ రామనామ క్షేత్రంలో 30వ తేదీన చిన్నారులకు భగవద్గీత, దాశరధి శతకం, హనుమాన్ చాలీసా, భక్తి పాటలు, చిత్రలేఖనంలో పోటీలు నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్టీలు రాగం వెంకట లీలాసుందరి, మస్తానరావు ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబరు 8న జరిగే శ్రీ రామకోటి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఆసక్తి కలిగిన వారు 98857 90942 అనే నెంబర్లో సంప్రదించాలని సూచించారు.

గంజాయి విక్రేతలు నలుగురి అరెస్టు

గుంటూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తున్న నలుగురిని లాలాపేట పోలీసులు అరెస్టు చేశారు. లాలాపేట నూర్ మసీదు ప్రాంతానికి చెందిన షేక్ ఖాజామీయా, పేరేచర్లలోని ఎల్ఎంఎస్ కాలనీకి చెందిన షేక్ మస్తాన్, స్తంభాలగరువు మూడో లైనుకు చెందిన షేక్ మహబూబ్ సుభాని, తెనాలిలోని కఠెవరం రోడ్డులో గల బాలాజీ రావు పేటకు చెందిన గన్నవరపు తేజ అనే నలుగురు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి 1.8 కిలోల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్ తెలిపారు. శనివారం లాలాపేట పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్, లాలాపేట సీఐ శివప్రసాద్ వివరాలు వెల్లడించారు. షేక్ ఖాజా మీయా ఒడిశా నుంచి కిలోలకొద్ది గంజాయి కొనుగోలు చేసి రైలు లో గుంటూరుకు తీసుకొచ్చాడు. గుంటూరుతో పాటు పేరేచర్ల, పెదకాకాని తదితర ప్రాంతాల్లో గంజాయి అలవాటు ఉన్నవారికి 20 గ్రాములు ప్యాకెట్ రూ.500 చొప్పున విక్రయిస్తున్నారు. బీఆర్‌స్టేడియం ఎదురు గల కోడి గుడ్డు సత్రం 10వ నంబర్ షాపులో గంజాయి విక్రయిస్తున్న నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా లాలాపేట సీఐ శివప్రసాద్, ఎస్ఐ అనిల్‌రెడ్డి, కానిస్టేబుళ్లలను డీఎస్పీ అభినందించారు.

హాస్టల్ నుంచి డిగ్రీ విద్యార్థి అదృశ్యం

అరండల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రాడీపేటలో 2/12 లో గల ప్రైవేట్ హాస్టల్ నుంచి డిగ్రీ విద్యార్థి అదృశ్యమయ్యాడు. హాస్టల్‌లో మార్కాపురం మండలం కాటకాని పల్లి గ్రామం చెందిన అంబటి సాయి పవన్ కుమార్ రెడ్డి (17) ఉంటున్నాడు. హాస్టల్‌లో ఉంటూ డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. తన స్వగ్రామం వెళ్ళి ఈ నెల 20న రైలులో గుంటూరు వచ్చి హాస్టల్‌కు వెళ్ళాడు. కొంత సమయం తర్వాత తన బ్యాగు తీసుకుని హాస్టల్ నుంచి బయటకు వెళ్ళాడు. తిరిగి వెనక్కు రాలేదు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అరండల్‌పేట ఎస్ఐ ఏడుకొండలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకల్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి తదితరులు

చిన్నారుల్లో సృజనాత్మక నైపుణ్యాలు పెంపొందించాలి

● పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు(విద్య), నవంబరు 22(ఆంధ్రజ్యోతి): చిన్నారుల్లో ప్రాథమిక స్థాయి నుంచే సృజనాత్మక నైపుణ్యాలు పెంపొందించడానికి కిడ్డీస్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఆక్స్‌ఫర్డ్ ఐఐటి స్మార్ట్‌కిడ్స్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వేడుకల్లో ఆమె మాట్లాడారు. చిన్నారుల్లో ఊహాశక్తి, గ్రహణశక్తి ఎక్కువగా ఉంటాయని వాటిని ప్రోత్సహిస్తే ఉన్నతంగా వారు రాణిస్తారని అన్నారు. చిన్నపిల్లల వైద్యులు సాహితీ చంద్రలపాటి ప్రసంగిస్తూ చిన్నారులకు ప్రాథమిక స్థాయి నుంచే మానవత్వంతోకూడిన కథలు చెబుతూ వారికి విద్యా బోధన అందించాలని సూచించారు. కార్యక్రమంలో దివ్య హాస్పిటల్ వైద్యులు టి.దివ్య, పాఠశాల చైర్మన్ డాక్టర్ ఎస్ ఫ్రాన్సిస్‌రెడ్డి, డైరెక్టర్స్ విజయభాస్కరరెడ్డి, జోసఫ్‌రెడ్డి, జోనల్ ఇన్‌చార్జీ అమీనాబేగం, ప్రిన్సిపల్ పి.సరోజిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

యువత విజ్ఞానం, నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

గుంటూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : యువత చదువుతోపాటు, విజ్ఞానం, నైపుణ్యాలు పెంపొందించుకోవాలని పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. బ్రాడీపేట బండ్లమూడి హనుమాయమ్మ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా యువజనోత్సవాల ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ సమాజంలో స్త్రీ, పురుషులకు సమాన అవకాశాలు ఉన్నాయని, అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నతంగా రాణించాలని సూచించారు. ఇన్‌చార్జి స్టెప్ సీఈవో డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు దీక్ష దక్షతతో అన్ని రంగాల్లోను రాణిస్తున్నారని తెలిపారు. జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి మాట్లాడుతూ యువత లక్ష్యాన్ని నిర్దేశించుకొని వాటిని సాధించే వరకు ప్రణాళిక ప్రకారం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కౌసల్య, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ మద్దినేని సుధాకర్, స్టెప్ మేనేజర్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ విజిలెన్స్ అవేర్‌నెస్ వర్క్‌షాపు ప్రారంభం

గుంటూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎంప్లాయీస్ విజిలెన్స్ అవేర్‌నెస్ వర్క్‌షాప్‌ను ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, నక్కా ఆనంద్‌బాబు ప్రారంభించారు. జిల్లా పరిషత్ మీటింగ్ హాల్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఈ వర్క్‌షాపులో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ మహిళలు చదువుకోవడం, హక్కులు పొందడం, సామాజికంగా, రాజకీయంగా ఎదగడం మహనీయుడు అంబేడ్కర్ రాజ్యాంగం ఇచ్చిన అవకాశమేనని అన్నారు. అంబేడ్కర్ కోరుకున్న సమానత్వం సర్వత్రా కనిపించాలని ఆమె ఆకాంక్షించారు.

పెట్టుబడుల దృష్టి మళ్లించేందుకే జగన్ కుట్ర

● టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ లాల్‌వజీర్

గుంటూరు(తూర్పు), నవంబరు 22(ఆంధ్రజ్యోతి): విశాఖ పెట్టుబడుల దృష్టి మళ్లించేందుకు జగన్ మోహనరెడ్డి నాంపల్లి కోర్టు వద్ద హంగామా చేశాడని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ లాల్‌వజీర్ ఆరోపించారు. స్థానిక అరండల్‌పేట, టీడీపీ జిల్లా కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలను, పెట్టుబడిదారులను భయ బ్రాంతులకు గురిచేయాలనే వైసీపీ నేత అల్లరిమూకను సమీకరించి రప్పా, రప్పా అంటూ వ్యాఖ్యలు చేస్తూ విధ్వంసం సృష్టించాలని ప్రయత్నించారని అన్నారు. రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ బాజీ మాస్టర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పాలనలో పెట్టుబడులు, పరిశ్రమల రాకతో రాష్ట్రం అభివృద్ధి పదంలో దూసుకుపోతోందని అన్నారు. ఈ సమావేశంలో హుస్సేన్, అబ్దుల్ ఖాదర్, షేక్ సుభాని, సయ్యద్ యాసిన్ పాల్గొన్నారు.

224 మంది రైల్వే కార్మికులకు వైద్య పరీక్షలు

గుంటూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : గుంటూరు - నంద్యాల సెక్షన్‌లో వివిధ రైల్వేస్టేషన్లలో విధులు నిర్వహిస్తోన్న 224 మంది రైల్వే కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఔషధాలను పంపిణీ చేశారు. గుంటూరు డీఆర్ఎం సుధేష్ణ సేన్ చొరవతో ఒక ప్రత్యేక రైలుని శనివారం గుంటూరు నుంచి పంపారు. అందులో రైల్వే ఆస్పత్రి డాక్టర్ల బృందం అందుబాటులో ఉండి ప్రతీ స్టేషన్‌లో సిబ్బందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోత్స్న ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ లైబ్రరీ ప్రారంభం

గుంటూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా అరండల్‌పేట 15/1వ లైనులోని అవగాహన సంస్థ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ లైబ్రరీని విద్యావేత్త ఆర్‌వీ సింగరయ్య శనివారం ప్రారంభించారు. సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, న్యాయవాది హరి, పీఎస్ మూర్తి పాల్గొన్నారు.

సండే సెలబ్రిటీ



హిందీ సినిమాలు.. ఓటీటీలపై ఆసక్తి ఉన్నవారికి పరిచయం అవసరం లేని నటుడు మనోజ్ బాజ్‌పేయ్. సినీ రంగంలో విభిన్నమైన నటుడిగా విమర్శకుల ప్రశంసలు అందుకున్న మనోజ్ నటించిన 'ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్ మూడో సీజన్ అమెజాన్ ప్రైమ్‌లో విడుదలయింది. ఈ నేపథ్యంలో ఆయన 'నవ్య'కు ఇచ్చిన ఇంటర్వ్యూ.

ఫ్యామిలీ మ్యాన్ జీవితాల్లో భాగమైపోయింది

'ఫ్యామిలీ మ్యాన్' కొత్త సీజన్‌కు రెస్పాన్స్ ఎలా ఉంది?

చాలా బావుంది. శుక్రవారం విడుదలయిన దగ్గర నుంచి ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన అనూహ్యం. గత మూడు రోజులుగా ఈ వెబ్ సిరీస్ ప్రమోషన్స్‌లో ఉన్నాం. ఇంకా చూడనివారు అనేక ఉంది ఉన్నారు. వారి స్పందన కూడా త్వరలో తెలుస్తుంది.

'ఫ్యామిలీ మ్యాన్ తొలి సీజన్ విడుదలయినప్పుడు- ఆ సిరీస్ అంత హిట్ అవుతుందని అనుకున్నారా?

అనుకోలేదు. అయితే ఇక్కడ ఒక విషయం మీకు చెబుతాను. నేను ఒక సినిమా లేదా వెబ్ సిరీస్‌లలో నటించినప్పుడు అది హిట్ అవుతుందా లేదా అనే విషయాన్ని ఆలోచించను. ఆ పాత్ర నాకు నచ్చిందా లేదా అనే విషయాన్నే పరిగణనలోకి తీసుకుంటా. 'ఫ్యామిలీ మ్యాన్'లో నా పాత్ర నాకు చాలా నచ్చింది. అయితే ఈ సిరీస్ ఇంత విజయం సాధిస్తుందనే విషయం మాకు తెలియదు. చాలా మంది ప్రేక్షకులు- దీనిని ఒక సిరీస్‌గా చూడటంలేదు. వారి జీవితాల్లో ఒక భాగంగా చూస్తున్నారు. వారి జీవితాల్లో జరిగిన సంఘటనలుగా భావిస్తున్నారు. ప్రేక్షకుల నుంచి ఈ తరహా స్పందన రావటం చాలా అరుదు. ఏదో ఒక శక్తి మాకు సాయం చేయకపోతే ఇలాంటి విజయం లభించదు.

ఈ మధ్యనే 'సత్య' సినిమా రీరిలీజ్ కూడా అయింది. వెనక్కి తిరిగి చూస్తే ఎలా అనిపిస్తోంది?

'సత్య' నా నట జీవితాన్ని మలుపు తిప్పిందనటంలో ఎలాంటి సందేహం లేదు. ఇక రాము విషయానికి వస్తే- ఆయన నాకు మార్గదర్శిలాంటివాడు. నాకు వృత్తిజీవితాన్ని ప్రసాదించిన వ్యక్తి. ఒక నటుడిగా నన్ను ఎలా ఉపయోగించుకోవాలో రాముకు తెలిసినంతగా ఇంకెవ్వరికీ తెలియదు. ఇప్పుడు మళ్లీ రాముతో కలిపి ఒక కొత్త సినిమా చేస్తున్నాను. ఇక్కడ ఇంకో విషయాన్ని పంచుకోవాలి. ఒకప్పటికి ఇప్పటికీ రాములో ఒక పరివర్తన వచ్చింది. రాము 2.0 కొత్త మ్యాజిక్ క్రియేట్ చేస్తాడనుకుంటున్నా. బహుశా అలాంటి మ్యాజిక్ మన భారతీయ సినీ రంగంలో జరిగి ఉండదు.

మీరు ఇప్పటిదాకా చేసిన పాత్రల్లో అత్యంత క్లిష్టమైనది ఏది?

ప్రతి పాత్రా కష్టమైనదే! ఎందుకంటే సాధారణమైన పాత్రలు చేయటానికి నేను ఇష్టపడను. నాకు సవాల్ విసిరే పాత్రల్లో నటించినటానికే ప్రాధాన్యత ఇస్తాను. నా నట జీవితం ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి దాకా నేను ఇలాగే ఉన్నా! ఈ క్రమంలో అనేక సవాళ్లు ఎదురవుతూనే ఉంటాయి. వాటిని ఎదుర్కోవటం నాకొక సరదా! అదే నా జీవన విధానం.



మీ స్క్రిప్ట్స్‌ను ఎలా ఎంపిక చేసుకుంటారు?

నిజం చెప్పనా! నేను పెద్దగా ఆలోచించి పాత్రలను ఎంపిక చేసుకోను. నా దగ్గరకు వచ్చిన స్క్రిప్ట్‌లు వింటూ ఉంటా. హఠాత్తుగా ఒక స్క్రిప్ట్ నచ్చుతుంది. అది మిగిలిన వాటికన్నా భిన్నంగా ఉంటుంది. అలాంటి సినిమాలు చేస్తా!

ఒక నటుడిగా మీకు సమాజంలో వస్తున్న మార్పులు ఎలా తెలుస్తూ ఉంటాయి?

నేను విపరీతంగా పుస్తకాలు.. పేపర్లు.. మ్యాగిజైన్లు చదువుతాను. నా చుట్టూ ఉన్న సమాజంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉంటా. అంటే నేను ఏదో పనిగట్టుకొని ఈ పని చేస్తానని కాదు. ఇదంతా నా జీవితంలో ఒక భాగం.

ప్రస్తుతం మన సమాజంలో వస్తున్న మార్పులపై మీ అభిప్రాయం?

ప్రస్తుతం యువతీయువకుల సంఖ్య ఎక్కువగా ఉంది. వారి అభిప్రాయాలు.. అభిరుచులు.. భావోద్వేగాలు ఎప్పటికప్పుడు వేగంగా మారిపోతున్నాయి. ఈ క్రమంలో అనేక సంఘర్షణలు ఏర్పడుతున్నాయి. వాస్తవానికి వీటిని ఒడిసిపట్టుకోవటం చాలా కష్టం. అయితే ఒక నటుడికి వీటన్నింటి గురించి తెలియాల్సిన అవసరం ఉంది. అందువల్ల ఈ మార్పులను జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలి.

మీరు బాలీవుడ్ సినిమాల్లోనే ఎక్కువగా కనిపిస్తారు. ప్రాంతీయ భాషా సినిమాలు ఎందుకు చేయటం లేదు?

గతంలో చేశాను. నాలుగు తెలుగు సినిమాలు.. రెండు తమిళ సినిమాలు చేశాను. అయితే నాకు ఈ భాషలు రావు. భాష తెలియనప్పుడు భావోద్వేగాలు సరిగ్గా పలకవు. అందువల్లే నేను ప్రాంతీయ భాషల్లో ఎక్కువగా నటించటం లేదు. ఇక మీరు 'బాలీవుడ్' అన్నారు. నా ఉద్దేశంలో బాలీవుడ్ వేరు. హిందీ సినిమాలు వేరు. నేను హిందీ సినిమాల్లో నటిస్తాను. కమర్షియల్ సినిమాల్లో తక్కువ నటిస్తాను. అందువల్ల నేను బాలీవుడ్ నటుడిని కూడా కాదు.

ఓటీటీలపై మీ అభిప్రాయమేమిటి? వీటి వల్ల ప్రేక్షకుల్లో మార్పు వచ్చిందా?


గత నాలుగైదు ఏళ్లగా ఓటీటీ ప్రభావం పెరుగుతూ వచ్చింది. ఇప్పుడు సినిమా నిర్మాణంపై కూడా దీని ప్రభావం పడుతోంది. ప్రేక్షకులు కొత్తదనం కోరుకుంటున్నారు. దీనికి తగ్గట్టుగా సినిమాలు తీయాల్సిన బాధ్యత డైరక్టర్లపై పడుతోంది. అంతే కాకుండా- దేనిని ఓటీటీలలో చూడాలి.. దేనిని థియేటర్లలో చూడాలనే విషయంలో ప్రేక్షకులు స్పష్టమైన అంచనాలకు వస్తున్నారు. ఈ కోణం నుంచి చూస్తే- నిర్మాతలకు ఓటీటీలు సవాల్ విసురుతున్నట్లే!

• సీవీఎల్ఎన్ ప్రసాద్

ఈ వారమే విడుదల

ఈ ఆదివారం నుంచి వచ్చే శనివారంలోగా విడుదలవుతున్న సినిమాలు, వెబ్‌సిరీస్‌ల వివరాలు


ఓటీటీ వేదిక	సినిమా/సిరీస్	విడుదల తేదీ
నెట్‌ఫ్లిక్స్		
జింగిల్ బెల్ హైస్ట్	హాలీవుడ్ మూవీ	నవంబర్ 26
స్ట్రేంజర్ థింగ్స్ 5	వెబ్‌సిరీస్	నవంబర్ 26
అమెజాన్ ప్రైమ్		
గుడ్ స్పోర్ట్స్	వెబ్‌సిరీస్	నవంబర్ 25
జియో హాట్‌స్టార్		
బోర్న్ హంగ్రీ	హాలీవుడ్ మూవీ	నవంబర్ 28











పులుగుర్తకు పూర్వ వైభవం


నూలు నుంచి రంగురంగుల వస్త్రాలను తయారుచేసే ఘనత మన చేనేత కార్మికులకే దక్కుతుంది. అలాంటి ఒక కళ- తూర్పుగోదావరి జిల్లాలోని పులుగుర్తలో ఇప్పటికీ పరిఢవిల్లుతోంది. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సమ్మిట్‌లో ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి లోకేష్ పులుగుర్త జాకెట్ వేసుకొని అందరినీ ఆకర్షించారు. ఈ జాకెట్ గురించి ఆయన చేసిన ట్వీట్‌తో పులుగుర్త చేనేతల గురించి ఆసక్తి నెలకొంది.

మన దేశానికి స్వాతంత్ర్యం రాకముందే పులుగుర్త చేనేత సహకార సొసైటీ ఏర్పడింది. అప్పటి నుంచి అనేక ఉత్థానపతనాలు చూసిన ఈ సొసైటీ ఇప్పుడు లాభాల బాటలో పయనిస్తోంది. ప్రస్తుతం ఈ సొసైటీలో 450 కుటుంబాలు భాగస్వాములుగా ఉన్నాయి. పులుగుర్తకు మరొక ప్రత్యేకత కూడా ఉంది. సాధారణంగా ఒక ప్రాంతంలో ఒక రకమైన చేనేతలే ప్రసిద్ధి పొందుతాయి. ఉదాహరణకు ఉప్పాడ, మంగళగిరి, గద్వాల్ లాంటి ప్రాంతాలు కేవలం చీరలకే ప్రసిద్ధి. ఇతర రకాలమీద వారు పెద్దగా శ్రద్ధ పెట్టరు. కానీ ఇక్కడ చీరల నుంచి హ్యాండ్ కర్చీఫ్‌ల వరకు ఎన్నో రకాలు తయారుచేస్తూ ఉంటారు. మల్కా, జకార్డు, కుప్పటం, బుటా లాంటి చీరల రకాలు ఇక్కడ లభిస్తాయి. కేవలం చీరలు మాత్రమే కాకుండా పురుషులు ధరించే జాకెట్ కోట్‌లు, పంచెలు, కండువాలు, అంగవస్త్రాలు లాంటివి కూడా తయారవుతూ ఉంటాయి.

జాతీయ స్థాయి గుర్తింపు

పులగుర్త సొసైటీ - తమ సభ్యులకు అవసరమైన సహాయాన్ని అందిస్తూ ఉంటుంది. చాలామంది సభ్యులు సొసైటీ నుంచి నూలు తెచ్చుకొని వస్త్రాలు నేసి తిరిగి సొసైటీకి అప్పగిస్తూ ఉంటారు. చీరల డిజైన్ల ఆధారంగా వీరికి వేతనాన్ని నిర్ణయిస్తారు. ఈ వృత్తిలోకి రావాలనుకొనే యువతీ యువకులకు సొసైటీ శిక్షణ అందిస్తోంది. వీరికి ఉపకారవేతనం కూడా ఇస్తారు. ఐఏఎస్ ట్రైనీలు తూర్పుగోదావరి జిల్లాకు వచ్చినప్పుడు ఈ సొసైటీని సందర్శించటం ఒక అనవాయితీగా వస్తోంది. దీనితో జాతీయ స్థాయిలో కూడా పులుగుర్త చేనేతల గురించి తెలుసు. ఈ మధ్య కాలంలో తూర్పుగోదావరి జిల్లాను సందర్శించే వీఐపీలకు పులుగుర్త జాకెట్ కోట్‌లను బహుమతిగా ఇస్తున్నారు. ఈ క్రమంలోనే మంత్రి లోకేష్ సీఐఐ సమ్మిట్‌లో ఈ కోట్‌ను ధరించారు. దీనితో దేశవ్యాప్తంగా పులుగుర్త చేనేతలపై ఆసక్తి పెరిగింది.

• కర్రి శ్రీనివాసరెడ్డి, అనపర్తి



రాజసాన్ని ఒలికిస్తూ విక్టోరియన్ హారాలు, నెక్లెస్‌లు ట్రెండింగ్‌లోకి వచ్చేశాయి. భారీ పెండెంట్లు వీటి ప్రత్యేకత. విభిన్నమైన డిజైన్లతో రూపొందించిన సింగిల్, డబుల్, మల్టీ లేయర్డ్ హారాలను అమ్మాయిలు పోటీపడి మరీ కొనుక్కుంటున్నారు. ఫంక్షన్లు, పార్టీలు లాంటి ప్రత్యేక సందర్భాల్లో.. బాలికలు, యువతులే కాదు మధ్య వయసు మహిళలు కూడా విక్టోరియన్ నెక్లెస్‌లు ధరించి సందడి చేస్తున్నారు. అంతలా అన్ని వర్గాలవారినీ ఆకర్షిస్తున్న ఈ విక్టోరియన్ హారాలు, నెక్లెస్‌లపై ఓ లుక్కేద్దామా!

వయ్యారాల 'విక్టోరియా'



పందొమ్మిదో శతాబ్దంలో బ్రిటిష్ జ్యువెలరీ డిజైనర్లకు భారతీయ సంప్రదాయ హస్తకళలను జోడించి సరికొత్త శైలిలో ఆభరణాలను రూపొందించారు. వీటిలో పలు వరుసలతో కూడి హారాన్ని తలపించే నెక్లెస్‌లు బాగా ప్రాచుర్యం పొందాయి. పెద్ద లాకెట్‌తో గ్రాండ్‌గా కనిపించే నెక్లెస్‌ను విక్టోరియా రాణి ఇష్టంగా ధరించేవారు. అప్పటి నుంచి దీనికి విక్టోరియన్ నెక్లెస్, విక్టోరియన్ హారం అనే పేర్లు స్థిరపడ్డాయి. క్రమంగా దీనికి మ్యాచ్ అయ్యేలా చెవి దిద్దులు లేదా జుంకాలు, పాపిడి బిళ్ల, వడ్డాణం, గాజులు వాడుకలోకి వచ్చేశాయి. పేరులోనే దర్పాన్ని నింపుకున్న ఈ ఆభరణాలను బంగారం, వెండి, బేస్ మెటల్స్‌తో తయారుచేస్తారు. మారుతున్న పోకడలను దృష్టిలో ఉంచుకుని వినూత్నమైన డిజైన్లకు శ్రీకారం చుట్టారు డిజైనర్లు. అరుదైన రత్నాలు, వజ్రాలు, ముత్యాలు, రంగురంగుల బీడ్స్, కుందనాలు, అమెరికన్ డైమండ్స్ ఉపయోగిస్తూ ఆకర్షణీయమైన పెండెంట్లతో విక్టోరియన్ హారాలను రూపొందిస్తున్నారు. ఏదైనా పెద్ద సైజు రత్నం (కెంపు, పచ్చ, నీలం, వజ్రం), ఏనుగు, నెమలి, హంస, వినాయకుడు, అష్టలక్ష్ములు, రాధా కృష్ణులు, రామ పరివారం లాంటి పెండెంట్లు ఉన్న నెక్లెస్‌లు, హారాలను మహిళలు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. అలాగే పూల డిజైన్లు, జ్యామితి నమూనాలను కూడా ఆదరిస్తున్నారు.



మల్టీ లేయర్డ్ విక్టోరియన్ హారాలు.. వరుసకో పెండెంట్‌తో చాలా గ్రాండ్‌గా కనిపిస్తాయి. మెడలో ఈ హారం ఒక్కటి వేసుకుంటే చాలు మరే ఇతర నెక్లెస్, చోకర్, పోడ వాటి గొలుసుల అవసరం ఉండదు. పెళ్లి కూతురి అలంకరణలో ఈ విక్టోరియన్ హారం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. సింగిల్, డబుల్ లేయర్డ్ హారాలు డిజైన్‌ను అనుసరించి సింపుల్ లేదా రిచ్ లుక్ నిస్తుంటాయి. లెహంగాలు, పట్టుచీరలు, లంగా-ఓణీ లాంటి సంప్రదాయ దుస్తులమీద విక్టోరియన్ నెక్లెస్‌లు, హారాలు అందంగా అమరుతాయి.



ఎంతో ఇష్టంగా కొనుక్కున్న విక్టోరియన్ హారాలు, నెక్లెస్‌లు ఎప్పటికీ వన్నె తగ్గకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు పాటిస్తూ సంరక్షించుకోవాలని నిపుణులు చెబుతున్నారు. వీటికి పెర్ఫ్యూమ్‌లు, మేకప్ లోషన్లు, మేకప్‌ను తొలగించే క్లీనర్స్ తగలకుండా చూసుకోవాలి. ముఖాన్ని నీటితో కడుక్కోవాలి అనుకున్నప్పుడు, అధికంగా చెమట పడుతుందని పించినప్పుడు మెడలోనుంచి నెక్లెస్ లేదా హారం తీయడం మంచిది. ఒకసారి ధరించి తీసిన తరువాత వాటిని మెత్తటి గుడ్డతో నెమ్మదిగా తుడవాలి. తేమ లేదని నిర్ధారించుకున్న తరువాతనే వాటిని ప్లాస్టిక్ లేదా క్లాత్ లైన్డ్ బాక్స్‌ల్లో భద్రపరచుకోవాలి. విక్టోరియన్ ఆభరణాలను వెల్వెట్ బాక్స్‌ల్లో పెట్టకూడదు.

'నేత్ర' పర్వం..!

ఉదయపూర్... డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు పెట్టింది పేరు. పీవీ సింధు, హార్దిక్ పాండ్యా, ఇషా అంబానీ, నీల్ నితిన్ ముఖేష్, సంజయ్ హిందూజ... ఇలా ఎందరో ఇక్కడ వివాహ వేడుకలు జరుపుకున్నారు. తాజాగా ఈ కోవలోకే చేరనున్నారు... నేత్ర మంతెన, వంశీ గాదిరాజు. వీరి పెళ్లి సంరంభం ఇప్పటికే ప్రారంభమైంది. అందులో పాల్గొనడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెద్ద కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ సహా పలువురు విదేశీ ప్రముఖులు కూడా భారత దేశానికి విచ్చేశారు. దీంతో నేత్ర, వంశీల వివాహం నెట్టింట చర్చనీయాంశమైంది.



ఎవరీ పెళ్లి కూతురు..?

అమెరికన్ బిలియనీర్ రామరాజు మంతెన కూతురే నేత్ర మంతెన. వీరిది తెలుగు మూలాలు ఉన్న కుటుంబం. రామరాజు.. జేఎన్‌టీయూ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ, మేరీల్యాండ్ విశ్వవిద్యాలయం నుంచి క్లినికల్ ఫార్మసీలో డిగ్రీని పూర్తి చేశారు. ప్రస్తుతం అమెరికాలోని ఇంజెనస్ ఫార్మాస్యూటికల్స్‌కు ఛైర్మన్, సీఈఓగా వ్యవహరిస్తున్నారు. అంతేకాదు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి పొందిన ఐకోర్ హెల్త్ కేర్, ఇంటర్నేషనల్ అంకాలజీ నెట్‌వర్క్, ఆంకో స్క్రిప్ట్ లాంటి గ్లోబల్ వెంచర్లను నిర్వహిస్తున్నారు. అమెరికా, స్విట్జర్లాండ్, ఇండియాల్లో ఫార్మా రంగానికి సంబంధించిన ప్రముఖ వ్యాపారవేత్తగా పేరు పొందారు. ఎనిమిదేళ్ల క్రితం 28 కిలోల బంగారు సహస్ర నామ కాసుల హారాన్ని తిరుమల వేంకటేశ్వరునికి బహూకరించి వార్తల్లో నిలిచారు. నేత్ర తల్లి పద్మజ. ఈమె ఎవరో కాదు.. ఒకప్పటి బీజేపీ ఎంపీ, ప్రముఖ వ్యాపారవేత్త అయిన గోకరాజు గంగరాజు కుమార్తె. ఆమె తండ్రిలాగే దాతృత్వ కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ సేవ చేస్తుంటార్ను.

పెళ్లికొడుకు ఎవరు..?

నేత్రను పరిణయం చేసుకోబోయేది అమెరికాకు చెందిన వంశీ గాదిరాజు. ఈయన ప్రముఖ టెక్ ఇన్నోవేటర్. కొలంబియా విశ్వవిద్యాలయం నుంచి కంప్యూటర్ సైన్స్‌లో పట్టా పొందారు. సూపర్ ఆర్డర్ అనే ఫుడ్ యాప్‌కు సహ వ్యవస్థాపకుడు. అంతేకాదు దానికి చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. గతేడాది ఫోర్బ్స్ 30 అండర్ 30 జాబితాలో ఫుడ్ అండ్ డ్రింక్ కేటగిరీ కింద చోటు సంపాదించారు.

అతిథులు

ఇప్పటికే దేశ విదేశాల నుంచి ప్రముఖ సెలబ్రిటీలు ఉదయ్‌పూర్ చేరుకున్నారు. మేవారీ సంప్రదాయాన్ని అనుసరిస్తూ జానపద నృత్యాలు, ఘూమర్ డ్యాన్స్‌లతో అతిథులను ఆహ్వానిస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ జూనియర్, అతని స్నేహితురాలు ఈ వేడుకలకు హాజరవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇతని కోసం సుమారు 40 దేశాల నుంచి 126 మంది అతిథులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. జస్టిన్ బీబర్, జెన్నిఫర్ లోపెజ్, టియెస్టో, బ్లాక్ కాఫీ, సిర్క్యు డు సోలైల్, డీజే అమన్ నాగ్‌పాల్ తదితర అంతర్జాతీయ ప్రదర్శనకారులు ముందుగానే వచ్చి నిర్వహిస్తున్న కార్యక్రమాలు అతిథులను ఆకట్టుకుంటున్నాయి. హృతిక్ రోషన్, రణ్‌వీర్ సింగ్, షాహిద్ కపూర్, జాన్వీ కపూర్, కరణ్ జోహార్, కృతి సనన్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, మాధురీ దీక్షిత్, దియా మిర్జా తదితర బాలీవుడ్ స్టార్లు కూడా పెళ్లి వేడుకల్లో సందడి చేస్తున్నారు.

వేదికలు

అరుదైన ఈ డెస్టినేషన్ వెడ్డింగ్ కోసం పిచోలా సరస్సుపై ఉన్న జగ్ మందిర్ ఐలాండ్ ప్యాలెస్‌ను సిద్ధం చేశారు. రాజసం ఉట్టిపడే ఈ భవనాన్ని లేక్ గార్డెన్ ప్యాలెస్ అని కూడా పిలుస్తుంటారు. లీలా ప్యాలెస్, జెనానా మహల్‌లలో కూడా వేడుకలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం నాడు తాజ్ లేక్ ప్యాలెస్‌లో హల్దీ, సంగీత్ కార్యక్రమాలు జరిగాయి. వీటిని కరణ్ జోహార్, సోఫీ చౌదరీలు హోస్ట్ చేశారు. సంగీత్ వేడుకల్లో రణ్‌వీర్ సింగ్ ఆడుతూ పాడుతూ డొనాల్డ్ ట్రంప్ జూనియర్‌ను అతని స్నేహితురాలిని డ్యాన్స్ ఫ్లోర్‌కు తీసుకెళ్లడంతో హాలంతా కేరింతలతో నిండిపోయింది. శనివారం.. మానెక్ చౌక్‌లో మెహందీ వేడుకలు గ్రాండ్‌గా జరిగాయి. ఆదివారం.. ప్రధాన వివాహ ఘట్టం, రిసెప్షన్ తదితరాలు ఉంటాయి.



చిత్రజ్యోతి
SINCE 1965

మంచు మనోజ్ కొత్త ప్రయాణం



ఇటీవలె విడుదలైన 'మిరాయ్', 'భైరవం' చిత్రాలతో ప్రేక్షకులను పలకరించారు మంచు మనోజ్. తాజాగా ఆయన సంగీత ప్రపంచంలోకి అడుగుపెడుతూ తన కొత్త ప్రయాణాన్ని ఆరంభించారు. 'మోహన రాగ మ్యూజిక్' పేరుతో సంగీత సంస్థను ప్రారంభించనున్నట్లు సోషల్‌మీడియా ద్వారా ప్రకటించారు. 'లోకల్ హార్ట్స్.. గ్లోబల్ బీట్స్' అనేది ఉపశీర్షిక. 'సంగీతం అంటే నాకెంతో ఇష్టం. ఇందులో కొత్త వారికి ప్రోత్సాహం ఉంటుంది' అని పేర్కొన్నారు. కాగా, 'పోటుగాడు' సినిమాలో 'ప్యార్ మే పడిపోయానే', 'మిస్టర్ నూకయ్య'లో 'పిస్తా పిస్తా' పాటలను ఆలపించి అభిమానుల్ని అలరించారు. అలాగే, 'నేను మీకు తెలుసా'లో 'ఎన్నో ఎన్నో', మిస్టర్ నూకయ్యలో 'ప్రాణం పోయే బాధ' సాంగ్స్‌కు సాహిత్యాన్ని అందించి ఆయన తన ప్రతిభను చాటుకున్నారు.

'వెంకన్న'తో మంచి గుర్తింపు

- చైతన్య జొన్నలగడ్డ



'నేను గతంలో 'బబుల్ గమ్', 'హిట్ 3' సినిమాలు చేశాను. ఆ సినిమాల్లో నేను ఉన్నానని ఎవరికీ తెలియదు. 'రాజు వెడ్స్ రాంబాయి'లో వెంకన్న పాత్ర నాకు మంచి గుర్తింపునిచ్చింది' అని అన్నారు నటుడు చైతన్య జొన్నలగడ్డ. అఖిల్‌రాజ్, తేజస్విని జంటగా సాయిలు కంపాటి తెరకెక్కించిన చిత్రం 'రాజు వెడ్స్ రాంబాయి'. వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవీ నిర్మించారు. సినిమా ఇటీవలె విడుదలై పాజిటివ్ టాక్‌తో ప్రదర్శితమవుతోంది. ఈ సందర్భంగా చైతన్య జొన్నలగడ్డ విలేకరులతో మాట్లాడుతూ 'మేము ఊహించినట్లే ఈ సినిమాకు మంచి స్పందన వస్తోంది. నేను నటించిన వెంకన్న పాత్రకు అందరూ కనెక్ట్ అవుతున్నారు. ఈ క్యారెక్టర్ కోసం మేకోవర్ పరంగా ప్రత్యేకంగా సిద్ధమయ్యాను. ఈ సినిమాకు నిజమైన హీరో సురేశ్ బొబ్బిలి. థియేటర్లలో ఆయన బీజీఎం విని ప్రేక్షకులు కంటతడిపెట్టారు. నా సోదరుడు సిద్ధు పేరును వాడుకోవడం నాకు ఇష్టం లేదు. చిత్ర పరిశ్రమలో నాకు నేనుగా నిరూపించుకోవాలని అనుకుంటున్నా' అని అన్నారు.

పోరాటాలే ప్రత్యేకాకర్షణగా



హరీశ్‌కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'దాషమకాన్'. వినీత్ ప్రసాద్ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్నారు. ప్రీతి ముకుందన్ కథానాయిక. సత్యరాజ్, సునీల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ ప్రోమోను చిత్రబృందం శనివారం విడుదల చేసింది. ఈ సందర్భంగా హరీశ్ కల్యాణ్ మాట్లాడుతూ 'ఇదొక పక్కా మాస్ యాక్షన్ మూవీ. ఇప్పటివరకూ నేను చేసిన పాత్రలకు భిన్నంగా ఉంటుంది' అని చెప్పారు. 'భారీ బడ్జెట్, హై టెక్నికల్ వాల్యూస్‌తో గ్రాండియర్‌గా నిర్మిస్తున్నాం. పోరాట ఘట్టాలు చాలా బావుంటాయి' అని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: బ్రిట్టో మైఖేల్, సినిమాటోగ్రఫీ: కార్తీక్ అశోకన్.

బాబువల్లే బ్రాండ్ ఏపీ!

▸▸ రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం: భువనేశ్వరి

కుప్పం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబువల్లే బ్రాండ్ ఏపీ సాధ్యమైందని ఆయన సతీమణి, ఎన్టీఆర్ స్మారక ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. ఆయన సామర్థ్యం మీద నమ్మకంతోనే పలు జాతీయ, అంతర్జాతీయ కార్పొరేట్ కంపెనీలు రూ.లక్షల కోట్ల పెట్టుబడులతో రాష్ట్రానికి వరుస కడుతున్నాయన్నారు. కుప్పం నియోజకవర్గ పర్యటనలో నాల్గవ రోజైన శనివారం ఆమె కుప్పం మండలంలో విస్తృతంగా పర్యటించారు. నాయనూరు, దాసేగౌనూరు గ్రామాల్లో మహిళలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 'రాష్ట్ర ప్రజలకు మంచి చేయాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి సంపద సృష్టించడం ద్వారా సంక్షేమ పథకాలను విస్తృతంగా అమలు చేయాలన్న ధ్యేయంతో చంద్రబాబు పనిచేస్తున్నారు. పలు కార్పొరేట్ కంపెనీలు రూ.లక్షల కోట్ల పెట్టుబడులతో ముందుకు వస్తుండడం శుభపరిణామం. చంద్రబాబు మీద నమ్మకంతో రాష్ట్రానికి తరలివస్తున్న ఈ పరిశ్రమల ద్వారా ఏకంగా 16 లక్షల ఉద్యోగాల సృష్టి జరుగుతుంది. పేదలు ఆర్థికంగా ఎదిగి సంతోషంగా ఉండాలన్నదే చంద్రబాబు ధ్యేయం' అని ఆమె అన్నారు. పెద్దవంక కనకనాచమ్మ ఆలయంలో పూజలు చేసిన భువనేశ్వరి, అక్కడే పాలారు నదిలో సరదాగా బోటు షికారు చేశారు. నాయనూరులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కుప్పం మున్సిపాలిటీలో చాయ్ రాస్తా దుకాణాన్ని ప్రారంభించారు. చివరగా పీఈఎస్ ఆడిటోరియంలో ఎన్టీఆర్ స్మారక ట్రస్టు ద్వారా అర్హులైన పేదలకు పలు ఉపకరణాలు పంపిణీ చేశారు.



ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుప్పంలో నిర్వహిస్తున్న స్త్రీశక్తి స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రంలో నారా భువనేశ్వరి





మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీ స్టాల్‌ను ప్రారంభించి.. తేనీరు సేవిస్తున్న నారా భువనేశ్వరి

తెలుగు గంగ నిర్వాసితులకు
ఉద్యోగాలు ఇవ్వాల్సిందే

▸▸ సాంకేతిక కారణాలతో వాగ్దానాలను తిరస్కరించలేరు

▸▸ నిర్వాసితులను ఆదుకొనేందుకు ప్రభుత్వం నిర్దిష్ట విధానం రూపొందించింది

▸▸ పునరావాస ప్యాకేజీని అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదే

▸▸ సింగిల్ జడ్జి ఉత్తర్వులు సరైనవే... వాటిలో జోక్యం చేసుకోలేం

▸▸ స్పష్టం చేసిన హైకోర్టు ధర్మాసనం



అమరావతి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): తెలుగు గంగ నిర్వాసితులకు ఉద్యోగాల కల్పన విషయంలో హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. నిర్దిష్ట గడువులోగా ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకోలేదనే కారణంతో నిర్వాసితుల అభ్యర్థనను అధికారులు పరిగణనలోకి తీసుకోకపోవడాన్ని తప్పుపట్టింది. నిర్వాసితుల సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వాలు విధానాలు రూపొందిస్తాయని, సాంకేతిక కారణాలు లేవనెత్తకుండా వాగ్దానాలు నెరవేర్చాల్సిన బాధ్యత అధికారులదేనని తేల్చిచెప్పింది. దరఖాస్తు చేసిన వ్యక్తి నిజంగా నిర్వాసితుడేనా లేదా వారి కుటుంబ సభ్యుడా? ప్రభుత్వం రూపొందించిన పాలసీ ప్రకారం దరఖాస్తుదారు అర్హత కలిగి ఉన్నారా? లేదా? అనే విషయాన్ని మాత్రమే అధికారులు పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొంది. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న తరువాతే సింగిల్ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారని, ఈ నేపథ్యంలో ఆ తీర్పులో తాము జోక్యం చేసుకోలేమని పేర్కొంది. నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌ను కొట్టివేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టుదేవానంద్, జస్టిస్ హరిహరనాథశర్మతో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పు ఇచ్చింది. తెలుగు గంగ ప్రాజెక్ట్ కోసం కడప జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం 1984లో భూములను సేకరించింది. ప్రాజెక్టులో భూములు కోల్పోయిన కుటుంబాలు, కుటుంబ సభ్యులు, వారిపై ఆధారపడి జీవిస్తున్నవారికి పునరావాసం కల్పించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం 1986 ఏప్రిల్ 15న జీవో 98 జారీ చేసింది. పునరావాసం నిమిత్తం అర్హులైనవారి ఏడాదిలోపు దరఖాస్తు చేసుకోవాలని జీవోలో పేర్కొన్నారు. ఆ తరువాత జీవోని ఆ షరతును ప్రభుత్వం తొలగించింది. మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులలో జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులతో సమానమైన, అంతకంటే దిగువ కేడర్ పోస్టులలో తలెత్తే ఖాళీల్లో 50 శాతం ఉద్యోగాలను నిర్వాసితులకు కేటాయించాలి. ప్రాజెక్టులో నీరు ప్రవేశించి 2006 సెప్టెంబరు 18న ఆ ప్రాంతవాసులు నిర్వాసితులుగా మారారు. అయితే జీవో 98 ప్రకారం నిర్వాసితులైన ఏడాదిలోపు దరఖాస్తు చేసుకోలేదనే కారణంతో అధికారులు ఉద్యోగాలు నిరాకరించారు. దీంతో నిర్వాసితులు కొందరు ఏపీ పరిపాలన ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని ట్రైబ్యునల్ ఆదేశించింది. దశాబ్దాల క్రితం భూములు తీసుకొని ఇప్పటివరకు ఉద్యోగాలు ఇవ్వలేదని, అర్హులైనవారికి ఉద్యోగాలు ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ కడప జిల్లాకు చెందిన రాజోలు జగన్నాథరెడ్డి, మరో 46 మంది హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన సింగిల్ జడ్జి పిటిషనర్లకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశించారు. దాన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ధర్మాసనం ముందు అప్పీల్ వేసింది. ఈ అప్పీల్‌పై ఇటీవల తుది విచారణ జరిపి ధర్మాసనం నిర్ణయం వెల్లడించింది. 'ప్రజలు తమ భూములను తల్లిలా భావిస్తారు. సహజంగా భూమిని కోల్పోవడానికి వారు ఇష్టపడరు. ప్రజా ప్రయోజనాలు ఇమిడి ఉన్నప్పుడు భూ యజమానులు అంగీకరించకున్నా భూసేకరణ చట్టప్రకారం ప్రభుత్వం వాటిని సేకరిస్తుంది. ఈ సందర్భంగా జీవనోపాధి కోల్పోయిన నిర్వాసితుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని రాజకీయ వ్యవస్థ వాగ్దానాలు చేస్తుంది. సాంకేతిక కారణాలు అడ్డుపెట్టి వాగ్దానాలను సహేతుకమైన సమయంలో నెరవేర్చకుంటే ప్రజలు అధికార వ్యవస్థపై నమ్మకం కోల్పోతారు. ఇది అంతిమంగా వారిలో అశాంతికి దారితీస్తుంది. ఇలాంటి పరిస్థితిని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పునరావాస ప్యాకేజీని సక్రమంగా సత్వరమే అమలు చేయాలి. నిర్వాసితులకు సామాజిక భద్రతకు సంబంధించి ఉద్యోగ కల్పన విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట విధానాన్ని రూపొందించినప్పుడు దానిని చిత్తశుద్ధితో అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. ఉద్యోగాలు కల్పించాలన్న పిటిషనర్ల అభ్యర్థనను అధికారులు తిరస్కరించడం చట్టవిరుద్ధం' అని ధర్మాసనం తీర్పులో స్పష్టం చేసింది.

పత్తి అమ్మకాలకు ప్రత్యేక హెల్ప్‌లైన్

▸▸ వాట్సాప్‌లో మెసేజ్ చేస్తే సీసీఐ స్పందిస్తుంది!!

▸▸ తేమ శాతం 8 కంటే తక్కువుంటే పూర్తి మద్దతు ధర

గుంటూరు సిటీ, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని పత్తి రైతుల సమస్యల పరిష్కారం, అమ్మకాల్లో సౌలభ్యం కోసం సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా పత్తి అమ్మకాల్లో రైతులకు ఏ విధమైన సమస్యలు తలెత్తినా 76599 54529 నంబరుకు వాట్సాప్‌లో మెసేజ్ చేస్తే స్పందించి చర్యలు తీసుకుంటామని సీసీఐ మేనేజర్ శనివారం వెల్లడించారు. రాష్ట్రంలో 30 పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పత్తి రైతులు కపాస్ కిసాన్ యాప్‌ను ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని, లాగిన్ కావాలని సూచించారు. పత్తిలో తేమ శాతం 8 కంటే తక్కువ ఉంటే కేంద్రం ప్రకటించిన మద్దతు ధర పూర్తిగా లభిస్తుందని సీసీఐ మేనేజర్ తెలిపారు. ఒక వేళ తేమ శాతం 8 కంటే మించి 12 వరకు ఉంటే నిబంధనలకు లోబడి మద్దతు ధరలో కోత ఉంటుందని స్పష్టం చేశారు.

ఉత్తర కోస్తాకు తుఫాను గండం!

▸▸ రేపటికి వాయుగుండంగా, 30కి తుఫాన్‌గా మారే చాన్స్

విశాఖపట్నం/అమరావతి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఉత్తర కోస్తాకు తుఫాన్ గండం పొంచి ఉంది. ఈనెల 28 నుంచి కోస్తాలు వర్షాలు పెరుగుతాయని, ముఖ్యంగా ఉత్తరాంధ్రలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని, బలమైన గాలులు వీస్తాయని పలు మోడళ్లు అంచనా వేస్తున్నాయి. దీనిపై 24న స్పష్టత వస్తుందని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) పేర్కొంది. మలక్కా జలసంధి, దక్షిణ అండమాన్ సముద్రం పరిసరాల్లో ఉన్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో శనివారం అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది 24వ తేదీ నాటికి వాయుగుండంగా బలపడనున్నది. ఆ తర్వాత 30వ తేదీకల్లా తుఫాన్‌గా మారనున్నది. కోస్తాంధ్రకు సమాంతరంగా పయనించి ఉత్తరకోస్తాలోకి ప్రవేశించిన తర్వాత దిశ మార్చుకుని బంగ్లాదేశ్ వైపు వెళ్లనుందని పలు మోడళ్లు అంచనా వేస్తున్నాయి. ఉత్తరాంధ్రలో 28 నుంచి వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణుడొకరు తెలిపారు. శనివారం రాయలసీమ, దక్షిణ కోస్తాల్లో అక్కడక్కడ వర్షాలు కురిశాయి.

ఫిట్‌నెస్ ఫీ పెంపుతో కుదేలైన రవాణారంగం

▸▸ ఏపీ లారీ యజమానుల సంఘం ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు

విజయవాడ సిటీ, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): వాహనాల ఫిట్‌నెస్ ఫీజు పెంచుతూ కేంద్రం ఇచ్చిన ఆదేశాలను ఏపీ ప్రభుత్వం యథాతథంగా అమలు చేయడం పట్ల ఏపీ లారీ యజమానుల సంఘం ప్రధాన కార్యదర్శి వై.వి.ఈశ్వరరావు అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రంలో రవాణా రంగాన్ని భారీగా దెబ్బతీస్తుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఫీజును తగ్గించాలని కోరారు.



సత్యసాయి మహా సమాధికి పుష్పాంజలి ఘటిస్తున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు స్వాగతం పలుకుతున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

ప్రపంచ శాంతికి స్ఫూర్తి...

సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస... అని సత్యసాయి ప్రవచించిన పంచ సూత్రాలను పాటిస్తే ప్రపంచం శాంతియుతంగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. "సత్యసాయి స్థాపించిన సేవా సంస్థల్లో 7.50 లక్షల మంది సభ్యులు ఉన్నారు. కుల, మత, వర్గ, ప్రాంత, దేశం అనే భేదం లేకుండా అందరికీ సేవలు అందిస్తున్న అతిపెద్ద, అతి శక్తిమంతమైన వ్యవస్థ ఇది" అని చంద్రబాబు పేర్కొన్నారు. "తాగునీటి ప్రాజెక్టు ఏర్పాటు చేసి.. ఏపీ, తెలంగాణలోని మారుమూల గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధుల కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టాలని భావించిన మహనీయుడు సత్యసాయి" అని చంద్రబాబు ప్రశంసించారు. ఉత్తమ ప్రమాణాలను పాటిస్తున్న సత్యసాయి విద్యా, వైద్య సంస్థలు అందిస్తున్న సేవలు అమూల్యమని కొనియాడారు.


2047కు మనమే నంబర్ 1

- ఫ్యూచర్ టెక్నాలజీని ఏపీకి తీసుకొస్తున్నాం
- విలువలతో కూడిన విద్య అందించే 'సత్యసాయి'
- ఆయన పంచసూత్రాలతో ప్రపంచ శాంతి సీఎం చంద్రబాబు ప్రశంసలు
- మరో రెండు పథకాలు ప్రారంభించిన ట్రస్టు

పుట్టపర్తి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): "ప్రపంచంలో భారతదేశం నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించింది. 2038 నాటికి మనం ప్రపంచంలోనే రెండో ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతాం. 2047నాటికి నంబర్ వన్ ఉంటాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. దీనికోసం భవిష్యత్ రంగాలైన ఏఐ డేటా సెంటర్లు, క్వాంటమ్, ఏరోస్పేస్, డ్రోన్, అంతరిక్షం, సెమీ కండక్టర్, రక్షణ రంగాల్లో పెట్టుబడులపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం పునరుత్పాదక విద్యుదుత్పత్తికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, అన్ని ఫ్యూచర్ టెక్నాలజీలను ఏపీకి తీసుకువస్తున్నామని అన్నారు. శనివారం పుట్టపర్తిలో జరిగిన సత్యసాయి విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో, సత్యసాయి శతజయంతి వేడుకల్లో చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. "ఉన్నత విలువలు కలిగిన వ్యక్తిత్వ నిర్మాణమే కేంద్రంగా సత్యసాయి విద్య సాగుతోంది. విద్యార్థులను వృత్తిపరంగా సమర్థులుగా, సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తులుగా సత్యసాయి విద్యా సంస్థలు తీర్చి దిద్దుతున్నాయి. నేను విదేశాలకు వెళ్లినప్పుడు ట్యాక్సీ డ్రైవర్ ఎక్కడ నుంచి వచ్చారని ప్రశ్నించారు. ఏపీ అనగానే సత్యసాయి గురించి అడిగారు. సృతసాయి తన ప్రేమను ప్రపంచానికి చాటారనేందుకు ఇదే నిదర్శనం" అని చంద్రబాబు తెలిపారు. నేటి సమాజంలో సత్యసాయి సిద్ధాంతాలు చాలా ముఖ్యమని, దీన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

రత్నాకర్ స్వాగతోపన్యాసం

పూర్ణచంద్ర ఆడిటోరియంలో జరిగిన శత జయంతి వేడుకలలో సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ స్వాగతోపన్యాసం చేశారు. అంతకు మునుపు ఆయన రాష్ట్రపతి ముర్ము, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రశాంతి నిలయంలో స్వాగతం పలికారు. వేదికపై వారికి స్వాగతం పలుకుతూ ప్రసంగించారు. 'నా జీవితమే నా సందేశం' అని సత్యసాయి బాబా ప్రేమ, సేవ, ఆధ్యాత్మికతను పంచారని అన్నారు. వాటిని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే ట్రస్టు ఆశయమన్నారు. 1940లో సత్యసాయి తన 14వ ఏట అవతార ప్రకటన చేశారని అన్నారు. అప్పట్లో దేశంలో బ్రిటీష్ పాలన సాగుతోందని, నాటి నుంచి 24 గంటల పాటు సేవలు, బోధనలతో తన ప్రేమతత్వాన్ని విశ్వవ్యాప్తం చేశారని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా 225 సేవా కార్యక్రమాలను ట్రస్టు నిర్వహిస్తోందని తెలిపారు. 25 రాష్ట్రాలలోని 400 జిల్లాల్లో 6500 సేవా సంస్థల ద్వారా నిస్వార్థ సేవలు కొనసాగిస్తున్నామని తెలిపారు. శ్రీసత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో 140 దేశాలలో 2500 సెంటర్ల ద్వారా సేవలను అందిస్తున్నామని వివరించారు. అనంతరం రాష్ట్రపతిని రత్నాకర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి, ట్రస్టు ప్రతినిధులు డాక్టర్ మోహన్, నాగానందం, ప్రసాద్, మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, సవిత, కందుల దుర్గేశ్, ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీశ్ కుమార్, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



నూతన సేవా కార్యక్రమాలు ప్రారంభం

సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు కొత్త కార్యక్రమాలను ప్రారంభించారు. విశ్వశాంతికోసం సత్యసాయి బోధనలను వ్యాప్తి చేసే 'శ్రీసత్యసాయి యూనివర్సల్ టార్చ్ ఆఫ్ పీస్'ను ఏర్పాటు చేశారు. 'శ్రీసత్యసాయి ట్రైబల్ ఉమెన్స్ హెల్త్ కేర్ ప్రోగ్రాం'ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. దీని ద్వారా ఆదివాసీ గ్రామాలలో మహిళల ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు చేపడతారు.



సాయికుల్వంత్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ము, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, సత్యసాయి ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ తదితరులు

మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే ముఖ్యం!

- శ్రీసత్యసాయి యూనివర్సిటీ విద్యావిధానం ఆదర్శనీయం
- సత్యసాయి బోధనలను ప్రపంచవ్యాపితం చేయాలి
- విద్యార్థులకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పిలుపు
- నేడు ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోందని వెల్లడి
- ఘనంగా శ్రీసత్యసాయి వర్సిటీ 44వ స్నాతకోత్సవం

పుట్టపర్తి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఎంత మందిని పట్టభద్రులుగా తీర్చిదిద్దామన్నది ముఖ్యం కాదని, ఎంత మందిని మంచి పౌరులుగా తీర్చిదిద్దామన్న కోణంలో సత్యసాయి వర్సిటీ విద్యావిధానం సాగడం అభినందనీయమని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. శ్రీసత్యసాయి శత జయంతి వేడుకల్లో భాగంగా శనివారం పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో శ్రీసత్యసాయి యూనివర్సిటీ 44వ స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వర్సిటీ చాన్స్‌లర్ చక్రవర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ హాజరయ్యారు. అంతకుముందు వారు సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. స్నాతకోత్సవ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ సత్యసాయి బోధించిన ప్రేమ, సేవ, మానవతా విలువలను దేశ విదేశాలకు తీసుకెళ్లడానికి ఇక్కడ చదువుకున్న విద్యార్థులు బ్రాండ్ అంబాసిడర్లుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఏ యూనివర్సిటీలో కనిపించనంతటి క్రమశిక్షణ, నిబద్ధత శ్రీసత్యసాయి వర్సిటిలో కనిపిస్తోందని, విద్యార్థులు క్రమశిక్షణను పాటిస్తూ నేలపై కూర్చోవడం గతంలో తాను ఎక్కడా చూడలేదన్నారు. ప్రస్తుతం డ్రగ్స్ నివారణ అతి పెద్ద సవాలుగా మారిందని, డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మించడానికి పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాలని విద్యార్థులకు సూచించారు.

ఆ ఘనత ప్రధాని మోదీదే..!

'ఒకప్పుడు ప్రపంచం ఏం చెబుతుందోనని భారత్ ఎదురుచూసేది. ఇప్పుడు ప్రపంచమంతా మన దేశం వైపు చూస్తోంది. ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ నిలిచింది. ఎన్నో సమస్యలను అధిగమించింది. దీనికి మూలకారకుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ' అని ఉప రాష్ట్రపతి అన్నారు. కరోనా సమయంలో దేశంలోని 140 కోట్ల మందితో పాటు ఇతర దేశాలకు వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించిన ఘనత మోదీదేనని పేర్కొన్నారు. ప్రపంచ దేశాల్లో కొవిడ్ వ్యాక్సిన్ వేల డాలర్లకు అమ్ముకోగా, మనం మాత్రం ఉచితంగా పంపిణీ చేశామని, దీన్ని చూసి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోయాయన్నారు. ఆవిష్కరణలకు కేంద్రంగా, సుస్థిరాభివృద్ధికి ప్రతిరూపంగా నేడు భారత్ నిలుస్తోందన్నారు. దేశం మరింత అభివృద్ధి చెందాలంటే పరిశోధనలకు ఎక్కువ నిధులు వినియోగించాలన్నారు. అంతకుముందు వైస్ చాన్సలర్ రాఘవేంద్ర ప్రసాద్ అతిథులకు స్వాగతం పలుకుతూ ప్రసంగించారు. యూనివర్సిటీకి వందకు పైగా అవార్డులు వచ్చాయని, దేశ విదేశాల్లో మూడు వేల మంది విద్యార్థులు ఎడ్యుకేర్, మెడికేర్ సేవలు అందిస్తున్నారని తెలిపారు.

విద్యార్థులకు బంగారు పతకాల ప్రదానం

యూనివర్సిటిలో బీఏ, ఎంబీఏ, ఎంఏ, ఎమ్మెస్సీలో ఉత్తమ ఫలితాలు సాధించిన 20 మంది విద్యార్థులను ఉపరాష్ట్రపతి అభినందించారు. వారికి బంగారు పతకాలు ప్రదానం చేశారు. అనంతరం వర్చువల్‌గా 'బయో బ్యాంక్ రిసెర్చ్ హబ్'ని ప్రారంభించారు. కార్డియాలజీ, ఆప్తమాలజీ వంటి ఆధునిక వైద్య సేవలకు ఇదెంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. పట్టభద్రులైన విద్యార్థుల చేత వీసీ ప్రతిజ్ఞ చేయించారు. విద్యను సమాజ హితం కోసం వినియోగిస్తామని, సత్యసాయి బోధించిన విలువలను ఆచరిస్తూ ఇతరులకు అందిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

శోభిల్లుతున్న పుట్టపర్తి

- నేడు సత్యసాయి శత జయంతి
- వేడుకలకు ముస్తాబైన హిల్‌వ్యూ స్టేడియం
- ఉప రాష్ట్రపతి, చంద్రబాబు, రేవంత్ కేంద్ర, రాష్ట్ర మంత్రుల హాజరు

పుట్టపర్తి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): శ్రీసత్యసాయి జిల్లాలోని ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తి శోభాయమానంగా విరాజిల్లుతోంది. దేశ, విదేశాల నుంచి తరలివచ్చిన సాయి భక్తులతో సందడి నెలకొంది. పుట్టపర్తిలో ఆదివారం సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు జరగనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం, సత్యసాయి సెంట్రల్ టస్టు సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలు ఈ నెల 13న ప్రారంభం కాగా ఇప్పటికే ప్రధాని, రాష్ట్రపతి, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, లక్షల మంది భక్తులు పుట్టపర్తిని సందర్శించారు. సత్యసాయి శతజయంతి వేడుకలకు పుట్టపర్తి హిల్‌వ్యూ స్టేడియం వేదిక కానుంది. ఉదయం 9 నుంచి 11 గంటల దాకా నిర్వహించే వేడుకల్లో ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి నారా లోకేశ్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, సేవాదళ్ కార్యకర్తలు పాల్గొననున్నారు. ఉదయం 9 గంటలకు సత్యసాయి స్వర్ణ రథోత్సవంతో వేడుకలు ప్రారంభమవుతాయి. అనంతరం ముఖ్య అతిథుల ప్రసంగం, బాలవికాస్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, సత్యసాయి జోలోత్సవం, లేజర్ షో కార్యక్రమాలు నిర్వహిస్తారు.

దేశ నిర్మాణంలో యువత పాల్గొనాలి

విలువలతో కూడిన విద్య శ్రీసత్యసాయి యూనివర్సిటీ ప్రత్యేకత: మంత్రి లోకేశ్

పుట్టపర్తి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): సాంకేతిక, పర్యావరణ, సామాజిక మార్పులు జరుగుతున్న ఈ సమయంలో ప్రపంచానికి నైతికత, ధైర్యం గల యువత అత్యవసరమని మంత్రి లోకేశ్ అన్నారు. యువత సేవా భావం, నిజాయితీ, కరుణ ఆధారిత నాయకత్వం చూపాలని, దేశ నిర్మాణంలో చురుగ్గా పాల్గొనాలని, రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. శనివారం పుట్టపర్తిలో జరిగిన యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. విలువలతో కూడిన విద్య శ్రీసత్యసాయి యూనివర్సిటీ ప్రత్యేకత అని లోకేశ్ పేర్కొన్నారు. ధైర్యం, నిరాడంబరత, త్యాగం, ఆధ్యాత్మికతకు నిలయమైన పవిత్ర భూమి రాయలసీమ అని, ఈ నేలలోనే ప్రపంచ ఆధ్యాత్మిక కిరణం భగవాన్ సత్యసాయిబాబా జన్మించారని అన్నారు. వికసిత భారత్ లక్ష్య సాధనకు మేధావులనే కాకుండా స్థిరమైన, బలమైన సేవా భావం కలిగిన వారిని తీర్చిదిద్దే విద్యాసంస్థలు కూడా అవసరమని అభిప్రాయపడ్డారు. సత్యసాయిబాబా చేపట్టిన జల, వైద్య, మానవ సేవ కార్యక్రమాలు ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మందిని సృజించాయని లోకేశ్ అన్నారు. భగవాన్ నిర్మించిన ఈ సంస్థ సాధారణ విద్యాలయమే కాకుండా జ్ఞానం, హృదయం, కరుణ, సేవ ఆధారంగా మానవ వికాసాన్ని తీర్చిదిద్దే ఆధునిక గురుకులమని అభివర్ణించారు. విద్య లక్ష్యం ఉద్యోగం కాదని, స్వభావం అనే బాబా సందేశాన్ని నేడు ప్రపంచం మరింతగా అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. 'నేను నీలోనే ఉన్నాను.. నీతోనే ఉన్నాను' అని అనే బాబా సందేశాన్ని వినిపించి.. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు.



అవినీతి అనకొండ

సింహాచలం ఈవోగా నాడు భారీగా ఆర్జించిన సూర్యకళ



సూర్యకళ (ఫైల్)

విశాఖపట్నం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన వ్యవహారంలో అరెస్టు అయిన ఆంధ్రప్రదేశ్ వైద్య మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఏపీఎంఐడీసీ) జనరల్ మేనేజర్ మల్లాది వెంకట సూర్యకళ పెద్ద అవినీతి అనకొండ అని ఏసీబీ అధికారులు తేల్చినట్టు సమాచారం. నాలుగేళ్ల క్రితం సింహాచలం దేవస్థానం ఈఓగా పనిచేసిన కాలంలో పెద్ద ఎత్తున అక్రమార్జన చేశారన్న ఆరోపణలను సూర్యకళ ఎదుర్కొంటున్నారు. ఆమెపై వచ్చిన ఫిర్యాదుల మేరకు గురు, శుక్రవారాల్లో హైదరాబాద్, విజయవాడ, విశాఖ, విజయనగరం తదితర ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. వాటిలో 27 స్థిరాస్తులు బయటపడ్డాయి. ఇళ్ల స్థలాలు, నివాస భవనాలు, వ్యవసాయ భూములతోపాటు రూ.2 కోట్ల విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రూ.9 లక్షల నగదు లభించాయి. అవన్నీ వాటి పుస్తక విలువ ప్రకారం రూ.6 కోట్లుగా అధికారులు వెల్లడించారు. మార్కెట్ రేటు చూసుకుంటే రూ.20 కోట్లు వరకు ఉండవచ్చు. సూర్యకళ 2021 మార్చి 4 నుంచి 2022 ఆగస్టు 2 వరకు సింహాచలం దేవస్థానం ఈవోగా విధులు నిర్వహించారు. దేవస్థానం భూముల సెటిల్‌మెంట్లు నడిపారని, వాటి ద్వారా కోట్లు సంపాదించారనే ఆరోపణలున్నాయి. విశాఖలోని అక్కయ్యపాలెంలో పోర్టు స్టేడియం వెనుక సర్వే నంబరు 275లో దేవస్థాన భూములున్నాయి. అందులో కొన్ని దశాబ్దాల క్రితం పలువురు లేఅవుట్ వేసి ప్లాట్లు విక్రయించారు. కొందరే క్రమబద్ధీకరణ చేసుకున్నారు. వారు ఏ, బీ, సీ, డీ, ఈ బ్లాకుల్లో వేర్వేరు ప్లాట్లలో ఉండగా, ఓ 20 మంది ఒకేచోట భూమిని కేటాయించాలని కోరగా, దానికి దేవస్థానం ఆమోదం ఇచ్చేసింది. అలా సుమారు మూడు వేల చదరపు గజాల విస్తీర్ణంలో ఓ అపార్ట్‌మెంట్ నిర్మాణం 2022లో ప్రారంభమైంది. దానిపై పలువురు అప్పటి ఈవో సూర్యకళకు ఫిర్యాదు చేశారు. తమ ప్లాట్లలో అపార్టుమెంట్ నిర్మిస్తున్నారని, వాస్తవానికి వారి ప్లాట్లు వేరే దగ్గర ఉన్నాయనేది ఆ ఫిర్యాదుల సారాంశం. ఫిర్యాదు చేసినవారు క్రమబద్ధీకరణ చేసుకోలేదు కాబట్టి అవి ఆక్రమణల కిందకు వస్తాయని సూర్యకళ కొట్టిపారేశారు. బిల్డర్‌కు అనుకూలంగా వ్యవహరించి, భారీగా లబ్ధి పొందారని విమర్శలు వచ్చాయి.

రూ.28 లక్షలు లంచం అడిగారని..

సూర్యకళ సింహాచలం ఈవోగా ఉండగా ఓ భూ వ్యవహారంలో తమను రూ.28 లక్షలు లంచం అడిగారని దేవదాయ శాఖకు ఓ ఫిర్యాదు అందింది. కైలాసపురం డీఎల్‌బీ క్వార్టర్స్ సమీపాన ఉన్న మధుసూదన్‌నగర్‌లో సర్వే నంబర్లు 289/పి, 290/పి, 291/పిలో 13.5 ఎకరాలు కొనుగోలు చేశామంటూ మాధవ్ హిల్స్ ఓనర్స్ అసోసియేషన్ క్లయిమ్ చేయగా, ఆ భూమి తమదనేది దేవస్థానం వాదన. దీనిపై కోర్టులో స్టే మంజూరైంది. దాని ప్రకారం అందులో ఎవరూ పనులు చేపట్టకూడదు. ఆ భూమి విలువ ఫిర్యాదు సమయం నాటికి రూ.250 కోట్లు. అయితే, స్టే ఉండగానే సొసైటీ ప్రతినిధులు ఆ భూమిని చదును చేశారు. ఈ విషయం తెలిసి దేవస్థానం సిబ్బంది అడ్డుకున్నారు. వెంటనే స్టే ఉల్లంఘన కేసు వేయాల్సి ఉంది. సొసైటీకి మేలు చేసేందుకు సిబ్బంది మిన్నకున్నారు. ఈ భూ వివాదంలో అనుకూలంగా వ్యవహరించడానికి సూర్యకళ రూ.28 లక్షలు లంచం డిమాండ్ చేశారంటూ ఆ సొసైటీ కార్యదర్శి ఆర్.వెంకటేశ్వరరావు అప్పటి దేవదాయ శాఖ కమిషనర్ హరి జవహర్‌లాల్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై దేవదాయ శాఖ ఆర్‌జేసీ సురేశ్‌బాబు విశాఖ వచ్చి విచారణ నిర్వహించారు. లంచం సొమ్ముతో నర్సీపట్నం ప్రాంతంలో వ్యవసాయ భూములు కొన్నారని అప్పట్లోనే ప్రచారం జరిగింది.

ఆమెపై ఎంత అభిమానమో..!

అప్పట్లో వైసీపీ నాయకులు దేవదాయ శాఖలో తమకు అనుకూలంగా పనిచేసే అధికారులను నియమించుకున్నారు. ఒకరు ఆ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కాళింగిరి శాంతి కాగా, మరొకరు సూర్యకళ. ఈమె డిప్యుటేషన్‌పై సింహాచలానికి వచ్చారు. ఇక్కడ వైసీపీ నేతలకు సహకరించారనే ఉద్దేశంతో అప్పటి మంత్రి బొత్స సత్యనారాయణ కుటుంబం ఆమెను విజయనగరం ఆర్‌డీవోగా బదిలీ చేయించుకుంది. అక్కడ కూడా గత ఎన్నికలకు ముందు భోగాపురం తదితర ప్రాంతాల్లో అసైన్డ్ భూములను ఫ్రీహోల్డ్ చేసి నాయకులకు లబ్ధి చేకూర్చారనే ఆరోపణలు వచ్చాయి.

ఎవరు సిఫారసు చేశారో...?

విజయనగరం ఆర్‌డీవోగా ఉన్న ఆమెను కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత విజయవాడలో ఏపీఎంఐడీసీ జనరల్ మేనేజర్‌గా సూర్యకళను నియమించారు. సాధారణంగా ఇలాంటి పోస్టుల్లో ఇంజనీరింగ్, ఫార్మసీకి చెందిన అధికారులు ఉంటారు. కానీ ఏరికోరి ఆమెను తీసుకువచ్చి కూర్చోబెట్టారు. ఎవరు ఫిర్యాదుచేశారో గానీ ఆమె వ్యవహారాలపై ఏసీబీ అధికారులు గుట్టుగా సోదాలు నిర్వహించారు. భారీగా ఆస్తులు బయటపడితే ప్రెస్‌మీట్ పెట్టి ఆ వివరాలు వెల్లడిస్తారు. ఈమె విషయంలో అలా చేయలేదు. ముక్తసరిగా నాలుగు వాక్యాలతో ఏసీబీ అధికారులు ప్రెస్‌నోట్ విడుదల చేశారు. అక్కడ కూడా ఆమెకు గాడ్‌ఫాదర్ అధికారులు అండగా నిలిచారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంత ఆలస్యమైనా అవినీతి అధికారిణిని అరెస్టు చేశారంటూ ఆమె బాధితులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

దేశం కోసం.. అందరం!

(మొదటి పేజీ తరువాయి)

దర్శించుకున్నారు. శాంతికి చిహ్నంగా శ్రీసత్యసాయి యూనివర్సల్ జ్యోతిని వెలిగించారు. అనంతరం పూర్ణచంద్ర ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. సత్యసాయి సేవలను స్మరించుకున్నారు. సత్యసాయి బోధనలు విశ్వశాంతికి మార్గదర్శకాలని రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే పంచ సూత్రాలే మానవాళికి పాఠ్యాంశాలని ఆయన ప్రవచించారని గుర్తు చేశారు. అవే జీవిత పరమార్థాలని రాష్ట్రపతి పేర్కొన్నారు. సత్యసాయి బోధించిన మానవ విలువలు అన్ని సంస్కృతులకు, అన్ని కాలాలకు సరిపోతాయని అన్నారు. "మానవ సేవే మాధవ సేవ అన్న సత్యసాయి బోధనలు స్ఫూర్తిదాయకం. మన సాధువులు, రుషులు వారి చర్యలు, మాటల ద్వారా సమాజానికి మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నారు. అటువంటి గొప్ప వ్యక్తులలో సత్యసాయిబాబాది ప్రత్యేక స్థానం. ఆధ్యాత్మికతను ప్రజా సంక్షేమం వైపు మళ్లించిన మహనీయుడు. వందలాది కరువు పీడిత గ్రామాలకు తాగునీటిని అందించడం బాబా దార్శనికతకు నిదర్శనం" అని రాష్ట్రపతి కొనియాడారు.

విద్యకు విలువలు తోడైతేనే సార్థకత

విద్యార్థులకు అత్యుత్తమ నాణ్యతగల ఉచిత విద్యను శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్టు అందిస్తోందని ముర్ము గుర్తు చేశారు. విలువలు పెంపొందించినప్పుడే ఆ విద్యకు సార్థకత ఉంటుందన్న భావన సత్యసాయి విద్యావిధానంలో ఉందని అన్నారు. "క్యారెక్టర్ ఈజ్ బెస్ట్ క్వాలిటీ. విద్యతోపాటు స్వభావ నిర్మాణం అత్యంత ముఖ్యం. ఇది సత్యసాయి సెంట్రల్ ట్రస్టు అందిస్తున్న నాణ్యమైన, నిష్కామ విద్య" అని ముర్ము పేర్కొన్నారు. 1969లో ప్రత్యేక మహిళా క్యాంపస్ ప్రారంభించడం బాబాకు నారీ శక్తిపై ఉన్న దూరదృష్టిని తెలియజేస్తోందని కొనియాడారు. లవ్ ఆల్.. సర్వ్ ఆల్ అనే సత్యసాయి సందేశం విశ్వవ్యాప్తం, శాశ్వతం అని అన్నారు. రెండేళ్లుగా తాను సత్యసాయి మహాసమాధి దర్శనానికి వస్తున్నానని, ప్రశాంతి నిలయానికి వస్తే మానసిక ప్రశాంత చేకూరుతోందని అన్నారు.



పుట్టపర్తి విమానాశ్రయంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు స్వాగతం పలుకుతున్న సీఎం చంద్రబాబు, నారా లోకేశ్



సత్యసాయి విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేస్తున్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, చిత్రంలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

అరటి రైతులు నష్టపోకుండా చర్యలు

రైల్వే వ్యాగన్లలో రవాణాకు ప్రణాళికలు

- ముంబై, కోల్‌కతా మార్కెట్లలో విక్రయం
- మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోళ్లు
- తడిసిన పత్తినీ కొనాలి: సీఎం చంద్రబాబు ఆదేశాలు
- పుట్టపర్తి నుంచి అధికారులతో టెలికాన్ఫరెన్స్

అమరావతి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): రాయలసీమలో రైతులు పండించిన అరటిని ముంబై, కోల్‌కత్తా వంటి పెద్ద మార్కెట్లకు తరలించి, విక్రయించేలా చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. శనివారం పుట్టపర్తి నుంచి ఆయన.. అరటి ధరలు, పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లపై సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'అరటి ధరలు, కొనుగోళ్లపై ప్రతి రోజూ వ్యాపారులతో సమావేశాలు నిర్వహించాలి. మహారాష్ట్ర వంటి ప్రాంతాల్లో ఉన్న మార్కెట్లకు అరటి లోడుతో కూడిన రైల్వే వ్యాగన్లను పంపేందుకు చర్యలు తీసుకోవాలి. రాయలసీమలో 40వేల హెక్టార్లలో అరటి ఉత్పత్తి అవుతోంది. డిసెంబరులో మొదటి వారం నుంచి అరటి ధరలు మళ్లీ పెరిగే అవకాశం ఉంది. సీమలో పండిన అరటిని రవాణా చేసేందుకు ఓ ఏజెన్సీ ముందుకు వచ్చింది. అప్పటి వరకూ అరటి రైతులు నష్టపోకుండా తక్షణం చర్యలు చేపట్టాలి. ఎప్పటికప్పుడు అరటిని రవాణా చేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలి' అని ఆదేశించారు. అలాగే, మొక్కజొన్న రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని సీఎం నిర్దేశించారు. మొక్కజొన్నకు మద్దతు ధర కంటే తక్కువ రేటు పలుతున్నందున వ్యత్యాసాన్ని ధరల స్థిరీకరణ నిధి ద్వారా చెల్లించే అంశాన్ని పరిశీలించాలన్నారు. ఈ సారి 1.42లక్షల హెక్టార్లలో మొక్కజొన్న సాగైందని, 8.18 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలపగా, 2.04 లక్షల టన్నుల మొక్కజొన్నలను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని సీఎం సూచించారు. ఏజెన్సీల ద్వారా కొనుగోలు చేయించేందుకు ప్రయోగాత్మకంగా వాటి ద్వారా కొనుగోళ్లు చేపట్టాలన్నారు. ఈ విధానం సత్ఫలితాలిస్తే.. సమస్య ఎదురైనప్పుడు ఇదే విధానాన్ని అనుసరించవచ్చని చెప్పారు.

పత్తి కొనుగోళ్లలో వేగం పెంచాలి

రాష్ట్రంలో రాగల మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పత్తి కొనుగోళ్లు వేగవంతం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. రంగుమారిన, తడిసిన పత్తిని కూడా కొనుగోలు చేసేలా చూడాలని స్పష్టం చేశారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా సహించేది లేదన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రతి రోజూ తనిఖీ చేసి, ఎప్పటికప్పుడు రైతులతో మాట్లాడి, సమస్యల్ని పరిష్కరించాలని నిర్దేశించారు. స్లాట్ బుకింగ్ సమస్యను సీసీఐ పరిష్కరించిందని అధికారులు వివరించగా, సమీపంలోని జిన్నింగ్ మిల్లులకే పత్తిని రవాణా చేసేలా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. తేమ శాతం వంటి నిబంధనల కారణంగా పత్తి రైతులు నష్టపోకుండా చూడాలని సూచించారు.

'ఫ్రూట్ కేర్'తో అరటికి మంచి ధర

- ఉద్యాన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు

అమరావతి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): అరటికి స్థానిక మార్కెట్ నుంచి అంతర్జాతీయ స్థాయి వరకూ మంచి ధర పలకడానికి 'ఫ్రూట్ కేర్ యాక్టివిటీస్' చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని ఉద్యాన శాఖ డైరెక్టర్ కె. శ్రీనివాసులు క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. అరటి మార్కెట్‌పై శనివారం ఆయన రాష్ట్ర స్థాయిలో ఎస్‌కే బనాన, ఐఎన్‌ఐ, నోవా, సండ్రియా, వేగ్రో, బంధన్ కంపెనీలలతో సమావేశం నిర్వహించారు. అరటిలో నాణ్యత ఉంటే కిలో రూ.7.50-8 చొప్పున రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నట్లు కంపెనీల ప్రతినిధులు తెలిపారు. నాణ్యత లేని అరటి పండ్లను స్థానిక వ్యాపారులు తక్కువ ధరకు తీసుకుంటున్నట్లు వివరించారు. వచ్చే నెల 15తర్వాత ధర పెరిగే అవకాశం ఉందన్నారు. దీనిపై డైరెక్టర్ మాట్లాడుతూ ప్రతి అరటి రైతూ ఫ్రూట్ కేర్ యాక్టివిటీ అవలంబిస్తే.. నాణ్యత పెరిగి, మార్కెట్‌లో మంచి ధర వస్తుందని చెప్పారు. దూర ప్రాంతాలకు ఎగుమతులు కూడా పెరుగుతాయన్నారు. మంచి రకాల అరటిసాగును ప్రోత్సహించడంతో పాటు, ఫ్రూట్ కేర్ యాక్టివిటీపై రైతుసేవా కేంద్రాల సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

అమెరికాలో తెలుగు టెకీ మృతి

- వచ్చే ఏడాది పెళ్లి.. ఇంతలోనే గుండెపోటు
- ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో విషాదఛాయలు



అమెరికాలో అయ్యప్ప మాల ధరించి పూజలు చేస్తున్న పట్నాల అభయ్(ఫైల్)

జంగారెడ్డిగూడెం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న తెలుగు యువకుడు పట్నాల అభయ్(32) శుక్రవారం గుండెపోటుతో మరణించారు. దీంతో ఆయన స్వస్థలమైన ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణంలో విషాదఛాయలు అలముకున్నాయి. అభయ్ తండ్రి పట్నాల సోమశేఖర్ జంగారెడ్డిగూడెంలోని జడ్పీ బాలుర హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు. సోమశేఖర్, శ్రీదేవి దంపతులకు అభయ్, రాహుల్ అనే ఇద్దరు కుమారులు కాగా, ఇద్దరూ అమెరికాలోనే ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. 14 ఏళ్ల క్రితం ఎంఎస్ చేయడానికి అమెరికా వెళ్లిన అభయ్ చదువు పూర్తయ్యాక అక్కడే సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ ఇల్లు కూడా కొనుక్కున్నారు. 2021లో రాహుల్ కూడా అమెరికా వెళ్లి... అన్న కొన్న ఇంట్లోనే ఉంటున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో అభయ్ స్వదేశానికి పెళ్లి చేద్దామని తల్లిదండ్రులు భావిస్తుండగా.. ఇంతలోనే మరణవార్త రావడంతో తల్లిదండ్రులు గుండెలు పగిలేలా రోధిస్తున్నారు. ఈ నెల 16న అభయ్ సహోద్యోగులైన మరో ముగ్గురితో కలిసి అయ్యప్ప మాల ధరించారు. పక్కనే ఉన్న స్నేహితుడి ఇంటి వద్ద అయ్యప్ప పీఠం ఏర్పాటు చేసుకుని ప్రతిరోజూ పూజలు చేస్తున్నారు. ఈ నెల 21వ తేదీ ఉదయం పదిగంటలకు స్నేహితుడి ఇంటివద్ద మాట్లాడుతుండగానే అభయ్ గుండెపోటుతో కుప్పకూలిపోయారు.

గుంత కనిపించొద్దు



[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేశామని, కానీ తుఫాను ప్రభావంతో మళ్లీ పరిస్థితి చేయి దాటిపోయిందని అధికారులు పేర్కొన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో రహదారి మరమ్మతు పనులు వెంటనే ప్రారంభించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కనీసం డిసెంబరు నాటికి గుంతలు పూడ్చే పనులు చేపట్టాలన్నారు. పనులు వేగంగా జరిగేలా కాంట్రాక్టర్లలో ఉత్సాహం తీసుకురావాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లిస్తామన్న భరోసా ఇవ్వాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రహదారి పనులు దక్కించుకొని, ఇంకా పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను పిలిచి మాట్లాడాలని, అయినా వారు దారికి రాకపోతే నిబంధనల ప్రకారం పనులు రద్దుచేయాలని సీఎం ఆదేశించారు. తుఫాను, వర్షాల ధాటికి దెబ్బతిన్న రహదారులు, వంతెనల పరిస్థితి, తాజా పరిణామాలపై ఆయన చర్చించారు. జిల్లాలవారీగా ఆర్‌అండ్‌బీ సమర్పించిన నివేదికలను ఆయన పరిశీలించారు.

చేసిన మంచి ప్రజలకు చెప్పండి: సీఎం

జగన్ ప్రభుత్వ కాలంలో ఐదేళ్లలో రహదారులను గాలికి వదిలేశారని, కూటమి ప్రభుత్వం వచ్చాక తొలి ఏడాదే గుంతల రహిత రహదారులు లక్ష్యంగా రూ.861 కోట్లతో వాటిని పూడ్చామని, మరో రూ.1,180 కోట్లతో రహదారి పనులను ప్రారంభించామని సీఎం చంద్రబాబు తెలిపారు. వర్షాలు, తుఫానులకు రహదారులు దెబ్బతిన్నాయని ఆయన చెప్పారు. ఏడాది వ్యవధిలో రహదారుల నిర్వహణ కోసం ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు తెలియజెప్పాలని కోరారు. ఇప్పటిదాకా ప్రభుత్వం ఏం చేసిందో, తుఫానుల వల్ల జరిగిన నష్టం ఏపాటిదో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రహదారులపై గుంత కనపడితే వెంటనే పూడ్చివేసేలా అత్యవసర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకొని అమలు చేయాలని ఆదేశించారు. కనీసం డిసెంబరు నెలాఖరు నాటికయినా రహదారి గుంతలను బాగు చేయాలని కోరారు.

టెండర్లు పిలుస్తున్నాం : స్పెషల్ సీఎస్

సీఎం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో రహదారి ప్రాజెక్టుల పరిస్థితి, ప్రతిపాదనలపై కీలక చర్చ జరిగింది. వచ్చే జూన్ నాటికి 14వేల కిలోమీటర్ల రహదారులను అభివృద్ధి చేస్తామని, ఇందుకు ఇప్పటికే రూ.2,500 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలుస్తున్నామని ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఆస్కీ (ప్రత్యేక సహాయం) కింద వచ్చే మరో రూ. 1000 కోట్లతో కలిపి మొత్తం 3500 కోట్లతో ఈ రహదారులను ఆర్ అండ్‌బీ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నట్లు తెలిసింది. కాంట్రాక్టర్లకు అప్పగించిన తర్వాత వివిధ కారణాలతో రద్దయిన 607 కిలోమీటర్ల రహదారుల నిర్వహణ, అభివృద్ధి కోసం మళ్లీ ప్రతిపాదనలు సిద్ధం చేశామని సీఎంకు నివేదించారు. ఈ పనుల విలువ రూ.277 కోట్లని, వచ్చే మూడు రోజుల్లో వీటికి పరిపాలనా అనుమతులు ఇస్తామన్నారు. వర్షాలు, తుఫానుల కారణంగా దారుణంగా దెబ్బతిన్న 9,101 కిలోమీటర్ల రహదారుల నిర్వహణ, మరమ్మతుల కోసం రూ.500 కోట్ల నిధులు కోరుతూ ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపించినట్లు ఆయన సీఎంకు వివరించారు. అనుమతులు వచ్చిన వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని కృష్ణబాబు తెలిపారు. ఆర్‌అండ్‌బీ పనులు చేసే కాంట్రాక్టర్లకు ఇకపై నెలనెలా బిల్లులు చెల్లించేందుకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు ఆయన సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికే రూ.1,900 కోట్ల పెండింగ్ బిల్లులను చెల్లించామని, ఇందులో ప్యాచ్‌వర్క్‌లకు సంబంధించి 400 కోట్ల బిల్లులను ఇటీవలే విడుదల చేశామన్నారు. కాంట్రాక్టర్లతో సోమవారం సమావేశం నిర్వహిస్తామని, పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కోరడంతోపాటు, బిల్లుల విషయంలో వారికి భరోసా కల్పించేందుకుగాను ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. కాగా, సత్యసాయి జిల్లా సహా రాయలసీమలోని ఏడు జిల్లాల పరిధిలో రహదారుల పరిస్థితిపై అధికారులతో కృష్ణబాబు సమీక్ష నిర్వహించారు.

26న చంద్రబాబు సమీక్ష

రాష్ట్రంలో రహదారుల తాజా పరిస్థితి, కొత్తగా ప్రతిపాదించిన ప్రాజెక్టులు, అమలవుతున్న వాటి పురోగతిపై ఈనెల 26వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించనున్నారు. ఇటీవలి కాలంలో రాష్ట్ర పర్యటనకు వచ్చినప్పుడు కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఇచ్చిన హామీల అమలు, కేంద్రంలో వాటి ప్రస్తుత పరిస్థితి, మొంథా తుఫానుకు దెబ్బతిన్న రహదారుల మరమ్మతులకు కేంద్రం నుంచి వివిధ పద్దుల కింద తీసుకురావాల్సిన నిధులు వంటి కీలక అంశాలపై అధికారులతో ఈ భేటీలో సీఎం చర్చించనున్నారు.

వైద్యుల నిర్లక్ష్యంపై సీఎం ఆగ్రహం

- గర్భిణి మరణానికి కారణమైన వారిపై చర్యలు
- బాధితులకు సాయం అందించాలన్న సీఎం

అమరావతి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా రెండు వరుస సంఘటనలు చోటుచేసుకోవడంపై సీఎం చంద్రబాబు స్పందించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో జరిగిన ఘటనలో తాళ్లరేవు మండలం గడిమొగ గ్రామానికి చెందిన 8 నెలల గర్భిణి మల్లేశ్వరి ప్రాణాలు కోల్పోయారు. మల్లేశ్వరికి పాంటాప్రోజోల్ అలెర్జీ ఉందని, హైపర్ టెన్షన్, డయాబెటిస్ కూడా ఉన్నాయని కేస్ షీట్లోనే నమోదు చేసినప్పటికి, వాటిని పరిగణలోకి తీసుకోకుండా నవంబరు 20న మధ్యాహ్నం పీజీ విద్యార్థిని పాంటాప్ ఇంజెక్షన్ ఇచ్చారు. దీని వల్ల పేషెంట్‌కు ఫిట్స్ వచ్చాయి. ఆ తరువాత కార్డియాక్ అరెస్ట్ కావడంతో రాత్రి 10 గంటల సమయంలో ఆమె మరణించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణా లోపం కూడా కారణమని తేలింది. అలాగే, రాజమండ్రి ప్రభుత్వాసుపత్రిలో 55 ఏళ్ల రోగికి గడువు ముగిసిన మందుల్ని నవంబరు 8న అక్కడ ఆస్పత్రి వర్గాలు ఇచ్చాయి. వాటిని ఉపయోగించడంతో రోగి మరింత అనారోగ్యం పాలయ్యారు. ఈ రెండు సంఘటనలపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత వైద్య సిబ్బందిపై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. కాకినాడ జీజీహెచ్‌లో మృతి చెందిన గర్భిణి కుటుంబానికి సాయం అందించాలని సీఎం ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

జనసేన కమిటీల కూర్పుపై కసరత్తు

- నియోజకవర్గాల వారీగా నివేదికలు సేకరణ
- ముఖ్యులు ఇచ్చిన నివేదికలను పరిశీలిస్తున్న అధినేత పవన్



అమరావతి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ కమిటీల్లో మార్పులు చేర్పుల ప్రక్రియను అధినేత పవన్ కల్యాణ్ వేగవంతం చేశారు. కమిటీల నిర్మాణాలు, వాటి కూర్పుపై శనివారం ఉదయం పార్టీ కేంద్ర కార్యాలయం ముఖ్యులకు దిశానిర్దేశం చేశారు. పార్టీ కార్యక్రమాలు నిర్వహణ, కార్యకర్తల మనోభావాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని స్పష్టం చేశారు. జిల్లాల్లో పార్టీ బలోపేతంపై కూడా ముఖ్యులతో చర్చించారు. ముఖ్యంగా నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో బలమైన శ్రేణులున్నాయని, అక్కడ నాయకత్వాన్ని మరింతగా పటిష్టం చేయాలన్నారు. పార్టీ కార్యక్రమాలను పటిష్టంగా, వేగవంతంగా చేయాలన్నారు. అధినేత ఆదేశాలను అనుసరించి పార్టీ కేంద్ర కార్యాలయ బృందం వివిధ నియోజకవర్గాల నుంచి పార్టీ శ్రేణులు, వీర మహిళలతో చర్చలు ప్రారంభించారు. కార్యకర్తలు, శ్రేణుల మనోగతాన్ని, వారి సూచనలను నమోదు చేసుకుంటున్నారు. రాజకీయ, పాలనాపరమైన అంశాలపై క్షేత్రస్థాయిలో ప్రజల్లో ఉన్న అభిప్రాయాలు కూడా పార్టీ శ్రేణులతో పాటు వివిధ మార్గాల నుంచి సేకరిస్తున్నారు. కొన్ని జిల్లాల నుంచి ఇప్పటికే సేకరించిన నివేదికలను అధినేత పవన్ దృష్టిలో పెట్టారు. వాటిని నిశితంగా పరిశీలిస్తున్న పవన్ కల్యాణ్.... అన్ని నియోజకవర్గాల నుంచి పార్టీ శ్రేణులు, వీర మహిళలతో చర్చించి నివేదికలు ఇవ్వాలని కేంద్ర కార్యాలయ ముఖ్యులకు స్పష్టం చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ నుంచి జిల్లా, మండల, రాష్ట్రస్థాయి కమిటీల వరకూ నిర్మాణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.



ఒకే వేదికపై జగన్, కేటీఆర్!

బెంగళూరులో అశ్వ క్రీడా పోటీలకు హాజరు

బెంగళూరు/అమరావతి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బెంగళూరులో భేటీ అయ్యారు. ఒక క్రీడా కార్యక్రమంలో ఇద్దరూ వేదిక పంచుకున్నారు. శనివారం బెంగళూరులో జరిగిన 'సర్జ్ ఈక్వెస్ట్రియల్ లీగ్' (అశ్వక్రీడ) ఫైనల్ పోటీలకు వీరిద్దరూ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు తాజా రాజకీయ పరిణామాలపైనా చర్చించుకున్నట్లు తెలుస్తోంది.

నెల్లూరులో వైసీపీకి ఝలక్!

- మేయర్‌పై అవిశ్వాసానికి సిద్ధమవుతున్న టీడీపీ
- మంత్రి నారాయణ నేతృత్వంలో రేపు సమావేశం?



మేయర్ స్రవంతి

నెల్లూరు (సిటీ), నవంబరు 22(ఆంధ్రజ్యోతి): నెల్లూరు మేయర్ వైసీపీకి చెందిన పొట్లూరి స్రవంతిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు టీడీపీ నేతలు సిద్ధమవుతున్నారు. ఆమె బాధ్యతలు స్వీకరించి నాలుగేళ్లు పూర్తి కావడంతో అవిశ్వాసం పెట్టడానికి చట్టపరంగా మార్గం సుగమమయ్యింది. ఈ నేపథ్యంలో మంత్రి పొంగూరు నారాయణ నేతృత్వంలో కార్పొరేటర్లు, నెల్లూరు సిటీ, రూరల్ నియోజకవర్గాల ముఖ్య నేతలు ఆదివారం సమావేశం కానున్నారు. అవిశ్వాసానికి అనుకూలంగా కార్పొరేటర్ల సంతకాలను ఈ సమావేశంలో సేకరించనున్నారని తెలిసింది. వాటిని సోమవారం ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లాకు అందచేయడానికి టీడీపీ నాయత్వకం సిద్ధమైందని సమాచారం. ఇందులో భాగంగానే శనివారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన రెండు నియోజకవర్గాల ముఖ్య నేతలు సమావేశమయ్యారు. నెల్లూరు నగరపాలక సంస్థలో మొత్తం 54 మంది కార్పొరేటర్లు ఉండగా ఒకరు రాజీనామా చేశారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీ కలుపుకొని మొత్తం 58 ఓట్లు ఉన్నాయి. వైసీపీ తటస్థ ఓటరును తీసేస్తే మిగిలిన 57 ఓట్లలో 43 టీడీపీకి ఉండగా... వైసీపీకి 14 ఓట్లు మిగిలాయి.

మద్యం కేసులో బెయిల్ ఇవ్వండి

- హైకోర్టును ఆశ్రయించిన సజ్జల శ్రీధర్‌రెడ్డి

అమరావతి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మద్యం కుంభకోణం కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ నిందితుడు సజ్జల శ్రీధర్‌రెడ్డి(ఏ6) దాఖలు చేసిన పిటిషన్ శనివారం హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలు సమర్పించాలని సీఐడీని ఆదేశించింది. తదుపరి విచారణను ఈనెల 28కి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి శనివారం ఉత్తర్వులు ఇచ్చారు.

రాష్ట్రానికి రెవెన్యూ లోటు పోటు

- అక్టోబరులో 144 శాతానికి చేరిక

అమరావతి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూలోటు రోజురోజుకూ పెరుగుతోంది. 2025-26లో రూ.33,185 కోట్ల రెవెన్యూ లోటు ఉంటుందని ప్రభుత్వం బడ్జెట్ పుస్తకాల్లో అంచనా వేసింది. కానీ, ఈ లోటు ప్రతి నెలా పెరుగుతోంది. ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు ఆరు నెలల్లో లోటు 140 శాతానికి చేరగా, అక్టోబరులో 144 శాతానికి చేరుకుందని 'కాగ్' తన నివేదికలో పేర్కొంది. అక్టోబరు నాటికి రాష్ట్ర ఖజానా రూ.47,805 కోట్ల రెవెన్యూ లోటుతో ఉంది. రెవెన్యూ ఆదాయం రూ.2.17 లక్షల కోట్లు వస్తుందని ప్రభుత్వం అంచనా వేయగా, అక్టోబరు నాటికి ఈ అంచనాల్లో 42 శాతం సాధించారు. ఏడు నెలల్లో ఖజానాకు రూ.91,638 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ ఏడు నెలల్లో రూ.30,170 కోట్ల జీఎస్టీ వసూలైంది. ఏడాది మొత్తానికి అంచనా వేసిన రూ.57,477 కోట్లలో ఇది 52.49 శాతం. రిజిస్ట్రేషన్ల శాఖకు రూ.6,227 కోట్లు, సేల్స్ ట్యాక్స్ ద్వారా రూ.10,249 కోట్లు, ఎక్సైజ్ సుంకాల ద్వారా రూ.9,998 కోట్లు వచ్చాయి.

కల్తీ నెయ్యి ముడుపులు ఎవరికి చేరాయి?

వాటిలో వైవీ సుబ్బారెడ్డి వాటా ఎంత?

- ఢిల్లీలో సిట్ మకాం.. హవాలా ఏజెంట్ల విచారణ
- ప్రీమియర్ డెయిరీ చిన్న అప్పన్నకు ఇచ్చిన ముడుపులపై ఆరా



తిరుపతి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కల్తీ నెయ్యి కేసులో టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్నకు అందిన ముడుపులు, అవి ఎవరికి చేరాయి అన్న అంశంపై సిట్ లోతుగా దర్యాప్తు చేస్తోంది. అందులో భాగంగా సిట్ అధికారుల బృందం గత రెండు రోజులుగా ఢిల్లీలో మకాం వేసింది. ప్రీమియర్ డెయిరీ నుంచీ చిన్న అప్పన్నకు రెండు విడతలుగా ముడుపులు ముట్టినట్టు సిట్ ఇదివరకే గుర్తించిన సంగతి తెలిసిందే. వాటిలో కొంతగానీ, పూర్తిగా గానీ వైవీ సుబ్బారెడ్డికి చేరాయా అన్న దానిపై సిట్ దృష్టి సారించింది. ఇటీవల కస్టడీలో చిన్న అప్పన్నను ఐదు రోజుల పాటు ప్రశ్నించినప్పటికీ ఉపయోగపడే సమాచారమేదీ లభించలేదు. ముఖ్యంగా నాటి వైవీ సుబ్బారెడ్డికి ముడుపులు ముట్టాయా? లేదా; అన్నది తేల్చే ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో సిట్ ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించింది. చిన్న అప్పన్నకు ముడుపులు అందించిన హవాలా ఏజంట్ల నుంచే సమాచారం రాబట్టేందుకు యత్నిస్తున్నట్టు తెలిసింది. దీనికోసం సిట్ అధికారుల బృందం ఢిల్లీలో గత రెండు రోజులుగా మకాం వేసి హవాలా ఏజంట్లను విచారిస్తున్నట్టు సమాచారం. చిన్న అప్పన్నకు ఇచ్చిన ముడుపులు తర్వాత ఎవరికి చేరాయి అన్న దానిపై ఆరా తీస్తున్నారు. ముడుపులు పూర్తిగా, లేదా కొంత మేర వైవీ సుబ్బారెడ్డికి చేరి ఉంటాయని సిట్ అనుమానిస్తోంది. వైవీ పీఏ కాబట్టే టీటీడీ వ్యవహారాల్లో చిన్న అప్పన్న జోక్యం చేసుకోగలిగాడని సిట్ విశ్వసిస్తోంది. రూ. కోట్ల విలువైన నెయ్యి సరఫరాను ప్రభావితం చేయాలంటే చిన్న అప్పన్న స్వతంత్రంగా చేయలేడని, వైవీ సుబ్బారెడ్డికి తెలియకుండా ఆ స్థాయిలో దందా చేయగలిగే అవకాశం లేదని సిట్ భావిస్తోంది. ఒకవేళ వైవీ సుబ్బారెడ్డికి చేరని పక్షంలో ఆ ముడుపులు ఏమయ్యాయి? అన్నది కూడా తేల్చాల్సి వుంది. ఇప్పటికే కీలక వ్యక్తుల్ని విచారించడం పూర్తవడంతో కల్తీ నెయ్యి కేసు దర్యాప్తు కూడా దాదాపు ముగిసినట్టు సమాచారం. ఒక బృందం చిన్న అప్పన్నకు ముడుపులపై ఆరా తీస్తుండగా, మిగిలిన బృందాలు తదుపరి చార్జిషీటుపై కసరత్తు మొదలుపెట్టినట్టు తెలిసింది.

కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు

- జగన్ హయాంలో 41 శాతం అవే.. సిట్ గుర్తింపు
- టీటీడీకి రూ. 250 కోట్ల కల్తీ నెయ్యి సరఫరా
- హిందూ మతానికి చెడ్డపేరు తేవడమే వారి లక్ష్యం: టీటీడీ చైర్మన్

తిరుమల, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): తిరుమల కల్తీ నెయ్యి విషయంలో మరో షాకింగ్ విషయం బయటపడింది. జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్లలో తిరుమలలో భక్తులు కొనుగోలు చేసిన లడ్డూల్లో 20.1 కోట్ల లడ్డూలు(41 శాతం) కల్తీ నెయ్యితోనే తయారైనట్టు సిట్ గుర్తించింది. 2019 నుంచి 2024 మధ్య కాలంలో 48.76 కోట్ల లడ్డూలు తయారయ్యాయి. వీటితో పాటు అన్నప్రసాదాల తయారీకి టీటీడీ 1.61 కోట్ల కిలోల నెయ్యిని వినియోగించింది. ఈ నెయ్యిలో 68 లక్షల కిలోలు భోలేబాబా, దాని అనుబంధ సంస్థలు సరఫరా చేశాయి. ఈ సంస్థలు పామాయిల్, వివిధ రకాల రసాయనాలు కలిపిన కల్తీ నెయ్యిని టీటీడీకి సరఫరా చేసినట్లు ఇప్పటికే సిట్ తేల్చింది. దీని విలువ దాదాపు రూ. 250 కోట్లు. "హిందూమతాన్ని అందరూ అసహ్యించుకునేలా చేయడమే గత పాలకుల లక్ష్యం. స్వామి సొమ్మును దోచుకోవడానికి కల్తీ నెయ్యిని కొన్నారు. ఇది తెలిసి చేసిన తప్పే. ఇష్టానుసారంగా టికెట్లు కూడా అమ్ముకున్నారు. వారు చేసిన అక్రమాలన్నీ ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి' అని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు 'ఆంధ్రజ్యోతి' వద్ద వ్యాఖ్యానించారు.

వైసీపీ డ్రగ్స్ దందా: ఉండవల్లి శ్రీదేవి

అమరావతి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): 'వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని డ్రగ్స్ మయం చేశారు. దేశంలో ఎక్కడ డ్రగ్స్ పట్టుబడినా మూలాలు ఏపీలోనే దొరికేవి' అంటూ ఏపీ మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి విమర్శించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. 'వైసీపీ యువతను మత్తుకు బానిసలు చేసి వారి జీవితాలను నాశనం చేసింది. అధికారం పోయినా వైసీపీ తన డ్రగ్స్ దందా మాత్రం మానడం లేదు. వైసీపీ విద్యార్థి విభాగం విశాఖ జిల్లా అధ్యక్షుడు కొండారెడ్డి ఇంజనీరింగ్ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయిస్తుండగా ఈగల్ టీం అరెస్టు చేసింది.

నాన్నా.. రేపు నా విన్యాసాలను చూడు!

» తండ్రి జగన్నాథ్‌తో పైలట్ నమాంశ్ స్యాల్ చివరిమాటలు


జగన్నాథ్

న్యూఢిల్లీ, నవంబరు 22: 'నాన్నా.. రేపు యుద్ధవిమానంతో నేను చేసే విన్యాసాలను టీవీలోగానీ, యూట్యూబ్‌లో గానీ చూడు'.. తేజస్‌ను నడిపిన పైలట్ నమాంశ్ స్యాల్ ప్రదర్శనకు ముందురోజు తన తండ్రి జగన్నాథ్‌తో మాట్లాడిన ఆఖరి మాటలివి!! శుక్రవారం సాయంత్రం 4గంటలకు కుమారుడి ప్రదర్శనను తిలకించేందుకు ఆ తండ్రి యూట్యూబ్‌లో వెతుకుతుండగా విమానం కూలిపోయిందన్న వార్త తెలిసింది. కంగారుపడిన ఆయన వెంటనే ఐఏఎఫ్ వింగ్ కమాండర్ అయిన తన కోడలి(నమాంశ్ భార్య)కి ఫోన్ చేశారు. పూర్తి వివరాలు ఇంకా తెలియని గందరగోళ స్థితిలో కొద్దిసేపటికే ఆయన ఇంటికి ఆరుగురు ఐఏఎఫ్ అధికారులు వచ్చారు. వారిద్వారే తన కుమారుడు నమాంశ్ ఇక లేడనే చేదు నిజం జగన్నాథ్‌కు తెలిసింది. దుబాయ్ ఎయిర్ షోలో శుక్రవారం ఐఏఎఫ్‌కు చెందిన తేలికపాటి యుద్ధ విమానం తేజస్ ఎమ్‌కే-1 కూలి పైలట్ నమాంశ్ తీవ్ర గాయాలతో మృతిచెందారు.

అయోధ్య రామ మందిరం పనులు సంపూర్ణం

అయోధ్య, నవంబరు 22: అయోధ్యలో శ్రీరామ మందిరం పనులు సంపూర్ణమయ్యాయి. ఈ నెల 25న ప్రధాని మోదీ ఆలయ శిఖరంపై 191 అడుగుల ఎత్తున్న కాషాయ ధ్వజాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ నేపథ్యంలో మందిరం తాజా చిత్రాలను ఆలయ ట్రస్టు విడుదల చేసింది. ధ్వజారోహణ ఉత్సవానికి సంబంధించి ఇంజినీర్లు, పురోహితులు కొన్ని రోజులుగా రిహార్సల్లు జరిపారు. ప్రపంచంలోని కోట్లాది మంది హిందువులకు ఇది ఆధ్యాత్మికంగా అద్భుతమైన సందర్భమని ఆలయ ట్రస్టు పేర్కొంది. గత కొన్నేళ్లుగా అయోధ్య ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా వెలుగొందుతోంది. 2020లో 60లక్షల మంది పర్యాటకులు రాగా, ఈ ఏడాది జనవరి నుంచి జూన్ మధ్యన ఏకంగా 23కోట్ల మంది రావడం విశేషం. డిసెంబరు నాటికి 50కోట్ల మంది వస్తారన్న అంచనాలు ఉన్నాయి.

సచివాలయాల్లో 'శంకర్ దాదాలు'!

నకిలీ సర్టిఫికెట్లతో 1200 మందికి 'యానిమల్ హజ్బెండరీ అసిస్టెంట్' పోస్టులు

(గుంటూరు-ఆంధ్రజ్యోతి)

రాష్ట్రంలోని కొన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో యానిమల్ హజ్బెండరీ అసిస్టెంట్ల గురించి తెలిస్తే.. చిరంజీవి నటించిన 'శంకర్‌దాదా' సినిమా గుర్తుకురాకమానదు. సినిమాలో శంకర్‌దాదా అర్హత లేకుండానే డాక్టర్ అవతారం ఎత్తినట్లు.. వైద్యం రాకున్నా.. అర్హత లేకున్నా.. నకిలీ సర్టిఫికెట్లతో యానిమల్ హజ్బెండరీ అసిస్టెంట్లు కూడా ఇప్పుడు 'శంకర్‌దాదాలు'గా అవతరించారు. సినిమా వినోదం పండిస్తే.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వీరి నియామకంతో ప్రభుత్వ ఉద్యోగాల ఎంపిక తీరే అభాసుపాలైంది!. వివరాలివీ.. రాష్ట్రంలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో సుమారు 1200 మంది నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందినట్లు వెలుగులోకి వచ్చింది. సచివాలయాల్లో పశు సంవర్థక శాఖ విధులు నిర్వర్తించే యానిమల్ హజ్బెండరీ అసిస్టెంట్ పేరుతో పని చేస్తున్న వారిలో ఎక్కువ మంది నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందినట్లు అధికారులు గుర్తించారు. రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ ఈ విషయాలను అధికారికంగా వెల్లడించటం సంచలనం కలిగిస్తోంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో మామూళ్లు తీసుకుని అనర్హులకు గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగాలు ఇచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. పశు సంవర్థక శాఖ విధులు నిర్వర్తించడానికి ఉద్దేశించిన యానిమల్ హజ్బెండరీ అసిస్టెంట్ పోస్టులను కూడా వేల సంఖ్య లో భర్తీ చేశారు. ఈ పోస్టు పొందాలంటే పది, ఇంటర్ పూర్తి చేసిన అభ్యర్థులు రెండు సంవత్సరాల పాటు వ్యవధి ఉండే డిప్లొమా పూర్తి చేయాల్సి ఉంది. డిప్లొమా ఇన్ డైరీ సైన్స్, అడ్వాన్స్‌డ్ డిప్లమా ఇన్ వెటర్నరీ ఫిజీషియన్, పెట్ కేర్, వెటర్నరీ అసిస్టెంట్ డిప్లమో, డిప్లమా ఇన్ వెటర్నరీ అసిస్టెంట్ చదివిన వారు అర్హులని అప్పటి ప్రభుత్వం నోటిఫికేషన్‌లో పేర్కొంది. వాస్తవానికి సదరు కోర్సులకు రాష్ట్రంలోని కొన్ని పాలిటెక్నిక్ కాలేజీలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఉద్యోగాల భర్తీ సందర్భంగా ఆయా కాలేజీల్లో చదివిన వారికే ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది. తీరా నోటిఫికేషన్ విడుదల తర్వాత నిబంధనలు సడలించడంతో అనర్హులకు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం దక్కింది. అసలు కళాశాలకే వెళ్లకుండా వెళ్లినట్లుగా చూపించి రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు వెచ్చించి పక్క రాష్ట్రాల నుంచి దొంగ సర్టిఫికెట్స్ కొనుగోలు చేసిన వారు కూడా దరఖాస్తు చేసుకున్నారు. ఉద్యోగ నియామకాల సమయంలో భారీఎత్తున అవినీతి, అక్రమాలు జరగడంతో అధికారులు నకిలీ, దొంగ సర్టిఫికెట్లు తెచ్చుకున్న వారిని కూడా ఎంపిక చేశారు.

చాలా ప్రమాదకరం

రాష్ట్రంలో పాడి పరిశ్రమ మీద ఆధారపడి కొన్ని లక్షల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. గ్రామ, వార్డు సచివాలయాల్లోని యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్ గ్రామ స్థాయిలో పశు వైద్యం చేస్తున్నారు. సంతానోత్పత్తికి అవసరమైన ఇంజక్షన్లు, వ్యాధి నిరోధక టీకాలు వేయటం వారి బాధ్యత. అసలు పశు వైద్యం మీద బొత్తిగా అవగాహన లేని వ్యక్తులు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం వల్ల పశువుల్లో హాని కరమైన పరిస్థితి ఏర్పడుతుంది. ఇలాంటి వ్యక్తుల వల్ల మూగ జీవాలకు తీవ్రమైన హాని జరుగుతుందని పశు వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అటువంటి పశువుల ద్వారా ఉత్పన్నమయ్యే పాలు, మాంసం కూడా మానవ సమాజానికి హాని కలిగిస్తుందంటున్నారు.

వెటర్నరీ కౌన్సిల్ సీరియస్

ఈ వ్యవహారంపై రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ సీరియస్‌గా ఉంది. అర్హతలేని వ్యక్తులు నకిలీ సర్టిఫికెట్లతో చేసే వైద్యం వల్ల సంభవించే దుష్పరిణామాలపై కౌన్సిల్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. దీనిపై రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్ పారా లక్ష్మయ్య మాట్లాడుతూ 1200 మంది నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందిన విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

సింథటిక్ డ్రగ్స్ మహా ప్రమాదం

ప్రపంచ ఉగ్రవాదానికి దాంతోనే ఊపిరి

» వాటి ఆర్థిక మూలాలను దెబ్బ తీయాలి

» జీ20 సదస్సులో మోదీ పిలుపు


జీ20 సదస్సు కోసం వెళ్లిన ప్రధాని మోదీకి దక్షిణాఫ్రికాలోని సాంస్కృతిక బృందం స్వాగతం

జోహాన్నెస్‌బర్గ్, నవంబరు 22: ఉగ్రవాదం-మాదకద్రవ్యాల వెన్ను విరిచేందుకు జీ-20 ఉమ్మడిగా కృషి చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఫెంటానిల్ లాంటి సింథటిక్ డ్రగ్స్ సరఫరా, వినియోగం శరవేగంగా విస్తరిస్తోందని, ఉగ్రవాదానికి ఇంధనంగా పనిచేస్తున్న ఈ సమస్యను సత్వరమే అరికట్టాల్సి ఉందని చెప్పారు. ఫెంటానిల్ లాంటి సింథటిక్ డ్రగ్స్ వల్ల ప్రజారోగ్యం దెబ్బతినడమే కాకుండా, సమాజంలో సుస్థిరత ప్రమాదంలో పడుతుందని, ప్రపంచ భద్రతకు ముప్పు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఇక్కడ జీ20 సదస్సులో ప్రసంగించారు. ఉగ్రవాదం-మాదకద్రవ్యాల నెట్‌వర్క్ వెన్ను విరిచేందుకు జీ20 దేశాల ఆర్థిక, పాలన, భద్రత వ్యవస్థలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నెట్‌వర్క్ మధ్య నిధుల సరఫరా జరగకుండా చూడాలని, ఉగ్రవాద సంస్థలకు ఫండింగ్ అందకుండా చూడాలని పిలుపునిచ్చారు. ప్రపంచదేశాలన్నీ కలిసికట్టుగా పనిచేస్తేనే ఇది సాధ్యమవుతుందని చెప్పారు. ఈ సదస్సులో మోదీ నాలుగు అంశాలను ప్రతిపాదించారు. అందులో ఉగ్రవాదం-మాదకద్రవ్యాల నెట్‌వర్క్ మొదటి అంశం. ప్రపంచంలోని అన్ని జాతుల జీవన విధానాల్లోని ప్రత్యేకతను కాపాడుకుంటూ తర్వాతి తరాలకు అందించే విషయంలోనూ ప్రపంచ దేశాలు శ్రద్ధ చూపాలన్నారు. ఆఫ్రికా దేశాల ప్రజల నైపుణ్యాన్ని ప్రపంచ అవసరాలకు తగ్గట్లుగా పెంపొందించే శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. భారత్ పది లక్షల మంది ఆఫ్రికన్ నిపుణులను తయారుచేసే బాధ్యతను తీసుకుంటుందని చెప్పారు. జీ20 దేశాలు ప్రకృతి విపత్తులు, ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధంగా అంతర్జాతీయ ఆరోగ్య రక్షణ వ్యవస్థలను రూపొందించాలని కోరారు. సూడాన్, కాంగో, పాలస్తీనా, ఉక్రెయిన్‌లలో శాంతి కోసం భారతదేశం పని చేస్తుందని ప్రకటించారు. శుక్రవారం రాత్రి ఆయన జోహాన్నెస్‌బర్గ్‌లో ప్రవాస భారతీయులను కలిశారు. శనివారం బ్రిటన్ ప్రధాని స్టార్మర్‌తో ఐరాస సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్‌తో సమావేశం అయ్యారు. ఆస్ట్రేలియా, కెనడా ప్రధాన మంత్రులతో ఒకేసారి సమావేశమయ్యారు.

అమెరికా అడ్డుకున్నా...

జీ20 దేశాధినేతల సమావేశంలో శనివారం ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ తీర్మానాన్ని అడ్డుకొనేందుకు అమెరికా చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అమెరికా జీ20లో సభ్యురాలైనా ఈ సమావేశానికి రాలేదు. దక్షిణాఫ్రికాలోని తెల్లజాతి రైతుల మీద ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి అమెరికాకు నచ్చడం లేదు. పైగా జీ20 తీర్మానంలోని భాష అమెరికాకు అభ్యంతరకరంగా ఉంది. ఈ కారణంగా జీ20 సదస్సుకు వెళ్లొద్దని అమెరికా ప్రతినిధులను ట్రంప్ ఆదేశించారు. జీ20 తీర్మానం ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాలకు భారంగా మారిన కాంగో, పాలస్తీనా, ఉక్రెయిన్ తదితర యుద్ధాలను, అంతర్యుద్ధాలను పరిష్కరించేందుకు జీ20 దేశాలు చొరవ తీసుకుంటాయి. పర్యావరణ సమస్య మీద శాస్త్రీయ డేటా ఉన్నప్పటికీ దాన్ని ట్రంప్ వ్యతిరేకిస్తున్నారు. జీ20 దేశాలు మాత్రం డేటా మీద విశ్వాసాన్ని ఉంచి నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా సాధించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తాయి. వర్ధమాన దేశాల అప్పుల సమస్య పరిష్కారానికి కూడా మార్గాలను అన్వేషిస్తాయి. వర్ధమాన దేశాలను కేవలం ఖనిజం ఎగుమతి దేశాలుగా మాత్రమే చూడకుండా వెలికితీసే దేశంలోనే విలువను జోడించే ప్రయత్నం చేస్తారు. అంటే, గనుల దగ్గరే అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి సహకరిస్తారు.

బెంగాల్‌లో 66% పెరిగిన ఓటర్లు

బంగ్లా సరిహద్దు జిల్లాల్లో భారీ పెరుగుదల

న్యూఢిల్లీ/కోల్‌కతా, నవంబరు 22: పశ్చిమబెంగాల్‌లో గత 23 ఏళ్లలో ఓటర్ల సంఖ్య 66% పెరిగింది. ఎన్నికల కమిషన్(ఈసీ) చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే(సర్) ద్వారా ఈ విషయం వెల్లడైంది. 2002లో పశ్చిమబెంగాల్ మొత్తం ఓటర్ల సంఖ్య 4.58 కోట్లు ఉండగా, అది 2025 నాటికి 7.63 కోట్లకు పెరిగింది. 2002లో ఓటర్ల సవరణ చేపట్టినప్పుడు పశ్చిమబెంగాల్‌లో 18 జిల్లాలు మాత్రమే ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య 23కు పెరిగింది. ఓటర్ల సంఖ్య భారీగా పెరిగిన మొదటి పది జిల్లాల్లో 9 బంగ్లాదేశ్ సరిహద్దులోనే ఉండటం గమనార్హం. అక్కడి నుంచి ముస్లింలు భారీగా దేశంలోకి చొరబడ్డారనేందుకు ఇదే ఆధారమని బీజేపీ పేర్కొనగా, అక్కడ హింసను తట్టుకోలేక హిందూ శరణార్థులు సరిహద్దు దాటి వచ్చినదానికి ఇది సంకేతమని అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) తెలిపింది. బంగ్లాదేశ్ సరిహద్దు జిల్లాల్లో ఉత్తర దినాజ్‌పూర్(105.49 శాతం), మాల్దా(94.58), ముర్షీదాబాద్(87.65), దక్షిణ 24 పరగణా(83.30), జల్పాయ్‌గురి(82.3), కూచ్‌బెహార్(76.52), ఉత్తర 24 పరగణా(72.18), నాదియా((71.46), దక్షిణ దినాజ్‌పూర్(70.94 శాతం) ఓటర్లు పెరిగారు. ఇక బంగ్లాదేశ్ సరిహద్దులో లేని బిర్‌భూమ్ జిల్లాలోనూ 73.44 శాతం ఓటర్లు పెరగడం గమనార్హం. ఇది ఆందోళనకరమైన అంశమని బీజేపీ సీనియర్ నేత, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు రాహుల్ సిన్హా పేర్కొన్నారు. అయితే, 'బంగ్లాదేశ్‌లో హిందువుల జనాభా 23%(1951లో) నుంచి 8శాతానికి(2022లో) తగ్గింది. వారంతా చైనాకి వెళ్లలేదు. కొంతమంది అసోం, త్రిపురలకు వెళ్లగా, భారీగా పశ్చిమబెంగాల్‌కు వచ్చారు" అని టీఎంసీ అధికార ప్రతినిధి అరూప్ చక్రవర్తి తెలిపారు.

ఇక ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటు

యూజీసీ, ఏఐసీటీఈ, ఎన్‌సీటీఈలు రద్దు

» రానున్న పార్లమెంటు సమావేశాల్లో బిల్లు

న్యూఢిల్లీ, నవంబరు 22: ఉన్నత విద్యా రంగంలో సమూల మార్పులు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా సమీకృత ఉన్నత విద్య నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయనుంది. డిసెంబరు ఒకటో తేదీ నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న పది బిల్లుల్లో ఇందుకు సంబంధించిన బిల్లు కూడా ఉండనుంది. ఇంతవరకు ఉన్న యూజీసీ, ఏఐసీటీఈ, నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీటీఈ)లను రద్దు చేసి వాటి స్థానంలో భారత ఉన్నత విద్యా కమిషన్ (హెచ్‌ఈసీఐ)ని ఏర్పాటు చేయనుంది. ఇంతవరకు యూజీసీ నాన్ టెక్నికల్ విద్యా రంగాన్ని, ఏఐసీటీఈ సాంకేతిక విద్యా రంగాన్ని, ఎన్‌సీటీఈ ఉపాధ్యాయ విద్యారంగాన్ని చూసుకునేవి. ఇకపై ఈ మూడింటినీ హెచ్‌ఈసీఐ పర్యవేక్షించనుంది. వైద్య విద్య, న్యాయ విద్యలను మాత్రం దీని పరిధిలోకి తీసుకొని రాలేదు. హెచ్‌ఈసీఐకి మూడు ప్రధాన బాధ్యతలను ప్రభుత్వం అప్పగించనుంది. నియంత్రణ, అక్రిడిషన్, వృత్తి ప్రమాణాలను నెలకొల్పడం వంటి కర్తవ్యాలను నిర్వహించనుంది. నాలుగో కర్తవ్యమైన నిధులు సమకూర్చడం హెచ్‌ఈసీఐ పరిధిలో ఉండదు. దీనిని సంబంధిత మంత్రిత్వ శాఖలు చూసుకుంటాయి. సెక్యూరిటీస్ మార్కెట్‌కు సంబంధించిన చట్టాలను ఏకీకృతం చేసి సెక్యూరిటీస్ మార్కెట్ కోడ్ బిల్లు (ఎస్ఎంసీ)ను కూడా కేంద్రం పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. సెబీ యాక్ట్-1992, డిపాజిటర్స్ యాక్ట్-1996, సెక్యూరిటీస్ కాంట్రాక్ట్ రెగ్యులేషన్ యాక్ట్-1956లను సమ్మిళితం చేసి కొత్త కోడ్‌ను రూపొందించనుంది.

రెండేళ్ల నుంచే ఉగ్ర కుట్ర

» విచారణలో ఉగ్రవాది ముజమ్మిల్ వాంగ్మూలం.. పాక్ నుంచే ఆదేశాలు వచ్చినట్లు వెల్లడి



న్యూఢిల్లీ/ హైదరాబాద్, నవంబరు 22 (ఆంధ్ర జ్యోతి): దేశంలోని చాలా నగరాల్లో ఏకకాలంలో బాంబు దాడులు చేసేందుకు రెండేళ్ల నుంచే ప్రణాళిక రచించినట్లు ఫరీదాబాద్ ఉగ్ర ముఠాలోని కీలక నిందితుడైన డాక్టర్ ముజమ్మిల్ తెలిపాడు. బాంబుల తయారీ కోసం రెండేళ్ల నుంచి వివిధ ప్రదేశాల నుంచి అమ్మోనియం వంటి ఎరువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇతర వస్తువులు కొనుగోలు చేసినట్లు ఎన్ఐఏ విచారణలో వాంగ్మూలం ఇచ్చాడు. ఈ ముఠాలోని సభ్యులతో పాకిస్థాన్‌కు చెందిన జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థకు చెందిన వ్యక్తులు ఎవరెవరు సంప్రదింపులు జరిపారన్నది కూడా బయటపెట్టినట్లు ఎన్ఐఏ వర్గాలు వెల్లడించాయి. హరియాణాలోని గురుగ్రామ్, నూహ్‌లో ముజమ్మిల్ రూ.3 లక్షలతో 26 క్వింటాళ్ల ఎన్‌పీకే (నైట్రోజన్, పాస్ఫరస్, పొటాషియం) ఎరువులను కొనుగోలు చేయగా, వాటితో బాంబుల తయారీ కోసం ప్రాసెస్ చేసే బాధ్యతను ఉమర్ నబీ(ఎర్రకోట ఆత్మాహుతి బాంబర్)కి అప్పగించినట్లు వెల్లడించాడు. ప్రాసెస్ చేసిన పేలుడు పదార్థాలను నిల్వచేసేందుకు ముజమ్మిల్ ఒక డీప్ ఫ్రీజర్‌ను కొనుగోలు చేశాడు. పదార్థాలను కలిపేందుకు ఒక ఎలక్ట్రిక్ గ్రైండర్‌ను, ఫర్నేస్‌ను కొనుగోలుచేసి అల్ ఫలాహ్ వర్సిటీ పక్కనే ఉన్న ఒక కాలనీలో తనకు తెలిసిన క్యాబ్ డ్రైవర్ ఇంట్లో దాచాడు. బాంబుల తయారీ కోసం ఐదుగురు ఉగ్ర డాక్టర్లు స్వయంగా డబ్బు సమకూర్చినట్లు ముజమ్మిల్ వెల్లడించాడు. ఉమర్ రూ.2 లక్షలు, ముజమ్మిల్ రూ.5 లక్షలు, అదీల్ రూ.8 లక్షలు, ముజఫర్ రూ.6 లక్షలు, షాహీన్ సయీద్ రూ.5 లక్షలు తమ వాటాగా ఇచ్చినట్లు తెలిపాడు. ఈ డబ్బులో నుంచే రూ.6.5 లక్షలతో ముజమ్మిల్ ఒక ఏకే-47 తుపాకీని కొనుగోలు చేశాడు. పాకిస్థాన్ నుంచి తమతో ఎవరెవరు మాట్లాడింది కూడా ముజమ్మిల్ వెల్లడించాడు. తనతో మన్సూర్ అనే వ్యక్తి, ఉమర్‌తో హషీమ్ సంప్రదింపులు జరిపేవాడని, వీరిద్దరు ఇబ్రహీం అనే మరో వ్యక్తి కింద పనిచేసేవారని తెలిపాడు. ఇదిలా ఉండగా, హైదరాబాదీ వైద్యుడు మొహియుద్దీన్‌కు ఆఫ్ఘనిస్థాన్‌లోని ఇస్లామిక్ స్టేట్‌తో సంబంధాలు ఉన్న అబు ఖదీజా అనే వ్యక్తి నుంచి టెలిగ్రామ్ ద్వారా సూచనలు అందేవని, ఆ సూచనల మేరకే తన నివాసంలో రిసిన్ అనే విషం తయారుచేశాడని విచారణలో తేలింది.

జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణానికి 6 దేశాల నుంచి అతిథులు

» సీజేఐ ప్రమాణ స్వీకారానికి విదేశీ బృందం రావడం ఇదే తొలిసారి

» రేపు రాష్ట్రపతి భవన్‌లో కార్యక్రమం



న్యూఢిల్లీ, నవంబరు 22: భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆరు దేశాల నుంచి విదేశీ ప్రతినిధుల బృందం హాజరుకానుంది. సోమవారం రాష్ట్రపతి భవన్‌లో జరిగే ఈ కార్యక్రమంలో నేపాల్, భూటాన్, శ్రీలంక, మారిషస్, కెన్యా దేశాల ప్రధాన న్యాయమూర్తులు పాల్గొననున్నారు. అలాగే మలేసియా నుంచి ఓ బృందం రానుంది. విదేశాలకు చెందిన ఐదుగురు సీజేలు, ఆరుగురు న్యాయమూర్తులతో పాటు వారి కుటుంబ సభ్యులు కలిపి మొత్తం 15 మంది అతిథులు హాజరుకానున్నారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విదేశీ బృందం రానుండటం ఇదే తొలిసారి. అలాగే వీరంతా భారత రాజ్యాంగ దినోత్సవం(నవంబరు26న) కార్యక్రమంలోనూ పాల్గొంటారు.

ఇదీ నేపథ్యం..

జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో మధ్య తరగతి కుటుంబంలో జన్మించారు. హిసార్‌లోని ప్రభుత్వ పీజీ కాలేజీలో డిగ్రీ చదువుకున్నారు. రోహ్‌తక్ లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీ నుంచి 1984లో లా డిగ్రీ అందుకున్నారు. అదే ఏడాది హిసార్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించిన ఆయన న్యాయవాద వృత్తిలో అనతికాలంలోనే రాణించారు. 2000లో 38 ఏళ్ల వయసులో హరియాణా అడ్వకేట్ జనరల్‌గా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. సుప్రీం కోర్టులో పలు రాజ్యాంగ ధర్మాసనాల్లో సభ్యుడిగా ఉన్నారు. ఆర్టికల్ 370 రద్దు నిర్ణయాన్ని సమర్థించిన తీర్పుతో సహా పలు ముఖ్యమైన నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించారు. కాగా, దేశవ్యాప్తంగా వివిధ కోర్టులలో పెండింగ్‌లో ఉన్న 5కోట్లకు పైగా కేసుల పరిష్కారానికి కృషి చేయడం, వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గంగా 'గేమ్ చేంజర్' మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించడానికి సీజేఐగా అత్యంత ప్రాధాన్యం ఇస్తానని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. సోమవారం సీజేఐగా ప్రమాణం చేయనున్న నేపథ్యంలో శనివారం ఆయన తన నివాసంలో మీడియాతో ముచ్చటించారు. న్యాయమూర్తులు, తీర్పులపై ఆన్‌లైన్ ట్రోలింగ్ వంటి విషయాలు తనను ఎప్పుడూ కలవరపెట్టలేదన్నారు. సహేతుకమైన విమర్శలు ఎప్పుడూ ఆమోదయోగ్యమని అన్నారు.

జస్టిస్ గవాయ్ తొలి బౌద్ధ సీజేఐ

పదవీ విరమణ చేయనున్న ప్రస్తుత సీజేఐ జస్టిస్ గవాయ్ న్యాయమూర్తుల నియామకంలో కీలక పాత్ర పోషించారు. సీజేఐగా దాదాపు తన 6 నెలల పదవీ కాలంలో ఎస్సీ కేటగిరికి చెందిన 10 మందిని, బీసీ కేటగిరి నుంచి 11 మందిని దేశంలోని వివిధ హైకోర్టులకు న్యాయమూర్తులుగా నియమించారు. సీజేఐగా సేవలు అందించినవారిలో జస్టిస్ గవాయ్ తొలి బౌద్ధుడు, రెండో దళితుడు కావడం విశేషం.

అణుమాత్రం చెదరని దీవి!

» అణుబాంబులను తట్టుకొని నిలిచే 'కదిలే కృత్రిమ దీవి'ని నిర్మిస్తున్న చైనా

బీజింగ్, నవంబరు 22: తయారీరంగంలో ప్రపంచానికే కేంద్రంగా మారి.. అమెరికాతో ఆర్థికంగా, సైనికంగా పోటీ పడుతున్న చైనా మరో కొత్త అస్త్రాన్ని సిద్ధం చేస్తోంది. అణుబాంబును కూడా తట్టుకొని నిలిచే కృత్రిమ ద్వీపాన్ని నిర్మిస్తోంది. వివాదాస్పద దక్షిణ చైనా జలాల్లో దీనిని మోహరించే లక్ష్యంతో ఈ భారీ ప్రాజెక్టును చేపట్టినట్లు సమాచారం. సముద్ర గర్భంలో పరిశోధనల కోసమే ఈ 'మెగా సైన్స్ ప్రాజెక్టు' అని చైనా చెబుతున్నప్పటికీ.. సముద్రజలాల్లో సైనికపరమైన ఆధిపత్యం కూడా మరో కారణమై ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. గంటకు 15 నాటికల్ మైళ్ల వేగంతో ప్రయాణించే ఈ కృత్రిమ ద్వీపం పొడవు 138 మీటర్లు, వెడల్పు 85 మీటర్లు, ఎత్తు నీటి మట్టం నుంచి 45 మీటర్లు. బరువు 78 వేల టన్నులు. దీని మీద 238 మంది వ్యక్తులు వరుసగా నాలుగు నెలలపాటు బయటి నుంచి ఎటువంటి సరఫరాలు లేకుండా ఉండవచ్చు. తుపానుల్లోనే అత్యంత తీవ్రమైన 'క్యాటగిరీ 17' తుపాన్లను తట్టుకునేలా దీనిని ట్విన్‌హల్ విధానంలో రూపొందిస్తున్నారు. నీరు నౌకలోకి రాకుండా.. రెండు పొరల లోహంతో (వాటి మధ్య ఖాళీ ఉంచి) నౌకను నిర్మించే విధానాన్ని ట్విన్‌హల్ అంటారు. 2028లో పూర్తి చేసే లక్ష్యంతో ఈ ద్వీపాన్ని నిర్మిస్తున్నారు. దీని డిజైన్‌ను షాంఘై జియో టాంగ్ వర్సిటీ, చైనా ప్రభుత్వ నౌకల తయారీ కార్పొరేషన్ సంయుక్తంగా రూపొందించాయి. నిర్మాణానికి కూడా జియోటాంగ్ వర్సిటీకి చెందిన లిన్ జాంగ్‌క్విన్ అనే శాస్త్రవేత్త సారథ్యం వహిస్తున్నారు. ఆర్థికంగా గత 3-4 దశాబ్దాల కాలంలోనే అప్రతిహత వేగంతో పురోగమించిన చైనా.. ప్రస్తుతం అంతగా వినియోగంలోకి రాని సముద్ర వనరుల (బ్లూ ఎకానమీ- నీలి ఆర్థిక వ్యవస్థ) మీద దృష్టి పెడుతోంది. సముద్ర గర్భంలోని వనరులను వెలికితీయటం, పునరుత్పాదక ఇంధనాన్ని సముద్రం నుంచి ఉత్పత్తి చేయటం వంటి పరిశోధనలకు ప్రాధాన్యం ఇస్తోంది. తద్వారా, ప్రపంచ దేశాలకన్నా ముందే ఈ రంగంలో అడుగుపెట్టి అగ్రస్థానం కైవసం చేసుకోవాలని భావిస్తోంది. దాంట్లో భాగంగానే దక్షిణ చైనా సముద్రంలో మోహరించే లక్ష్యంతో కృత్రిమ ద్వీపాన్ని నిర్మిస్తోంది. దక్షిణ చైనా సముద్ర జలాలపై పూర్తి ఆధిపత్యం కోసం చైనా కొంతకాలంగా ప్రయత్నిస్తున్న నేపథ్యంలో.. ఈ భారీ ప్రాజెక్టు వెనుక సైనిక లక్ష్యాలు కూడా ఉండవచ్చన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao,on behalf of Aamoda Publications Pvt.Ltd., Aamoda Press, Door no.1078, Vengalayapalem village, Guntur Rural Mandal,Guntur, Editor: N.Rahul Kumar Phone No: (0863)2512379,2512376 , RNI no.APTEL/2003/9781. Managing Director : Vemuri Radha Krishna. Founder: K.L.N.Prasad.